ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నిజామాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 58 పేజీలు : 10+4 వెల : 6.50



లక్షద్వీప్ ఎంపి వాఫీజ్‌పై అనర్హత ఎత్తివేత 2లో

రద్దయిన ఎఇఇ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు 7లో




# మోగిన కన్నడ నగారా

## మే 10న అసెంబ్లీ ఎన్నికలు: ఇసి

**న్యూఢిల్లీ, మార్చి 29:** దక్షిణాది రాష్ట్రం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారైంది. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ఈ రాష్ట్రానికి శాసన సభ ఎన్నికల తేదీలను ప్రకటించింది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు నిర్వహించనున్నారు. మే 10వ తేదీన పోలింగ్ జరగనుంది. మే 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ ≫2



# 80 దాటితే.. ఇంటి నుంచే ఓటు

## వృద్ధులకు ఇసి ప్రత్యేక సౌకర్యం

**న్యూఢిల్లీ, మార్చి 29:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలనుంచే మొట్టమొదటిసారి భారత ఎన్నికల సంఘం కొత్తప్రయోగం చేయబోతోంది. 80 ఏళ్లకుపైబడిన వారు, వికలాంగులు తమ ఇంటినుంచే ఓటు హక్కు వినియోగించుకునే సౌలభ్యాన్ని అమలుచేస్తోంది. రాష్ట్రంలో వంద ఏళ్లకుపైబడిన ఓటర్లు 16,976 మందివరకు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ వెల్లడించారు. వందేళ్లుపైబడిన ఓటర్లు ఎక్కువగా ఉన్న రాష్ట్రం కర్ణాటకయేనని ఆయన ప్రకటించారు. ఎన్నికల సంఘం తొలిసారిగా ప్రవేశపెడుతున్న ఈ కార్యాచరణవల్ల రాష్ట్రంలోని ≫2



సీతారాముల కల్యాణానికి ముస్తాబైన భద్రాద్రి ఆలయం 3లో

# రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం

## భద్రాద్రిలో ఘనంగా జరిగిన ఎదుర్కోలు ఉత్సవం

# మహారాష్ట్రలో బిఆర్ఎస్ ప్రభంజనం ఖాయం

## పలువురు నేతలను పార్టీలోకి స్వాగతించిన సిఎం కెసిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి29:** ఆబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి జాతీయ స్థాయిలో అటు ప్రజల మద్దతు ఇటు రాజకీయ నాయకుల మద్దతు రోజు రోజుకూ పెరుదుతున్నదని ఆపార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రజల స్పందన చూస్తుంటే మరో రెండో మీటింగ్‌ల కల్లా ఆ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభంజనం ఖాయమనిపిస్తున్నదని తెలిపారు.. బిఆర్ఎస్‌లో చేరికల పర్వం కొనసాగుతున్నది. మహారాష్ట్ర నుంచి ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీలో చేరుతున్న నేపథ్యంలో బుధవారంనాడు మరో కీలక నేత బిఆర్ఎస్‌లో చేరారు. ఔరంగాబాద్,పర్భణీ జిల్లాల్లో పట్టువున్న సీనియర్ రాజకీయ కుటుంబానికి చెందిన యువనేతో అభయ్ కైలాస్ రావు పాటిల్ చిక్టాగావోంకర్' బుధవారంనాడు బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా గులాబీ కండువాను స్వీకరించి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అభయ్ కైలాస్‌రావు పాటిల్ కుటుంబం అంతా రాజకీయ నేపథ్యం కలదే. మహారాష్ట్రలోని ఔరంగాబా పర్భణీ పరిసర ప్రాంతాల్లో వీరికి ప్రజాభిమానం గొప్పది. ఆ ప్రాంతాల్లో వీల్ల కుటుంబానికి మంచి రాజకీయ పట్టువున్నది. పాటిల్ తండ్రి మాజీ ≫7



హైదరాబాద్‌లో బుధవారం జరిగిన టిడిపి 41వ ఆవిర్భావ దితనోత్సవ సభలో చంద్రబాబు, కాసాని, అచ్చెన్నాయుడు, బాలకృష్ణ తదితరులు

# తెలంగాణలో టిడిపికి పూర్వవైభవం తెస్తా

## ఎపి పునర్ నిర్మాణానికి మళ్లీ అధికారంలోకి వస్తాం

## విభజన కంటే సైకో సిఎం జగన్ వల్లే ఎపికి ఎక్కువ నష్టం

## హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడ్డ కెసిఆర్‌కు అభినందనలు

## 41వ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి29:** సంక్షేమానికి నాంది పలికింది తెలుగుదేశం అని, అధికారంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే ఆలోచించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. బుధవారం సాయంత్రం నాంపల్లి లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ సభ ≫2

# వివేకా హత్య కేసు: కొత్త సిట్ ఏర్పాటు

## ఏప్రిల్ 30లోగా విచారణ పూర్తికి 'సుప్రీం' ఆదేశం

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణకు సుప్రీం కోర్టు కొత్త దర్యాప్తు బృందాన్ని ఖ రారు చేసింది. ఈ మేరకు సిబిఐ ఇచ్చిన ప్రతిపాదనను సుప్రీం కోర్టు బుధవారం ఆమోదించింది. ప్రస్తుతం ఈ కేసును విచారిస్తున్న ఎస్‌పి రాం సింగ్‌ను బదిలీ చేసి ఆ యన స్థానంలో డిఐజి కె.ఆర్ చౌరాసియా నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ బృందంలో ఎస్‌పి వికాస్ సింగ్, అదనపు ఎస్పీ ముఖేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్లు ఎ స్.శ్రీమతి, నవీన్ పూనియా, ఎస్ఐ అంకిత్ యాదవ్ లు వున్నారు. కాగా వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణను వచ్చే ఏప్రిల్ 30వ తేదీలోగా పూర్తిచేయాలని ఈ సందర్భంగా సుప్రీం కోర్టు సిబిఐని ఆదేశించింది. వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. 2019 మార్చి 19వ తేదీన కడప జిల్లా పులివెందులలోని ఆయన ఇంట్లో జరిగి న ఈ హత్య కేసు నాలుగేళ్లుగా అనేక ≫2

# 3 నుంచి టెన్త్ పరీక్షలు

## పకడ్బందీగా ఏర్పాట్లు: మంత్రి సబిత

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్3 నుంచి ప్రారంభంకానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు లోనుకాకుండా సంసిద్ధం కావాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఎస్ఎస్‌సీ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో బుధవారం పాఠశాల విద్య డైరెక్టర్ ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange bonus, and ISL/ corporate offer (wherever applicable) on select models/ variants. Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms & Conditions apply. Creative visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the mirror is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Price applicable on the date of invoice shall be applicable. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 31st March 2023.



బుధవారం ప్రగతిభవన్‌లో మహారాష్ట్ర నేత అభయ్ కైలాశ్‌రావుకు బిఆర్ఎస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సిఎం కెసిఆర్

# రేపు రాష్ట్రానికి నడ్డా రాక

**హైదరాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ఈనెల 31న రాష్ట్రానికి వస్తున్నారు. ఈ నెల 31న శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరు కుని, అక్కడి నుంచి సంగారెడ్డి బిజెపి జిల్లా కార్యాలయం ప్రారంభించనున్నారు. అనంత రం సంగారెడ్డి నుంచి వర్చువల్‌గా భూపాల పల్లి, వరంగల్, జనగామ, మహబుబాబాద్ తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్, చిత్తూరు జిల్లాల కార్యాలయాలను ప్రారంభిం చనున్నారు. భూపాలపల్లిలో నేతలు డికె అరు ణ, వరంగల్‌లో డికె అరుణ, జనగామలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, డా.బూరనర్స య్యగౌడ్, మహబుబాబాద్‌లో గరికపాటి మోహన్‌రావు, రవీంద్రనాయక్‌లు ముఖ్యఅతి థులుగా పాల్గొంటారు. సంగారెడ్డిలో బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొని, సాయం త్రం శంషాబాద్‌లో బిజెపి పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇంచార్జ్‌ల సమావే శంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజ య్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి డా.లక్ష్మ ణ్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, రాష్ట్ర ఇంచార్జ్‌లు తరుణ్‌చుగ్, సునీల్ బన్సాల్, జాతీయ కార్యదర్శి అరవింద్‌మీనన్ లు ఈ సమావేశాల్లో పాల్గొంటారు.

# 3 నుంచి టెన్త్ పరీక్షలు

≫ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేనతోపాటు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. పరీక్షలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి సబిత అధికారులను ఆదేశించారు. పరీక్షలపై విద్యార్థులకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసి, వారిలో మనోధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత ఆయా యాజమాన్యాలతోపాటు అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ఉందన్నార్రు. లక్షలాది మంది విద్యార్థులు హాజరవుతున్న 10వ తరగతి పరీక్షలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,94,620 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని.. వారి కోసం రాష్ట్రంలో 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు మంత్రి తెలిపారు. పరీక్షల నిర్వహణలో కలెక్టర్ల పాత్ర కీలకమన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలతోపాటు విద్యార్థులకు అవస రమైన సదుపాయాలైన త్రాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు మంచి వాతావరణంలో పరీక్షలు రాసేందుకు సౌకర్యాలు కల్పించాలన్నారు.పరీక్షలు సజావుగా జరిగేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో విద్యుత్‌కి ఆటంకం కలగకుండా నిరంతరం సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 11 పరీక్షా పేపర్లకు బదులుగా 6 పేపర్లకు కుదించడం జరిగిందన్నారు. సైన్స్ పరీక్ష రోజున భౌతికశాస్త్రం, జీవశాస్త్రం కు సంబంధించి ప్రశ్నాపత్రాలు మరియు జవాబు పత్రాలను విడివిడిగా అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్‌ను చూపించి ఆర్‌టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే సౌకర్యం కల్పించినట్టు మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు.పరీక్షలు ఉదయం9.30గంటలనుంచి మధ్యాహ్నం12.30గంటల వరకు నిర్వహించనున్నారు.

## దేశంలో పంజా విసురుతున్న కరోనా
### తాజాగా 2151 కేసులు.. ఏడుగురు మృతి

**న్యూఢిల్లీ, మార్చి 29:** భారత్‌లోమళ్లీ మహమ్మారి పంజా విసురుతోంది. వైరస్‌కేసులతో పాటు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా ఎక్కువ సంఖ్యలో నమోదవుతోంది. ఐదారు రాష్ట్రాలకపరిమితం కాకుండా కోస్తాతీర ప్రాంత రాష్ట్రాలను కూడా కేంద్ర ఆరోగ్యశాఖ హెచ్చరించింది. అదేవిధంగా కొవిడ్‌మార్గదర్శకాలు కఠినంగా అమలుచేయాలని ఆరోగ్యకార్యదర్శి రాజేష్‌భూషణ్ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సర్క్యులర్లు పంపించారు. భారత్ ఒక్కరోజులోనే కనీ వినీ ఎరుగని విధంగా 2151 కరోనా కొత్తకేసులు నమోదయ్యాయి. గడచిన ఐదునెలల్లో అత్యధిక స్థాయిలో కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. క్రియాశీల కేసులు దీనితో దేశం మొత్తంగా 11,903కు పెరిగాయి. గత ఏడాది అక్టోబరు 28వ తేదీ ఒక్కరోజుమాత్రమే 2208 కేసులునమోదయ్యాయి. కాగా గత 24 గంటల్లో ఏడుగురు చనిపోయారు. మహారాష్ట్రలో మూడు, కర్ణాటకలోఒకరు, కేరళలో ముగ్గురుచొప్పున చనిపోయారు.ఒక రోజువారి పాజిటివిటీరేటు 1.51 శాతంఉంటే వారం ప్రాతపదికన పాజిటివిటీరేటు 1.53శాతంగా ఉంది. ఇప్పటివరకూ దేశం మొత్తం గా కొవిడ్‌కేసులు 4.47 కోట్లకుపెరిగాయి. క్రియాశీలకేసులు మొత్తం కేసుల్లో 0.03 శాతంగా ఉన్నాయి. అలాగే రికవరీ శాతం 98.78గా ఉంది. రికవరీలు 4,41,66, 926 మందికోలుకున్నట్లు ఆరోగ్యశాఖప్రకటిం చింది. మరణాలుకూడా మొత్తం కేసుల్లో 1.19శాతంగా ఉంది.

## ఇంటి నుంచే ఓటు

≫ 12.15 లక్షలమంది వృద్ధులు, 5.6 లక్షలమంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగుతుంది. కర్ణాటకలో ప్రస్తుతం 5.21 కోట్లమంది ఓటర్లున్నారు. వీరిలోపురుషులు 2.62 కోట్లు, మహిళలు 2.59 కోట్లు ఉన్నారు. మొత్తం 58,282 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారు. ఎన్నికలకు సంబంధించి వచ్చేనెల 13న గెజిట్ నోటిఫికేషన్ వెలువడుతుంది. ఏప్రిల్ 20నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. కాగా బుధవారం నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది.

## లక్షద్వీప్ ఎంపి మహ్మద్ ఫైజల్‌పై
# అనర్హత ఎత్తివేత



**తిరువనంతపురం, మార్చి 29:** లక్షద్వీప్ ఎంపీ మహ్మద్ ఫైజల్‌పై లోక్ సభ సెక్రటేరియల్ అనర్హత ఎత్తివేసింది. ఆయనపై అనర్హతను ఉపసంహరించుకుంటున్నట్లు, ఆయన సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తున్నట్లు లోక్‌సభ సెక్రటేరియట్ బుధవారం నోటిఫికేషన్ జారీచేసింది. తన అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టు కోర్టులో విచారణ జరుగుతుండగానే ఈ నోటిఫికేషన్ రావడం విశేషం. మహ్మద్ ఫైజల్ 2009లో కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ సలీహ్ పై దాడి చేశారని కేసు నమోదు అయింది. ఈ కేసులో జనవరి 10న లక్షద్వీప్ ఫైజల్‌ను కవరత్తీ సెషన్స్ కోర్టు దోషిగా తేల్చడంతో పాటు 10 యేళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో అతనిపై లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేసింది. కరవత్తీ కోర్టు తీర్పుపై మహ్మద్ ఫైజల్ కేరళ హైకోర్టును ఆశ్రయించారు. కేరళ హైకోర్టు సెషన్స్ కోర్టు తీర్పు అమలును నిలిపివేస్తూ ఆదేశాలు జారీచేసింది. కేరళ హైకోర్టు స్టేవిధించిన తర్వాత కూడా లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హతను ఎత్తివేయలేదు. దీంతో ఫైజల్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. కాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వ అనర్హతపై దేశవ్యాప్తంగా దుమారం చెలరేగుతున్న సమయంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

# సీతమ్మసాగర్‌కు ఎన్‌జిటి బ్రేక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి29:** తెలంగాణ సర్కార్ ఎన్జీటీ నుంచి మరో ఎదురుదెబ్బ తగిలింది. ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన సీతమ్మసాగర్ బ్యారేజ్ ప్రాజెక్టుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) బ్రేకులు వేసింది. పర్యావరణ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ప్రాజెక్టు పనుల్ని వెంటనే నిలిపివేయాలని,అనుమతులు తీసుకోవాల్సిందేనంటూ ఎన్‌జిటి చెన్నై బెంచ్ తీర్పు ఇచ్చింది. గోదావరి నీటి నిల్వతో పాటు జల విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడేలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మించ తలపెట్టింది. దుమ్ముగూడెం ఆనకట్టకు ఎగువన భద్రాచలం సీతమ్మవారి పర్ణశాలకు దగ్గరగా బ్యారేజీ నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో.. సీతమ్మసాగర్‌గా నామ కరణం చేసింది. 37 టిఎంసీల నీరు నిల్వ ఉండేలా బ్యారేజీ, 320 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్లాంటు నిర్మించాలని ప్రభుత్వం భావించింది. అయితే ఒక వైపు బ్యారేజీ నిర్మాణ పనులు కొనసాగుతుండగా, పర్యావరణ అనుమతులు వచ్చాకే ప్రాజెక్టు పనులు కొనసాగించాలని బుధవారం ఎన్జీటీ ఆదేశించింది. ఈ మేరకు తదుపరి విచారణను ఏప్రిల్ 26వ తేదీకి వాయిదా వేసింది.

# మోగిన కన్నడ నగారా

≫ ఎన్నికలకు ఏప్రిల్ 13న గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఏప్రిల్ 20 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. బుధవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. రాష్ట్రంలో మొత్తం 5.21 కోట్ల మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2.62 కోట్లు, మహిళలు 2.59 కోట్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు మొత్తం 58,282 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఎన్నికల్లో ఈసీ తొలిసారిగా ఓటు ఫ్రమ్ హోం సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. 80యేళ్ల పైబడిన వృద్ధులు, అంగవైకల్యంతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ఇంటి నుంచే ఓటు వేయొచ్చని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఇసి) రాజీవ్ కుమార్ వెల్లడించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో మొత్తం 12.15 లక్షల మంది వృద్ధులు, 5.6 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగనుంది. ఈ సందర్భంగా సిఇసి రాజీవ్ కుమార్ ఓ ఆసక్తికర విషయం వెల్లడించారు. రాష్ట్రంలో 16,976 మంది 100 యేళ్లు పైబడిన ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. శతాధిక వయసు గల ఓటర్లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం కర్ణాటకనే కావడం విశేషం. కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్నాయి. ప్రస్తుత శాసనసభ గడువు మే 25వ తేదీతో ముగియనుంది. ప్రస్తుతం అసెంబ్లీట బిజెపి సంఖ్యాబలం 119గా ఉండగా, కాంగ్రెస్‌కు 75, జెడిఎస్‌కు 28 మంది ఎమ్మెల్యేలున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి వ్యూహాలు రచిస్తుండగా, రాష్ట్రాన్ని తిరిగి తమ చేతుల్లోకి తెచ్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌తో పాటు జెడిఎస్ పార్టీ కూడా తొలి విడత అభ్యర్థుల జాబితాలను విడుదల చేశాయి. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్న విషయం విదితమే. ఆ ఎన్నికల్లో ఏ పార్టీకి మెజార్టీ రాకపోవడంతో మొదట బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే బలనిరూపణలో విఫలమవడంతో మూడు రోజులకే యడ్డీ దిగిపోయారు.

## వారం - వర్జ్యం

**30-3-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
నవమి రా.11-41; పునర్వసు రా.11-20
వర్జ్యం ఉ.10-09 ల 11-54
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధర్మ రక్షణ కోసం పాటుపడతారు. క్రయ-విక్రయాలు ఆశాజనకం.

**వృషభం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వ్యాపారులకు లాభం.

**మిథునం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కర్కాటకం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**సింహం:** దేవాలయాలు సందర్శిస్తారు. విద్యార్థులకు శుభ యోగం.

**కన్య:** రుణాలు తీరుస్తారు. సభలు, సమావేశాల్లో పాల్గొంటారు.

**తుల:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. వ్యాపారులకు లాభం.

**ధనుస్సు:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మకరం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మీనం:** మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం, ఆచి తూచి మాట్లాడటం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 764191
2nd Prize Rs.7000/- 83795
3rd Prize Rs.3500/-
17516 19161 36823 41205 46211
51240 59063 65604 89735 93392
4th Prize Rs.200/-
0377 1720 2159 4638 5060 5475 6664
7133 8571 9363
5th Prize Rs.100/-
2139 4112 4620 5603 5932 6539 8304
9139 9144 9946
6th Prize Rs.50/-
0039 1962 3534 4605 6281 7914 9043
0125 1985 3578 4703 6360 8020 9050
0275 1999 3680 4721 6412 8038 9142
0292 2059 3742 5038 6766 8147 9286
0306 2148 3805 5077 6852 8291 9534
0320 2185 3814 5162 6855 8301 9552
0351 2387 3894 5166 6892 8318 9577
0699 2622 4030 5201 6908 8338 9862
0930 2850 4078 5627 6974 8475 9929
0944 2871 4139 5710 7095 8490 9978
0999 2909 4182 5713 7190 8559
1104 3051 4319 5806 7288 8599
1430 3166 4326 5872 7561 8612
1571 3278 4382 6162 7813 8646
1584 3281 4400 6202 7866 8767

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 125468
2nd Prize Rs.7000/- 81422
3rd Prize Rs.3500/-
17292 29440 31863 40838 42563
59513 65845 81947 91324 95950
4th Prize Rs.200/-
0454 0812 1445 4711 5613 6398 6876
7710 8756 9356
5th Prize Rs.100/-
0209 1043 1485 5377 6885 7201 7794
8573 9163 9991
6th Prize Rs.50/-
0023 1391 3465 4623 6587 7576 8945
0049 1503 3499 4675 6714 7633 8995
0070 1585 3678 4679 6717 7689 9035
0151 1909 3766 4798 7000 7932 9170
0210 1984 3852 5344 7026 8291 9184
0422 1992 3884 5430 7035 8311 9262
0768 2376 4084 5509 7084 8318 9328
0819 2391 4201 5716 7159 8424 9390
0985 2443 4348 5781 7181 8431 9398
0995 2454 4402 5855 7206 8450 9648
1002 2579 4426 6163 7301 8586
1028 2662 4512 6304 7462 8733
1102 2802 4533 6438 7476 8769
1248 2852 4561 6500 7478 8857
1327 2994 4576 6506 7550 8939

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 569689
2nd Prize Rs.7000/- 60318
3rd Prize Rs.3500/-
16804 43643 44038 45199 54220
54850 60756 63543 89301 90538
4th Prize Rs.200/-
0252 0437 0563 1876 3384 3453 5672
6079 8420 9784
5th Prize Rs.100/-
0178 2454 2823 3976 7662 8761 8819
8852 9843 9857
6th Prize Rs.50/-
0009 1351 3177 5156 6591 7824 9207
0140 1555 3207 5182 6594 7898 9313
0360 1575 3213 5309 6790 8418 9324
0505 1854 3527 5346 6793 8426 9558
0678 1991 3540 5433 7106 8464 9598
0773 2135 3703 5550 7154 8477 9666
0793 2178 3711 5673 7548 8516 9773
0865 2477 3904 5802 7566 8568 9846
0913 2517 3918 6135 7596 8697 9981
1133 2613 4159 6208 7650 8775 9983
1156 2677 4249 6231 7686 8855
1188 2723 4491 6237 7692 8968
1233 2862 4493 6248 7728 9026
1248 2930 4843 6280 7737 9172
1319 3061 5141 6290 7823 9199

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 169752
2nd Prize Rs.7000/- 43950
3rd Prize Rs.3500/-
19708 20390 22379 25841 29299
43547 55797 61318 79726 83368
4th Prize Rs.200/-
0602 1991 1997 3646 4185 6173 6871
7570 7947 9331
5th Prize Rs.100/-
0494 1621 2781 2869 3946 4139 4285
7048 7539 7629
6th Prize Rs.50/-
0051 1348 2332 3907 5172 6751 8493
0093 1390 2884 3992 5426 6890 8518
0272 1480 2928 4076 5488 6919 8829
0277 1499 2978 4121 5616 6966 8910
0321 1535 2984 4142 6026 7023 8962
0489 1547 3001 4186 6067 7170 9044
0504 1661 3059 4189 6107 7193 9430
0523 1731 3197 4243 6118 7253 9507
0614 1895 3219 4306 6161 7289 9760
0742 1937 3224 4519 6288 7354 9914
0858 1947 3240 4580 6405 7412
0883 1961 3253 4923 6445 7567
1084 2064 3568 4953 6472 7837
1132 2229 3734 5088 6491 7873
1166 2237 3796 5142 6715 8120

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 486937
2nd Prize Rs.7000/- 49882
3rd Prize Rs.3500/-
03686 14205 14586 23421 24529
29406 41667 59849 76125 78604
4th Prize Rs.200/-
1248 1566 2050 2142 2212 3992 4942
8327 8951 9834
5th Prize Rs.100/-
0422 2006 2466 2967 4154 4794 6475
6619 7127 9818
6th Prize Rs.50/-
0216 1742 3098 4920 6080 7301 8457
0299 1761 3274 5013 6337 7473 8546
0394 1827 3288 5244 6347 7547 8764
0530 1937 3383 5331 6448 7552 8863
0531 1987 3532 5363 6496 7594 8944
0532 2004 3592 5476 6554 7640 8956
0697 2066 3713 5479 6588 7785 9298
1017 2078 3720 5527 6591 8002 9626
1030 2191 4053 5602 6646 8027 9684
1197 2271 4097 5633 6705 8050 9810
1280 2337 4208 5702 6876 8111
1366 2498 4234 5816 6898 8144
1470 2654 4337 5924 6986 8298
1534 2749 4461 5973 7079 8408
1636 2936 4878 5998 7233 8435

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 229376
2nd Prize Rs.7000/- 72784
3rd Prize Rs.3500/-
01019 01728 17295 17885 35167
39411 64085 74139 80480 90106
4th Prize Rs.200/-
1743 2470 3088 3846 4292 4624 6151
8331 8979 9165
5th Prize Rs.100/-
2214 2745 4715 4804 5277 5308 5951
6436 7521 7888
6th Prize Rs.50/-
0027 1052 2849 4178 5601 7031 8644
0040 1285 2891 4215 5615 7077 8662
0062 1291 2994 4257 5783 7111 8907
0490 1311 3005 4328 5839 7174 9205
0492 1429 3121 4457 6117 7241 9251
0580 1469 3166 4566 6236 7663 9322
0832 1528 3291 4648 6270 7710 9370
0860 1823 3543 4835 6311 7782 9625
0861 1838 3648 4887 6388 7785 9841
0916 1947 3769 4898 6435 7847 9956
0928 2096 3830 4919 6442 7889
0980 2098 3852 5007 6713 8054
0982 2122 4059 5386 6860 8157
1008 2228 4107 5405 6883 8458
1014 2369 4135 5573 6979 8487

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 572749
2nd Prize Rs.7000/- 62062
3rd Prize Rs.3500/-
00672 00781 15844 15944 17350
38115 52913 60783 64086 94995
4th Prize Rs.200/-
1067 1805 2055 2141 3492 4966 5284
6758 8524 9917
5th Prize Rs.100/-
1089 2010 4629 5171 5601 6113 7035
7287 8526 9665
6th Prize Rs.50/-
0003 1844 2755 4484 6145 8062 9259
0037 1849 2935 4524 6177 8065 9417
0053 1900 3210 4693 6216 8180 9421
0110 1929 3356 4703 6227 8187 9422
0341 1937 3394 4746 6576 8377 9458
0466 1995 3419 4903 6661 8453 9720
1000 2118 3523 4946 6980 8584 9725
1032 2136 3668 5115 7061 8726 9741
1184 2165 3903 5117 7208 8856 9856
1192 2204 3978 5386 7292 8899 9892
1508 2242 4155 5413 7304 8911
1713 2265 4188 5671 7475 8943
1725 2294 4262 5908 7590 9130
1745 2583 4322 5985 7785 9138
1789 2750 4476 6035 7875 9258

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 249861
2nd Prize Rs.7000/- 45694
3rd Prize Rs.3500/-
05082 06985 08419 23696 28280
38038 43794 69458 78952 86481
4th Prize Rs.200/-
2874 3814 4027 4269 5124 5779 8561
8909 9413 9607
5th Prize Rs.100/-
1646 1754 1865 2182 3071 3884 6795
6990 9193 9913
6th Prize Rs.50/-
0046 1185 3248 4343 5291 6661 9190
0178 1267 3274 4358 5426 6892 9229
0247 1283 3369 4429 5446 6896 9231
0322 1332 3419 4507 5455 7143 9313
0326 1430 3514 4576 5707 7161 9336
0362 1432 3707 4583 5797 7174 9389
0571 1471 3718 4587 5832 7359 9723
0596 1570 3780 4705 5845 7373 9838
0650 1674 3801 4813 5892 7498 9864
0695 1859 3856 4840 6079 7738 9907
0870 2030 3889 4946 6099 7908
0937 2302 3934 4954 6322 7998
0967 2388 3987 5193 6439 8157
1106 2485 4039 5228 6478 8244
1144 3017 4051 5290 6492 9079

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 173185
2nd Prize Rs.7000/- 28236
3rd Prize Rs.3500/-
27048 27717 48569 53734 59442
67292 82769 87452 88415 91659
4th Prize Rs.200/-
0184 0399 0511 0625 4197 6830 6992
7835 8963 9952
5th Prize Rs.100/-
0763 2626 2713 3268 4697 6620 7026
8095 8218 8451
6th Prize Rs.50/-
0178 1429 2780 4494 5571 7419 8993
0230 1523 2806 4513 5713 7594 9179
0261 1963 2961 4776 5992 7750 9219
0286 2032 3220 4789 6085 7801 9327
0312 2096 3229 4801 6106 7803 9566
0440 2107 3236 4831 6187 7897 9607
0483 2221 3239 4884 6528 7939 9677
0530 2233 3299 4958 6605 7957 9893
0567 2453 3321 5018 6837 8161 9955
0880 2469 3435 5088 6873 8163 9963
0984 2551 3696 5236 6879 8347
1251 2638 3746 5327 6895 8417
1298 2683 3831 5488 6917 8554
1332 2715 4057 5498 7049 8743
1383 2733 4086 5554 7375 8842

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 457648
2nd Prize Rs.7000/- 67357
3rd Prize Rs.3500/-
16415 30561 47022 47940 60545
60888 63380 76882 87682 94122
4th Prize Rs.200/-
1440 3119 3779 4615 4720 6193 7258
8204 8470 8473
5th Prize Rs.100/-
1382 1392 2423 2756 2822 3559 4138
8147 8730 9407
6th Prize Rs.50/-
0061 1781 3227 4409 5587 7510 8443
0128 1788 3275 4427 5721 7618 8550
0564 1826 3533 4461 5842 7650 8624
0709 1839 3633 4485 5847 7747 8884
0917 1858 3705 4766 6131 7885 9215
1091 2081 3844 4793 6153 7895 9284
1101 2219 3858 4858 6238 7958 9620
1110 2348 3955 4871 6504 8018 9696
1150 2537 3968 4893 6601 8042 9917
1190 2697 3993 5023 6914 8122 9930
1391 2725 4018 5163 6926 8178
1494 2783 4019 5181 7048 8189
1548 3126 4121 5333 7063 8244
1596 3187 4227 5362 7407 8341
1703 3192 4351 5440 7433 8435

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:29/03/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 396625
2nd Prize Rs.7000/- 57856
3rd Prize Rs.3500/-
13569 24630 33689 45795 58294
62451 70745 84648 93473 94642
4th Prize Rs.200/-
0212 1357 1729 2640 4091 4870 5333
6626 8188 9388
5th Prize Rs.100/-
1483 4250 5051 5995 6330 6758 7771
7963 8152 9623
6th Prize Rs.50/-
0021 1767 2546 3417 5634 7314 9160
0100 1791 2602 3659 5725 7321 9298
0563 1795 2674 3853 5791 7392 9355
0742 1829 2878 4049 6032 7397 9379
0749 1901 2882 4068 6256 7423 9478
0840 1956 2971 4192 6268 7706 9618
1005 1985 3119 4391 6326 7804 9701
1035 2002 3147 4451 6502 7961 9737
1131 2042 3151 4453 6523 8443 9811
1162 2054 3159 4510 6571 8445 9866
1231 2270 3193 4941 6852 8578
1363 2297 3234 5115 6868 8965
1365 2339 3338 5131 6943 8981
1376 2364 3359 5348 7231 8996
1614 2391 3365 5539 7307 8997

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 984456
2nd Prize Rs.7000/- 39665
3rd Prize Rs.3500/-
14628 24779 34763 48796 53178
68413 69923 73434 84305 91472
4th Prize Rs.200/-
1944 3735 4284 4973 5069 6538 7193
7886 8349 9497
5th Prize Rs.100/-
1205 2643 3625 4444 5580 6271 7066
8259 8601 8883
6th Prize Rs.50/-
0117 1345 2497 4410 5957 7973 9178
0118 1349 2538 4448 6291 8113 9274
0162 1441 2773 4597 6299 8135 9426
0225 1508 2786 4627 6420 8203 9475
0337 1670 2962 4824 6558 8218 9541
0567 1727 3204 4829 6766 8299 9559
0620 1842 3449 4884 6809 8393 9696
0776 1947 3537 4896 6832 8457 9712
0870 1990 3742 5272 6864 8695 9784
0902 2034 3862 5310 6945 8696 9808
0955 2060 3888 5422 7395 8782
1035 2065 3932 5470 7485 8789
1149 2108 3973 5787 7509 8997
1193 2239 3992 5791 7529 9043
1240 2257 4389 5823 7740 9123

# తెలంగాణలో టిడిపికి పూర్వవైభవం తెస్తా



హైదరాబాద్‌లో బుధవారం జరిగిన టిడిపి 41 ఆవిర్భావ దినోత్సవ సభలో ఎన్టీఆర్ చైతన్య రథం వద్ద చంద్రబాబు, కాసాని, అచ్చెన్నాయుడు, బాలకృష్ణ తదితరులు

≫ జరిగింది. వేదికపై ఉన్న ఎన్టీఆరన విగ్రహానికి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండాను విష్కరించారు. వేదికపై కేక్ కట్ చేశారు. అనంతరం భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. రాజకీయ చరిత్రను తిరగరాసిన రోజు మార్చి 29 అని వెల్లడించారు. తనకు ఎంతో గుర్తింపునిచ్చిన తెలుగుజాతి కోసం ఎన్టీఆర్ పార్టీ పెట్టారని వివరించారు. టిడిపికి ఎప్పుడూ స్పష్టమైన విజన్ ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలో అన్ని చోట్లా తెలుగువారు ఉన్నారని, తెలుగువారంతా వసుదైక కుటుంబంగా ఉండటం మన అదృష్టమని పేర్కొన్నారు. తన తర్వాత వచ్చిన సిఎం కెసిఆర్ సహా అందరూ హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడ్డారని,వారికి అభినందలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా రాష్ట్రాభివృద్ధి కొనసాగించారని,వైఎసన హైదరాబాద్ మెట్రోను పక్కన పెడితే రోశయ్య గాడిలో పెట్టారని వెల్లడించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు తానే కట్టానని తన మనస్సాక్షికి తెలుసునని స్పష్టం చేశారు. పేరు,ఓటు కోసం కాదు తెలుగుజాతి కోసం నేను పనిచేశానని ఉద్ఘాటించారు. ఏపీ రాజధాని కోసం 33వేల ఎకరాలు రైతులు ఇచ్చారని,హైదరాబాద్ దీటుగా అమరావతి నిర్మాణం చేపట్టామని తెలిపారు. కృష్ణా-గోదావరి అనుసంధానం చేపట్టామని చంద్రబాబు వివరించారు. ఏపీలో విధ్వంసం చేయడానికి జగన్ పుట్టారని విమర్శించారు. ముఖ్యమంత్రే రాజధానిని సర్వనాశనం చేయడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర విభజన కంటే సైకో సిఎం జగన్ వల్లే ఏపికి ఎక్కువ నష్టం జరుగుతోందని విచారం వ్యక్తం చేశారు. ఆయన్ను సైకో అనలా? దద్దమ్మ అనాలా? చేతకాని వ్యక్తి అనాలా? రాష్ట్రాన్ని నాశనం చేయడానికి పుట్టాడు అనాలో అర్థం కావడం లేదు, పులివెందులలో తుపాకీ సంస్కృతిపై జగన్ సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు.

దేశ విదేశాల్లో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు జరపాలని నిర్ణయించామని తెలిపారు. ఇవాళ మొదటి సమావేశం నిర్వహించామని, మళ్లీ రాజమండ్రిలో మహానాడు నిర్వహిస్తామన్నారు. ఈ మధ్యలో 98 ఎన్టీఆర్ శతజయంతి సభలు జరుపుతామని తెలిపారు. హైదరాబాద్‌లో మొదటి మీటింగ్ అయితే, రాజమండ్రిలో 100వ మీటింగ్ జరుగుతుందని వివరించారు. తెలుగు జాతి గర్వపడే విధంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు తెలంగాణలో అన్ని ప్రాంతాల్లో అన్ని గ్రామాల్లో చేస్తామని, ఆంధ్రప్రదేశ్‌లో అన్ని గ్రామాల్లో, అన్ని ప్రాంతాల్లో చేస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కూడా చేస్తామని,ఆస్ట్రేలియాలో చేస్తామని, అమెరికాలో కూడా చేస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వంటి మహనీయుడ్ని అందరూ గౌరవించుకోవాలని చెప్పారు. అలాంటి మహనీయుడ్ని గౌరవిస్తూ ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రూ.100 ప్రత్యేక నాణెం తీసుకువచ్చిందని, అందుకు ప్రధాని మోడీకి మరొక్కసారి సభా ముఖంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. రాజకీయ చరిత్రను తిరగరాసిన రోజు మార్చి 29 అని చంద్రబాబు వెల్లడించారు. తనకు ఎంతో గుర్తింపునిచ్చిన తెలుగుజాతి కోసం ఎన్టీఆర్ 41 ఏళ్ల క్రితం 29న పార్టీ పెట్టారని వివరించారు. తెలుగువాళ్ల కోసం ఏం చేయాలని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఒక మీటింగ్ పెడితే ఆ విషయం ఆ నోటా ఈ నోటా అందరికి తెలిసిపోయి భారీగా తరలి వచ్చారని,దీంతో ఈ రాష్ట్రం కోసం ఎంతటి త్యాగమైనా చేస్తానని చెప్పి అప్పటికప్పుడు నిర్ణయం తీసుకున్న వ్యక్తి ఎన్టీ రామారావు అని చంద్రబాబు పేర్కొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలోని తెలంగాణ టిడిపి టీమ్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చంద్రబాబు తెలిపాపారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ పేరిట వారు చేపడుతున్న కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా సాగుతోందని కొనియాడారు.తెలంగాణలో కూడా తప్పకుండా టిడిపికి పూర్వవైభవం వస్తుందని చంద్రాబాబు ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని, ఇది చారిత్రక అవసరమని స్పష్టం చేశారు. టిడిపిలో శాశ్వత సభ్యత్వం కోసం రూ.5వేలు రుసుం నిర్ణయించామని ఆయన వెల్లడించారు.టిడిపిని క్రియాశీలం చేసేందుకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ప్రజలను భాగస్వాములను చేసి పార్టీ నడపాలనేది తన సంకల్పమని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణకు,ఏపీకి వ్యత్యాసం ఉండొచ్చని, కానీ సంకల్పం గొప్పదైతే అందరం పైకి వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. అలాంటి సంకల్పానికి నాంది పలికిన రోజు మార్చి 29 అని,టిడిపి ఆవిర్భావ దినోత్సం శుభాకాంక్షలు మరొక్కసారి తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. సర్వం కోల్పోయినా పార్టీ జెండా మోస్తున్న నా కుటుంబ సభ్యుల్లాంటి కార్యకర్తలకు శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నానని పేర్కొన్నారు.

## వివేకా హత్య కేసు: కొత్త సిట్ ఏర్పాటు

≫ మలుపులు తిరుగుతుండడం తెలిసిందే. మొదట్లో ఎపి పోలీసులు ఈ కేసును విచారించగా ఆ తరువాత వివేకానంద రెడ్డి కూతు రు డాక్టర్ సునీత పోరాటం ఫలించి ఈ కేసు విచారణను సిబిఐ చేబట్టింది. అయితే సిబిఐ విచారణ కూడా ఎపిలో సవ్యంగా సాగలేదు. ఈ కేసులో నిందితులు, అనుమానితులుగా వున్న వారిని విచారించే క్రమంలో సిబిఐ అధికారులు అగచాట్లకు గురయ్యారు. ఒక దశలో వివేకా హత్య కేసులో నిందితులుగా వున్న వారు ఏకంగా సి బిఐ అధికారులపైనే కడప జిల్లా పోలీసులకు పోలీసులకు ఫిర్యాదు చేస్తూ తమను అకారణంగా వేధిస్తున్నారని మీడియాకు ఎక్కడం సంచలనం రేపింది. ఈ ఫిర్యాదు నేపథ్యంలో కొందరు సిబిఐ అధికారులపై కడప జిల్లా పోలీసులు కేసులు నమోదు చేయడంతో వివేకా హత్య కేసు విచారణలో తాము పాలుపంచుకోలేమని సిబిఐ అధి కారులు చేతులెత్తేశారు. ఈ తరుణంలో వివేకానంద రెడ్డి తనయ డాక్టర్ సునీత మళ్లీ సుప్రీం కోర్టును ఆశ్రయించి తన తండ్రి హత్య కేసు విచారణను ఎపి నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. దీంతో సుప్రీం కోర్టు సునీత పిటిషన్‌ను విచారించి వివేకానంద రెడ్డి హత్య కేసును ఎపి నుంచి హైదరాబాద్ సిబిఐకి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఏడాది క్రితం ఎపి సిబిఐ నుంచి హైదరాబాద్ సిబిఐకి వివేకానంద రెడ్డి హత్య కేసు బదలాయింపు జరిగింది. అప్పటి నుంచి హైదరాబాద్ సి బిఐ అధికారులు వివేకానంద రెడ్డి హత్య కేసును విచారించసాగారు. అనంతరం కడప జిల్లా జైలులో వున్న నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు. అనంతరం ఈ కేసులో నిందితులు, అనుమానితులుగా వున్న వారిని వరుసగా విచారించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగానే కడప ఎంపి అవినాష్ రెడ్డి సహా అనేక మంది అనుమానితులను హైదరాబాద్ సిబిఐ అధికారులు విచారించారు. సిబిఐ విచారణపై అవినాష్ రెడ్డి మండిపడడం తెలిసిందే. ఇదే సమయంలో వివేకా హత్య కే సులో నిందితులుగా వున్న వారి బంధువులు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తూ ఈ కేసు విచారణ ఇంకా ఎంతకాలం కొనసాగుతుందని కోరారు. ఈ కేసు విచా రణాధికారి రాం సింగ్‌ను బదిలీ చేయాలని కూడా వారు కోరారు. వీటన్నింటిపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ విషయంలో వె ంటనే ఒక నిర్ణయం తీసుకోవాలని సిబిఐని ఆదేశించింది. దీంతో రంగంలో దిగిన సిబిఐ ఉన్నతాధికారులు సుప్రీం కోర్టుకు కొత్త ప్రతిపాదనను పంపింది. వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సిబిఐ ఉన్నతాధికారులు సుప్రీం కోర్టుకు తెలిపారు. ఎస్పి రాం సింగ్‌కు బదులు సిట్‌కు డిఐజి కె.ఆర్ చౌరా సియా నాయకత్వం వహిస్తారని సిబిఐ సుప్రీం కోర్టుకు వెల్లడించింది. కాగా సిబిఐ ప్రతిపాదనను సుప్రీం కోర్టు బుధవారం ఆమోదించింది. ఇదే సమయంలో వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణను ఏప్రిల్ 30వ తేదీలోగా పూర్తి చేస్తామని సిబిఐ వెల్లడించగా అందుకు కూడా సుప్రీం కోర్టు అంగీకరించి ఈ గడువులోగా ఎట్టి పరిస్థితుల్లో నూ విచారణను పూర్తి చేయాలని ఆదేశించింది.

# రాములోరి కళ్యాణానికి సర్వం సిద్ధం

● రామనామస్మరణతో మార్మోగిన భద్రాద్రి దివ్యక్షేత్రం ● ముత్యాలతలంబ్రాలు సమర్పించనున్న మంత్రి ఇంద్రకరణరెడ్డి ● ఘనంగా ఎదుర్కోలు ఉత్సవం





**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణఅయోధ్యగా పిలువబడే భద్రాచల దివ్యక్షేత్రంలో తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు శ్రీసీతారాముల కళ్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చనున్నారు. నేడు నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం గంటల వరకు మిథిలా స్టేడియంలో ఏకశిల మండలంలో నిర్వహించబడును. భద్రాద్రిలో స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించడానికి ప్రతీ సంవత్సరం మన దేశం నుండే కాకుం డా విదేశాల నుండి సైతం భక్తులు భద్రాద్రికి తరలివస్తుంటారు. అదేవిధంగా నేడు కళ్యాణంతో పాటు రేపు జరగబోయే స్వామి వారి పుష్కరమహాపట్టాభిషేక కార్యక్రమానికి అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. మిథిలా స్టేడియంలో ప్రత్యక్షంగా 25వేలమంది భక్తులను, స్టేడియం వెలుపల నుండి వేలాది మంది శ్రీస్వామి వారి కళ్యాణం వీక్షించేవిధంగా ప్రత్యేక సెక్టార్‌లను ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి సెక్టార్‌కు ఒక ప్రత్యేకాధికారిని నియమించారు. ఎల్.ఈ.డీ స్క్రీన్‌లు, ప్రొజెక్టర్‌లు ద్వారా భక్తుల సౌకర్యార్థం సీతారాముల కళ్యాణాన్ని వీక్షించేటట్లు, అదేవిధంగా టెలివిజన్ ద్వారా లక్షలాది మంది ప్రత్య క్షంగా వీక్షించేలా ప్రత్యక్షప్రసారాలను ఏర్పాట్లు చేశారు. నేడు జరిగే స్వామి వారి కళ్యాణంలో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి రామయ్యకు,సీతమ్మవారికి ముత్యాలత లంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. కాగా ఈ తిరు కళ్యాణ మహోత్సవాన్ని కన్నులపండువగా అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. అయితే ఇప్పటికే శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణమహోత్సవానికి భద్రాచలం రామాలయాన్ని ప్రత్యేక విద్యుత్ కాంతులతో అలంకరించారు. అదేవిధంగా భద్రాచలం ప్రధాన కూడళ్ళల్లో విద్యుత్ కాంతులతో అలంకరించి, భక్తులకు స్వాగతం తోరణాలతో అంగరంగవైభవంగా అలంకరించారు. భక్తులు శ్రీస్వామి వారి కళ్యాణం కన్నులారా చూద్దామని బుధవారమే భద్రాద్రి చేరుకున్నారు.దీంతో భద్రాచలం పరిసర ప్రాంతమంతా భక్తజనులతో కిటకిటలాడింది. ఎటు చూసినా జై శ్రీరామ జై శ్రీరామ అనే నామజపంతో భక్తజన తనువు పులకరించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పలు జిల్లాల నుండి భక్తులు కాలినడకతో రామనామ జపం తపిస్తూ వందలాది మంది భక్తులు భద్రాద్రి రామాలయానికి చేరుకున్నారు. దీంతో పోలీసు శాఖ సుమారు 2వేల మంది సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

భద్రాచలం శ్రీసీతారా మచంద్రస్వామి వారి దేవస్థానంలో వసంతపక్ష పుష్క రోత్సవములలో ప్రధాన ఘట్టాలైన శ్రీరామనవమి ముం దు రోజైన బుధవారం శ్రీస్వామి వారికి ఎదుర్కోలు ఉత్సవం,గరుధవాహనసేవ కన్నులపండువగా నిర్వహిం చారు.ఉదయం నిత్యవిధి పూర్తి చేసుకుని యాగశాలలో ఛతుస్థానార్చన, ఉత్సవాంగహోమము, నిత్యపూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం నిత్యవిది అయినాక యాగశా లలో కార్యక్రమములు,హవనము ముగించుకుని శ్రీరామచంద్రమూర్తి వారిని గరుడవాహన రూడునిగా అలంకరించి సన్నాహ మండపము వద్దకు చేర్చి సీతారావ ఏలను ఎదురెదురుగా వేంచేపు చేసి అచట ఎదుర్కోలు సన్నాహాన్ని నిర్వహిం చారు. స్వామి వారి తరుపున ఒకరు,అమ్మవారి తరుపున మరొకరు సీతారాముల వైభవాన్ని సంభాషణ రూపంగా సకలభక్త మనోరంజ కముగా నిర్వహించారు. అనంతరం సీతారామచంద్రుల కు పట్టువస్త్ర సమర్పణ, సుగంధ ద్రవ్య సమర్పణ జరిపి మంగళనీరాజనం సమర్పించారు.

## శ్రీరామనవమి సందర్భంగా రాష్ట్ర,దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి27:** శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రాష్ట్ర,దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అన్యోన్య దాంపత్యానికి మారుపేరైన సీతారామచంద్రమూర్తులను తమ ఆరాధ్య దైవాలుగా ఇలవేల్పులుగా హిందువులు కొలుచుకుంటారని తెలిపారు. వసంత రుతువులోని చైత్రశుద్ధ నవమి నాడు ప్రతి సంవత్సరమూ ఆదర్శ దంపతులైన శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా వాడ వాడనా వైభవోపేతంగా దేశ ప్రజలందరూ ఘనంగా నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. ఇంటికి పెద్ద కొడుకుగా,కుటుంబ బాధ్యతలకు కట్టుబాట్లకు అత్యంత విలువనిచ్చి,తండ్రి మాట కోసం కఠోర త్యాగాలను తన జీవితంలోకి ఆహ్వానించిన శ్రీరాముడు తర తరాలకు ఆదర్శనీయుడని సిఎం అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా తాను నమ్మిన సత్యశీలత,ధర్మనిరతిని ఆచరించి చూపిన శ్రీరాముని జీవితం స్ఫూర్తిదాయకమని సిఎం అన్నారు. కుటుంబ విలువలు క్షీణిస్తున్న వర్తమాన కాలంలో,సీతారాముల ఆశయాలను,విలువలను అన్వయించుకొని ఆదర్శవంతమైన కుటుంబ జీవనాన్ని కొనసాగించేందుకు శ్రీరామనవమి పండుగ ఒక ప్రత్యేక సందర్భమని సిఎం కెసిఆర్ అన్నారు. ప్రతి యేటా జరిపినట్లే ఈ యేడు కూడా భద్రాచలం శ్రీసీతారాముల వారి కళ్యాణ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు సిఎం కెసిఆర్ తెలిపారు. శ్రీసీతారామచంద్రస్వామి కృపాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్రంతో పాటు,యావత్ భారతదేశం సుభిక్షంగా వర్ధిల్లాలని,ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని సిఎం కెసిఆర్ ప్రార్థించారు.

## బడా ఆర్థిక నేరగాడు వల్లాపురం చిన్నయ్య అరెస్టు

### చర్చి పాస్టర్లకు ఫించన్ల పేరిట రూ.6 కోట్ల టోకరా
### పదేళ్ల పరారీ తరువాత సిఐడికి చిక్కిన కేటుగాడు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** ఇతగాడి పేరు వల్లాపురం చిన్నయ్య. వయస్సు 45 సంవత్సరాలు. క్రైస్తవ మతంలో వున్న నమ్మకాన్ని ఏసు ప్రభువుపై వుండే భక్తులకు వుండే భయ భక్తులను తనకు అనుకూలంగా మలచుకుని వందలాది మందిని నిండా ముంచి ఆరు కోట్ల రూపాయలను దోచుకున్నాడు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలలో పదేళ్ల క్రితం వెలుగు చూ సిన ఈ గోల్‌మాల్‌పై అప్పట్లో చిన్నయ్యపై కేసు నమోదు కాగా కొన్ని రోజుల పాటు జైల్లో వుం డి బెయిలుపై బయ టకు వచ్చి ఉడాయించాడు. అప్పటి నుంచి ఇతగాడు పరారీలో వుండగా ఇత ని గురించి పక్కా సమాచారం అందుకున్న సిఐడి ఆర్థిక నేరాల విభాగం అధికారులు నె ల్లూరు జిల్లా కావాలిలో రహస్యంగా జీవనం సాగిస్తున్న చిన్నయ్యను అరెస్టు చేసి, పిటి వారంట్‌పై తెలం గాణకు తరలించి తిరిగి నాంపల్లి కోర్టులో హాజరు పరిచి చం చల్‌గూడ జైలుకు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ బుధవారం మీడియాకు వెల్లడించారు. చిన్నయ్య గతంలో కేసముద్రంలో కొంతకాలం పాటు చర్చి పాస్టర్‌గా పనిచేశాడు. ఈ సమయంలోనే లిటిల్ లాంబ్ బాప్టిస్ట్ చర్చి మినిస్ట్రీ ట్రస్ట్ (ఎల్ఎల్‌బిసిఎం) పేరిట ఓ సంస్థను ఏర్పాటు చేశాడు. తన సంస్థలో పది వేల 500 రూపాయ లు చెల్లించి సభ్యత్వం తీసుకునే పాస్టర్లతో పాటు ఇతర క్రైస్తవులకు నెలకు 2500 రూపాయల ఫించన్ వచ్చేలా చూస్తానని నమ్మిం చాడు. అప్పట్లో పాస్టర్‌గా పేరు సంపాదించిన చిన్నయ్య మాటలను వందలాది మంది నమ్మి అక్షరాల ఆరు కోట్ల రూపాయలు సమర్పించుకున్నారు. అయితే ఇతగాడు మాత్రం ఆ డబ్బులను సొంత అవసరాలకు వాడుకుని కొన్ని నెలల పాటు కొందరికి నెలవారి ఫించన్లు ఇచ్చాడు. ఆ తరువాత ఎలాంటి చెల్లింపులు చేయలేదు. దీనిపై బాధితులు పోలీసులను ఆశ్రయించగా చిన్నయ్యపై కేసు నమోదయ్యింది. అనంతరం ఇతన్ని స్థానిక పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించగా బెయిలుపై విడుదలయి పారిపోయాడు. పదేళ్ల క్రితం జరిగిన ఈ ఘటన అనంతరం చిన్నయ్య తన మకాంను నెల్లూరు జిల్లా కావలికి మార్చాడు. కావలిలో కూడా ఇదే తరహా గోల్‌మాల్ కా ర్యకలాపాలకు పాల్పడగా అక్కడ కూడా ఓ కేసు నమోదయ్యింది. దీనిపై కావలి పోలీసులు కేసు నమోదు చేయి చిన్నయ్యను అరెస్టు చేసి అక్కడి జైలుకు తరలించారు. ఈ కేసులో కూడా చిన్నయ్య బెయిలుపై విడుదలై కోర్టుకు హాజరవుతున్నాడు. కాగా తెలంగాణలో చిన్నయ్యపై వున్న కేసుపై విచారణ చేసిన సిఐడి పోలీసులు ఇతగాడి పై ఒక్క తెలంగాణలోనే మరో 12 కేసులు వున్నట్లు తేలింది. అన్నీ చీటింగ్ కేసులే కావడం గమనార్హం. దీంతో ఇతగాడి గురించి సిఐడి అధికారులు ఆరా తీయగా కావ లిలో వున్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లారు. అయితే సిఐడి పోలీసులు అక్కడికి వెళ్లే సరికే స్థానిక కోర్టు చిన్నయ్యకు చీటింగ్ కేసులో నాలుగేళ్ల జైలు శిక్ష విధించింది. దీం తో అక్కడి పోలీసులు చిన్నయ్యను జైలుకు తరలించారు. కాగా తెలంగాణ సిఐడి పోలీసులు చిన్నయ్యపై తెలంగాణలో వున్న కేసులకు సంబంధించి పిటి వారంట్‌పై ఇక్కడకు తరలించి తిరిగి నాంపల్లి కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించారు. ఈ కేసులో దర్యాప్తు అధికారిగా వున్న డిఎస్‌పి సంపత్ సహా ఆయన బృందాన్ని సిఐడి చీఫ్ మహేష్ భగవత్ అభినందించారు.

# సోషల్ మీడియాలో అడ్డగోలు ట్రోలింగ్‌పై పోలీసుల కొరడా

### ఎనిమిది ట్రోలింగ్ ఛానళ్ల నిర్వాహకులకు తాఖీదులు

### ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు...సైబర్ క్రైం డిసిపి వార్నింగ్

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో కొంతకాలంగా సోషల్ మీడియాలో రాజకీయ నాయకులు, మహిళలపై అడ్డగోలుగా వస్తున్న ట్రోలింగ్‌లు, పోస్టింగ్‌లపై సిటీ సైబర్ క్రైం పోలీసులు కొరడా ఝులిపించారు. ఇంతకు ముందు మంత్రి కెటిఆర్, ఎంఎల్‌సి కవిత సహా పలువురు బిఆర్ఎస్ నాయకులు ఇతరులపై కాంగ్రెస్ వార్ రూం నుంచి వచ్చిన అడ్డగోలు పోస్టింగ్‌లపై చర్యలు తీసుకున్నట్లుగా తాజాగా మరోసారి ట్రోలింగ్‌కు పాల్పడుతున్న ఎనిమిది ఛానళ్ల నిర్వాహకులకు సిటీ సైబర్ క్రైం పోలీసులు సిఆర్‌పిసి 41ఎ కింద తాఖీదులు జారీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిటీ సైబర్ క్రైం డిసిపి స్నేహా మెహ్రా బుధవారం మీడియాకు వెల్లడించారు. సోషల్ మీడియాలో కొన్ని ఛానళ్ల నిర్వాహకులు, ఇంకొందరు వ్యక్తులు తమ వివరాలను వెల్లడించకుండానే ఇతరులను, ముఖ్యంగా మహిళలను కించప రిచే విధంగా పోస్టింగులు పెడుతున్నారని, ఇది ఎంతమాత్రం సరైంది కాదని ఆమె అన్నారు. ఇతరుల ఆత్మ గౌరవాన్ని కించపరిచే అధికారం ఎవరికీ లేదని, ఈ తరహా చర్యలను ఎంతమాత్రం సహించేది లేదని ఆమె స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో నగరంలోని కొందరు నేతలు, ముఖ్యంగా మహిళా నేతలపై సోషల్ మీడియా ద్వారా ఇష్టానుసారంగా అనుచిత పోస్టింగులు పెడుతున్నారని ఆమె తెలిపారు. దీనివల్ల ఆయా నేతలు, మహిళలు సంఘంలో తీవ్రంగా అగౌరవం పాలవుతున్నారని ఆమె తె లిపారు. ఇలా ఇష్టానుసారం ట్రోలింగ్‌కు గురైన వారిలో మంత్రి కెటిఆర్, ఎంఎల్‌సి కవిత సహా పలువురు కాంగ్రెస్ నేతలు కూడా వుండడం గమనార్హం. ఇలాంటి పో స్టింగులు పెడుతున్న వారిలో కొందరు తమ చానళ్ల రేటింగ్ పెంచుకోవడానికి, మరింత మంది కస్టమర్లను పెంచుకోవడానికి చేస్తుండగా



సోషల్ మీడియాలో అడ్డగోలు ట్రోలింగ్‌లపై మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న సైబర్ క్రైం డిసి పి స్నేహా మెహ్రా. చిత్రంలో సైబర్ క్రైం ఎసిపి ప్రసాద్

ఇంకొందరు డబ్బులను ఆశించి చేస్తున్నారని డిసిపి తెలిపారు. వీటికి సంబంధించి అందిన ఫిర్యాదులపై సైబర్ క్రైం పోలీసులు రంగంలో దిగి విచారించగా తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎనిమి ఛానళ్ల పాత్ర వెలుగు చూసింది. ఈ ఛానళ్ల నిర్వాహకులు సోషల్ మీడియా ద్వారా సంఘంలో పలుకుబడి కలిగిన వారిపై, రాజకీయ నేతలపై ఇష్టానుసారంగా అడ్డగోలు పో స్టింగులు పెడుతున్నట్లుగా తేలిందని డిసిపి మెహ్రా తెలిపారు. ఈ నేపథ్యంలో విజయనగరం నుంచి పనిచేస్తున్న ట్రోలర్ కుర్రాడు ఎట్‌దరేట్ ఆఫ్ ట్రోలర్ కుర్రాడు4308 ఛానల్ నిర్వాహకుడు అట్టాడ శ్రీనివాస రావు, కడపకు చెందిన మిస్టర్ మాసబ్బాయి ఎట్‌దరేట్ ఆఫ్ మాసబ్బాయి ఛానల్ నిర్వాహకుడు సిరాసన్ మణికంఠ, నిజామా బాద్‌కు చెందిన ఎంకమ్మ ట్రోల్స్ ఛానల్ నిర్వాహకుడు బద్దంజ్ శ్రవణ్, వరంగల్‌కు చెందిన తెలుగు ట్రోలర్ న్యూ ఛానల్ నిర్వాహకుడు మోతం శ్రీను, కృష్ణా జిల్లాకు చెందిన చింటూ ట్రోల్స్ ఛానల్ నిర్వాహకుడు పెరగ నాగవెంకట జ్యోతి కిరణ్, జగిత్యాల్ జిల్లాకు చెందిన టీం ఆఫ్ ట్రోలింగ్ బంతిపువ్వు ట్రోల్స్ ఛానల్ నిర్వాహకు డు వడ్లూరి నవీన్, కరీంనగర్‌కు చెందిన చందు ట్రోల్స్ ఛానల్ నిర్వాహకుడు బొల్లి చంద్రశేఖర్, కడప జిల్లాకు చెందన చెవిలోపువ్వు ఛానల్ నిర్వాహకుడు బిల్లా శ్రీకా ంత్‌కు సిఆర్‌పిసి 41 కింద తాఖీదులు ఇచ్చినట్లు డిసిపి మెహ్రా తెలిపారు. వీరిని విచారిస్తామని ఆమె తెలిపారు. సోషల్ మీడియా ద్వారా ఫోటోలను మార్ఫింగ్ చేసి ఇలాంటి తప్పుడు చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి పోస్టింగులు పెడుతున్న మరికొందరిని గుర్తించామని, వీరిపైనా చర్యలు తీసు కుంటామని ఆమె తెలిపారు. సోషల్ మీడియాలో మీమ్స్ రూపంలో కావాలని ఇతరులపై వ్యంగంగా పోస్టింగులు పెట్టే వారిపైనా చర్యలు వుంటాయని డిసిపి హెచ్చరించారు.తాము పోస్టింగులు పెట్టి తమ చిరునామాలు లేకుండా చేసినంత మాత్రానా ఎవరు తప్పించుకోలేరని, పోలీసుల విచారణలో అన్ని విషయాలు వెలుగు చూ స్తాయని, నేరానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా తప్పించుకోలేరని డిసిపి హెచ్చరించారు.ఈ సమావేశంలో సైబర్ క్రైంఎసిపి ప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.

**నేరం రుజువైతే మూడేళ్ల జైలు శిక్ష:** కాగా సోషల్ మీడియాలో రాజకీయ నాయకులు, మహిళలపై అడ్డగోలుగా ట్రోలింగ్‌లకు పాల్పడుతున్న ఎనిమిది మంది ఛానళ్ల నిర్వాహకులకు పోలీసులు తాఖీదులు ఇవ్వడం సంచలనం రేపింది. ఒకేసారి ఎనిమిది మందికి తాఖీదులు ఇవ్వడం ఇదే తొలిసారి. ఇంతకు ముందు ఇద్దరి నుంచి నలుగురి వరకు నోటీసులు ఇవ్వగా తొలి సారిగా ఎనిమిది మందికి ఇవ్వడం గమనార్హం. కాగా ఈ తరహా నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసే అవకాశాలు తక్కువగా వున్నాయి. ఎఫ్ఎ స్ఎల్ నివేదిక అందగానే నేరుగా వీరిపై కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేస్తారు. ఆనక కోర్టులో విచారణ స్వల్ప వ్యవధిలో జరిగేల చూస్తారు. నేరం రుజువైన పక్షంలో మూడేళ్ల జైలు శిక్ష పడుతుందని సైబర్ క్రైం పోలీసులు తెలిపారు. కాంగ్రెస్ వార్ రూం నుంచి వెలువడ్డ పోస్టింగులపై ఎఫ్ఎస్ఎల్ నుంచి ఇంకా నివేదిక రాలేదని, ఈ నివేదిక అందగానే దీనికి బాధ్యులైన వారిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేస్తామని పోలీసులు తెలిపారు.


BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

ఆదిలాబాద్ (12-04-23): PV97GOL3855692, 3915097, 3830210, 3921388, 3832301, 3990350, 3921064, 3925607, 3838265, 3915492, 3915239, 3972359, 3905022, 3897595, 3980775 ఆర్మూర్ జిఎల్ (12-04-23): PB56GOL3941468, 3958648, 3978567, 3848241, 3941537 భద్రాచలం (12-04-23): PX73GOL3942325, 3945359, 3935159 భోధన్ (12-04-23): P90HGOL3907654, 3950915, 3912836, 3856142, 3942467, 3971658, 3919719, 3905020, 3856936, 3990793, 3933586, 3888891, 3854493, 3831774, 3830446, 3982057, 3927887, 3898538, 3906650, 3881396, 3958451, 3992361, 3943277, 3920876, 3881667, 3877140, 3955898, 3881507 భోంగీర్ (12-04-23): P93HGOL3919534, 3904560 భూపాలపల్లి (12-04-23): PZ34GOL3874918, 3964409 చౌటుప్పల్ (12-04-23): P56MGOL3904834 గద్వాల్ (13-04-23): P4J7GOL3907481, 3991257, 3849019, 3850024 గజ్వేల్ (13-04-23): P99CGOL3839827, 3971692, 3876537, 3912829, 3842140, 3913290, 3914402, 3867328, 3932896, 3933232 హాలియా (13-04-23): P96UGOL3884026 హుస్నాబాద్ (13-04-23): P59MGOL3933408 ఇబ్రహీంపట్నం (13-04-23): P19WGOL3845136, 3868681 జగిత్యాల (13-04 23): PU61GOL3934231, 3863250 జనగాం (13-04-23): PZ29GOL3963878 కాగజ్‌నగర్ (14-04 23): P71MGOL3854770, 3830496 కామరెడ్డి జిఎల్ (14-04-23): P86QGOL3837117, 3857165, 3965724, 3972610, 3921498, 3933038, 3916416, 3992198, 3963965, 3981290, 3941097, 3991168, 3862860, 3927896, 3912916, 3850640, 3980580, 3927122, 3855544, 3875609, 3863703, 3900633, 3990717, 3833597, 3928368, 3928730, 3832908, 3929827, 3870691, 3915142, 3921262, 3884298, 3956599, 3882515, 3906638, 3826865, 3850328 కరీంనగర్ (14-04-23): P565GOL3942626, 3854662, 3904470, 3856867 ఖమ్మం (14-04-23): P546GOL3935807, 3951855, 3900722, 3831551, 3989836, 3990618, 3899021, 3943001, 3941370, 3874727, 3926274, 3831449, 3867691, 3901839, 3934273, 3914179, 3913069, 3933261, 3921371, 3921029, 3929044 ఖమ్మం జిఎల్ (14-04-23): PB54GOL3863887, 3980302, 3980161, 3929194, 3982497, 3992013, 3864028 కోరుట్ల (14-04-23): PV44GOL3830975 కొత్తగూడెం (14-04-23): P7B6GOL3897414, 3849455, 3855616, 3941310, 3990259 మధిర (15-04-23): P6K8GOL3863769 మహబూబ్‌నగర్ (15-04-23): P551GOL3994116 మంచిర్యాల (15-04-23): P544GOL3951731, 3871130, 3919962, 3971712, 3881758 మణుగూరు (15-04-23): P21QGOL3874192, 3951201, 3913336, 3901444, 3836493, 3888805 మెదక్ టిఎల్ (15-04-23): P92HGOL3964852, 3949909, 3992347, 3948972, 3948452 నాగర్‌కర్నూల్ (15-04-23): P21DGOL3943122, 3993226, 3932938, 3943234, 3837545, 3929511, 3831055, 3837331, 3972051, 3884360, 3942649, 3956857 నల్గొండ (15-04-23): P558GOL3921803, 3882478, 3992278 నర్సంపేట (17-04-23): P23DGOL3953804, 3878265, 3990546, 3874120, 3942253 నిర్మల్ (17-04-23): PU60GOL3889180 నిజామాబాద్ (17-04-23): P561GOL3953121, 3905327, 3889303, 3926574, 3981109, 3920419, 3949271, 3889413, 3867343, 3867929, 3920179, 3956262, 3900759, 3956320, 3956400, 3881784 నిజామాబాద్ జిఎల్ (17-04-23): PB94GOL3974875, 3971095, 3897568, 3945444 పెద్దపల్లి (17-04-23): PZ33GOL3956448, 3992935, 3882774, 3951732 రామగుండం (18-04-23): P6W4GOL3876779, 3942819, 3913627, 3942101, 3901777, 3907316 సదాశివపేట (18-04-23): P91HGOL3908688, 3956965, 3928209, 3989608, 3963365, 3963666, 3838239 సహదేనగర్ (18-04-23): P22DGOL3927746, 3913121, 3914075, 3838522 సంగారెడ్డి (18-04-23): P4D3GOL3974337, 3972914, 3958912, 3960325, 3876703, 3831599, 3832887, 3906153, 3941515, 3868952, 3958703, 3905685, 3966889, 3957732, 3925924 సత్తుపల్లి (18-04-23): P94HGOL3901391, 3889495, 3855395, 3901000, 3901614, 3902276, 3897395, 3925799, 3901206, 3901494, 3907028, 3839009, 3892174, 3897275, 3990649, 3974253, 3902366, 3964410, 3902605, 3903205, 3982094, 3914908, 3857465, 3868921, 3901116, 3973524, 3889560, 3843259, 3856761, 3900935, 3898784 శంషాబాద్ (18-04-23): PY30GOL3837895, 3833751 సిద్దిపేట్ (19-04-23): PU57GOL3888222, 3889039, 3941231, 3838705, 3831296, 3849332, 3952425 వరంగల్ (20-04-23): P592GOL3883161, 3905601, 3978418, 3992810, 3838499 వరంగల్ జిఎల్ (20-04-23): P04IGOL3856512, 3928455, 3829738 వరంగల్ జిఎల్ రెండు (20-04-23): PB55GOL3938459, 3973739, 3964947, 3897436, 3933786, 3913416 యెల్లందు (20-04-23): P20QGOL3970965, 3881349

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


## ట్రాక్టర్ ట్రాలీపై నుంచి కారుపై పడ్డ జెసిబి

### ముగ్గురు మృతి, మరో ఇద్దరికి గాయాలు



**నిజామాబాద్ (భీమగల్), మార్చి 29, ప్రభాతవార్త :** నిజామాబాద్ జిల్లా భీమగల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదంలో లక్ష్మి కుమారుడు, కోడలు, కుమార్తె మృతి చెందారు. తల్లి, అల్లుడు పరిస్థితి విషమంగా ఉండటంలో నిజామబాద్ ఆసుపత్రికి తరలించారు. వేగంగా వస్తున్న కారుపై ట్రాలీలో తీసుకువెళుతున్న జెసీబీ పడిపోవడంతో కారు నుజ్జునుజ్జు అయ్యింది. మృతదేహాలను తీయడానికి 108 సిబ్బంది సుమారు గంటకు పైగా శ్రమించారు. భీమగల్ ఎస్ఐ రాజ్‌భరత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మోర్తాడ్ మండలం దోన్కల్‌కు చెందిన లక్ష్మి తన కుటుంబ సభ్యులతో కలిసి బడా భీమ్‌గల్ ఎల్లమ వద్దకు మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లారు. అనంతరం అక్కడి నుంచి కారులో ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యారు. ఆ సమయంలో కారులో మొత్తం ఏడుగురు ఉన్నారు. రాత్రి భీమగల్ పట్టణంలోని విద్యుత్ ఉపకేంద్రం వద్దకు రాగానే అక్కడ ట్రాక్టర్ ట్రాలీపై ఉన్న ప్రొక్లెయిన్ వారి కారుపై పడింది. భారీగా ఉన్న ప్రొక్లెయిన్ కారుపై పడటంతో ముందుభాగం పూర్తిగా ధ్వంసం అయ్యింది. అందులో ఉన్న లక్ష్మి కుమారుడు ముప్పారపు రాజేశ్వర్ (45), కోడలు జ్యోతి (42), కుమార్తె రమ (41) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రొక్లెయిన్ కింద పడి నుజ్జునుజ్జు అయిన కారు నుంచి మృతదేహాలు తీసేందుకు మూడు జెసీబీలతో సుమారు గంటకు పైగా 108 సిబ్బంది, పోలీసులు శ్రమించారు. తీవ్రంగా గాయపడిన లక్ష్మిని, అల్లుడు చుక్కాల రాజేశ్వర్‌ను అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాణాలు కోల్పోయిన ముగ్గురి మృతదేహాలను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ముప్పారపు రాజేశ్వర్, జ్యోతిలకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. ప్రమాదం జరిగిన తరువాత తన కళ్లముందే మృతి చెందిన కుమారుడు, కుమార్తె, కోడలిని చూసి జ్యోతి విలపించడం స్థానికులను కలచివేసింది. జ్యోతి పిల్లలు ఇద్దరూ తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారారు. రమ కు ఆర్మూరు మండలం గోవింద్‌పేటకు చెందిన చుక్కాల రాజేశ్వర్ తో వివాహం అయ్యింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో వారి స్వగ్రామం దోన్కల్‌లో విషాదం అలుముకుంది. ముప్పారపు రాజేశ్వర్ వడ్రంగి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవలే మోర్తాడ్‌లో నూతన ఇల్లు కొనుగోలు చేశాడు. ఈసందర్భంగా వారు ఎల్లమ్మకు మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లినట్లు తెలిసింది. ఈ ప్రమాదంపై మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ట్రాక్టర్ ట్రాలీపై నుంచి జెసీబీ పడిన తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కారు అతివేగంతో వచ్చి ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో జెసిబి ఒక్కసారిగా కారుపై పడిందని కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ట్రాక్టర్ ట్రాలీ చక్రాలు విడిపోయి రోడ్డు పక్కన పడిపోయి ఉన్నాయి.

## రాష్ట్రంలోని 18,818 స్కూల్స్‌కి ట్యాబ్స్ పంపిణీ

### 19,800 ట్యాబ్‌లను పంపిణీ చేయనున్న ప్రభుత్వం
### టీఎస్‌టీఎస్ ద్వారా పంపిణీ

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల్లోని విద్యార్థులకు సంబంధించిన వివరాలతోపాటు సమగ్ర శిక్షలోని వివిధ పథకాలకు సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి పంపించడం కోసం రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ట్యాబ్‌లను పంపిణీ చేయనున్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్రంలో మార్చి 1, 2023 నాటికి 10 మంది కంటే ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు చేరిన పాఠశాలలకు ట్యాబ్‌లను పంపిణీ చేయనున్నారు. ఇటువంటి పాఠశాలలు రాష్ట్రంలో 18,818 పాఠశాలలకు 19800 ట్యాబ్‌లను పంపిణీ చేయనున్నారు. సమగ్ర శిక్షలో భాగంగా టీచర్ రిసోర్స్ ప్యాకేజ్‌లో భాగంగా ఈ ట్యాబ్‌లను పాఠశాలలకు అందజేయనున్నారు. పాఠశాలలకు ఇచ్చిన ట్యాబ్‌ల ద్వారా పాఠశాలకు సంబంధించిన వివిధ పథకాల అమలుకు సంబంధించిన డాటాను, విద్యార్థులకు సంబంధించిన పలు రకాల రికార్డులను, వారి ట్రాకిన రికార్డులను పాఠశల విద్య డైరెక్టర్ కార్యాలయానికి చేరవేయనున్నారు. సమగ్ర శిక్ష పథకంలో భాగంగా ఈ ట్యాబ్‌లను అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే పాఠశాలలో 10 కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్న పాఠశాలలకు మాత్రమే ఈ ట్యాబ్‌లను అందిస్తున్నారు. ఈ ట్యాబ్‌లను టీఎస్‌టీఎస్ సంస్థ ద్వారా అందించనున్నారు.

## సూరత్ సెషన్స్‌కోర్టులో రాహుల్ అప్పీల్!

**న్యూఢిల్లీ, మార్చి 29:** వాయనాడు ఎంపిగా కొనసాగిన రాహుల్ గాంధీపై లోక్‌సభ ఎంపిగా వేసిన అనర్హతవేటుపై న్యాయపరంగానే పోరాటానికి కాంగ్రెస్‌సమాయత్తం అవుతోంది. రాహుల్‌కు విధించిన రెండేళ్ల జైలుశిక్షపై సవాల్‌చేస్తూ సూరత్ సెషన్స్ కోర్టులో అప్పీలుచేసేందుకు కాంగ్రెస్ న్యాయనిపుణులు సిద్ధం చేసారు. ఒకటిరెండురోజుల్లోనే ఈ అప్పీలు సూరత్ కోర్టులో దాఖలు చేస్తారని పార్టీ కేంద్ర కార్యాలయ వర్గాలు పేర్కొంటున్నాయి. 2019 పరువునష్టంకేసుకు సంబంధించి రాహుల్‌కు రెండేళ్ల జైలుశిక్షను దిగువకోర్టు విధించిన సంగతి తెలిసిందే. దీనితో వెనువెంటనే లోక్‌సభ సచివాలయం ఆయనపై ఎంపిగా అనర్హత వేటువేసింది. అయితే అప్పీలుకు 30 రోజులు గడువు ఇచ్చి రాహుల్‌కు వెంటనే బెయిల్‌మంజూరు చేయడంతో ఇపుడు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగాపరిగణించి అటు న్యాయపరంగాను, బిజెపి చేసిన కుట్రలను రాజకీయంగాను ఎదుర్కొనేందుకు సిద్ధంఅవుతున్నట్లు లోక్‌సభ విప్ మాణిక్కం ఠాగూర్ వెల్లడించారు. అనర్హతవేటు అక్రమమని, అప్పీలుకు వ్యవధిఉన్నప్పటికీ కావాలనే రాహుల్‌పై అనర్హత వేటువేసారని మాణిక్కం పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఎన్నికల సంఘం కూడా వాయనాడుకు ఉప ఎన్నిక నిర్వహించాలన్న హడావిడి ఏదీ లేదనిప్రకటించింది. ఈనెల 23వ తేదీనే వాయనాడు పార్లమెంటరీ స్థానం ఖాళీ అయిందని ప్రకటించింది. చట్టప్రకారం ఆరునెలలోపే ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది.


తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) వారి కార్యాలయము, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నిట్ సంక్షిప్త టెండరు ప్రకటన నెం.EE/R&B/MDCL/33/2022-23, తేదీ: 29.03.2023. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, R&B రోడ్ల విభాగంలో నిర్దేశిత నాలుగు (04) పనులకు మొత్తం అంచనా విలువ: రూ.37.39 లక్షలతో దిగువ సంతకందారు టెండర్లను ఆహ్వానించుచున్నారు. బిడ్ అప్‌లోడింగ్ ప్రారంభ తేది: 29.03.2023 మరియు ముగియు తేది: 06.04.2023. మరిన్ని వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in పై చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
DIPR.No.3993-DP/CL/Advt/1/2022-23, తేది: 29.03.2023

BEFORE THE HON'BLE DEBT RECOVERY TRIBUNAL-II AT HYDERABAD
S.A.NO. 8 OF 2023
BETWEEN:
T. Suresh ...Applicant
AND
South Indian Bank and 3 others ...Respondents
Respondent No.2:
M/s. Star Enterprises,
A partnership Firm, rep.by its Partners, IInd Floor, MIG No.101, Phase-I, KPHB Colony, Kukatpally, Hyderabad-500 085.
Respondent No.3:
Mr. Duttaluri Bala Pullaiah,
S/o. Obulesh, Aged about 45 years, Occ; Business, R/o.MIG No.102, Flat No.301, Arush Pride, Road-1, KPHB Colony, Kukatpally, Hyderabad-085.
Whereas the Applicant has filed the above SA. You i.e., Respondent No.2 and 3 are hereby required to show cause this notice on 06-04-2023 at 10.30 a.m. in the forenoon in person or by a Pleader/Advocate duly instructed, as to why the relief prayed for should not be granted. Take notice that incase of default the suit will be heard and determined in your absence.
// BY ORDER OF HON'BLE DEBT RECOVERY TRIBUNAL-II AT HYDERABAD//
M/s. D. RAJASEKHAR
T. SRIDHAR REDDY,
Advocates
Office at: Flat No.F.2, H.No. 1-4-72/1/F2, 2nd Floor, Vasanth Vihar Colony, Capt. Veera Raja Reddy Marg, Street No. 8, Habsiguda, Hyderabad

SBI
క్యాష్ మేనేజ్ మెంట్ ప్రొడక్ట్ ఆపరేషన్స్ సెంటర్ సర్వే నం. 26, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (ప్రధాన ద్వారము) ఎదురుగా, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500019
ప్రతిపాదన కొరకు అభ్యర్థన
భారతీయ స్టేట్ బ్యాంక్, సీ ఎం పి ఓ సి, హైదరాబాదు క్యాష్ పికప్, డెలివరీ, వాల్టింగ్ మరియు క్యాష్ బరియల్ సౌకర్యాలు నిర్వర్తించే సమర్థవంతమైన క్యాష్ పికప్ ఏజెన్సీల కోసం ప్రతిపాదన (RFP SBI/CMPRFP/2022&23/01) జారీ చేసింది. ఈ RFP గురించి పూర్తి వివరముల కోసం బ్యాంక్ వెబ్సైట్ https://bank.sbi/ లో ప్రొక్యూర్మెంట్ న్యూస్ విభాగమును మరియు https://etender.sbi ను సందర్శించండి. దీనికి సంబంధించిన భవిష్యత్తు ప్రకటనలు ఉంటే, వాటి కోసం, దయచేసి వెబ్సైట్ చూడగలరు.
ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 30.03.2023
సదరు/-
ఉప మహా నిర్వహణాధికారి (ఆపరేషన్స్)

వార్త

లక్షలమైళ్ల దూరంలో ఉన్న సూర్యుడు, భూమి మీద ఉన్న పద్మాన్ని వికసింప చేసినట్లు, ఉత్తముడి ప్రవర్తన మనల్ని ప్రభావితం చేస్తుంది.

-రుషిప్రోక్తం

# అడుగంటుతున్న భూగర్భజలాలు!

జలం జీవనాధారం. నీరు ఎక్కడుంటే అక్కడ జీవంఉంటుంది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనారాహిత్యం, ప్రకృతి సహాయనిరాకరణతోడు కావడంతో దేశంలో కోట్లాది మంది ప్రజలు మంచినీటికి పడరాని పాట్లుపడుతున్నారు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. దేశవ్యాప్తంగా ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో సమస్య అంతకంతకు పెరిగిపోతున్నది. దాదాపు ముప్పైఆరు రోగాలకు కేవలం జలకాలుష్యమే కారణమని డాక్టర్లు చెబుతున్నారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా, అవి సాధించాం, ఇవి సాధించాం అని గొప్పలు చెప్పుకుంటున్నా ఇప్పటికీ దేశప్రజలందరికీ కనీసం అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని దుర్భర దురదృష్టపరిస్థితుల్లో ఉన్నాం. అలాగని మంచినీటికోసం ఖర్చు చేయడం లేదని చెప్పడం లేదు. ఇప్పటివరకు లక్షలాది కోట్లువెచ్చించి ఉండవచ్చు. వెచ్చిస్తూనే ఉన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది అధికారులు నిర్విరామంగా పనిచేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. కానీ వ్యయం చేస్తున్నఆ నిధులు ఏమేరకు సద్వినియోగం అవుతున్నాయి? ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. స్వచ్ఛమైన మంచినీటి కోసం కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నట్లు అధికార లెక్కలు వెల్లడిస్తున్నా సమస్య మరింత తీవ్రరూపం దాలుస్తున్నదే తప్ప తగ్గడం లేదు. కరవుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన ప్రాంతాల్లో కూడా స్వచ్ఛమైన నీరు లభ్యత అనుమానంగా మారింది. మరొకపక్క అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని, చేతకానితనాన్ని ఉపయోగించుకుంటూ మంచినీటి వ్యాపారాన్ని ఊహాకందని రీతిలో పెంచుకుంటున్నారు. దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల కోట్ల రూపాయల ఈ మంచినీటి వ్యాపారం జరుగుతుందో అంచనాకు అందదు. ఈవ్యాపారం పట్టణాల్లోనే కాదు మండలాలకు చేరుకొని అక్కడనుండి శివారు పల్లెలకు, గిరిజన తండాలకు కూడావ్యాపించింది. దేశవ్యాప్తంగా ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా యేటా దాదాపు 230పైగా ఘనపుకిలోమీటర్ల మేర భూగర్భజలాలు వినియోగిస్తున్నట్లు అధికార అంచనాలే వెల్లడిస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ బోర్లు వేస్తున్నారు. ఎలాంటి నియంత్రణ లేకుండా భూగర్భజలాల వినియోగం పెరిగిపోతున్నది. దేశంలో మొత్తం 6572 భూగర్భజలాల బ్లాకులుండగా వాటిలో మూడోవంతు బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలను తోడేస్తున్నారు. ఒక దశాబ్దకాలంలో దేశంలో భూగర్భజలాల వినియోగం మూడింతలు పెరిగాయి. పంజాబ్‌లో డెబ్బైఐదుశాతం, రాజస్థాన్‌లో అరవైశాతం, కర్ణాటక, తమిళనాడుల్లో దాదాపు నలభైశాతం భూగర్భజలాలు వాడుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా భూగర్భజల వినియోగం పెరిగిపోతున్నది. అయితే ఈ జలాల్లో 85శాతం వ్యవసాయానికి, 15శాతం పరిశ్రమలకు, తాగునీటి అవసరాలకు వినియోగించుకుంటున్నారు. దేశరాజధాని ఢిల్లీ, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో యేటా అరవై లక్షల కోట్లలీటర్లనీరు భూగర్భజలాలు వాడుకుంటున్నారు. అయితే దేశంలో లభ్యమవుతున్న భూగర్భజలాల్లో సగానికిపైగా తాగుయోగ్యమైనవే కావని కేంద్రం గతంలో అంగీకరించింది. పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ దేశంలోని 254 జిల్లాల్లోని భూగర్భజలాల్లో ఇనుము, 224 జిల్లాల్లో ఫ్లోరైడ్, 162 జిల్లాల్లో క్షారత, 34జిల్లాల్లో పాషాణస్థాయి అధికంగా ఉన్నట్లు కనుగొన్నారు. అడుగంటుతున్న భూగర్భజలాలు పలు దుష్పరిణామాలకు కారణమవుతున్నాయి. పాలకుల్లో చిత్తశుద్ధి ప్రజల్లో అవగాహనలోప కారణంగా భూగర్భజలాల సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్నదని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. అయితే భూగర్భజలాల వినియోగానికి తగినట్లుగా భర్తీచేసే కార్యక్రమం అంతంతమాత్రంగానే జరుగుతున్నది. యేటా 35ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భజలాలు రీఛార్జ్ చేయడమే లక్ష్యంగా ఒకటిన్నర దశాబ్దం క్రితం రూపొందించిన బృహత్‌పథకం కాగితాల్లోనే మిగిలిపోయింది. నీటి మట్టాలులోతుకు వెళ్లేకొద్దీ నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో నీటిమట్టం 16 మీటర్ల వరకు చేరుకున్నది. ఇది మరింత లోతుకుపడిపోయే అవకాశాలున్నట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లోతుకు వెళ్లేకొద్దీ ఫ్లోరైడ్, స్టానియం తదితర రకాలు కలిసిన కలుషిత జలాలు లభ్యమవుతాయని వారంటున్నారు. ఆ నీరు తాగరాదని శాస్త్రజ్ఞులు స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనిప్రకాశం, గుంటూరు, నెల్లూరు, శ్రీకాకుళం తదితర జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో స్టానియంతోపాటు సిలికాన్ కూడా మంచినీటిలో ఉన్నట్లు వెల్లడయింది. మొత్తంమీద రసాయనికాలతో కూడిన జలాలుతాగి లక్షలాదిమంది వివిధ రోగాలబారిన పడుతున్నట్లు అనేకఅధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధికిగురై వేలాదిమంది మంచంపడుతుండగా కొందరు ప్రాణాలుపోగొట్టుకుంటున్నారు. ఇక ఫ్లోరైడ్ బాధితులగురించి చెప్పక్కర్లేదు. కాళ్లు, చేతులు వంకర, నడుము వంగిపోయి అంగవికలురుగా మారుతున్నారు. మొత్తంమీద వస్తున్న రోగాల్లో ఇరవైశాతం పైగా జలకాలుష్యంవల్లనే సోకుతున్నాయనేది వెల్లడైంది. రానురాను పరిస్థితిమరింత తీవ్రరూపందాల్చి ఈ జలకాలుష్యం మానవ జీవనాన్ని కాటువేస్తుందనే భయాందోళనలువ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. తాగునీటికే కాదు కోట్లాది ఎకరాలకు సరిపోయే వేలాదిటిఎంసిల సాగునీరుయేటా సముద్రం పాలవుతున్నది. పాలకులు ఆకోణంలో ఆలోచించి గుక్కెడుస్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

> విధానం అమలు కోసం యంత్రాంగం ఉంటుంది కాని, యంత్రాంగం కోసం విధానం ఉండదు.



లెనిన్

> ఏ పాలనా విధానమైతే ప్రజల నిత్యజీవితంలో అతి తక్కువగా జోక్యం చేసుకుంటుందో అదే ఉత్తమ ప్రభుత్వం.



జెరిమి బెంథామ్

## ప్రజావాక్కు



### ఆర్థిక భారంగా గ్యాస్ ధరలు

ప్రస్తుత రోజుల్లో పెరిగిన నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పూర్వకాలంలో కట్టెలపొయ్యిపై వంటలు చేసుకునే రోజులు మళ్లీ పునరావృతం కానున్నాయి. గృహిణులు వంట చేయడంకోసం ఉపయోగించే వంట గ్యాస్ ధరలు గతంలో 2014కు ముందు ధరలు నేటి ధరలకు డబుల్ కాదు, ట్రిబుల్ రేట్లుపెరిగినాయి. కేంద్రప్రభుత్వం గత 8సంవత్సరాల కాలంలో 13 విడతలుగా గ్యాస్ రేట్లు పెంచుతూనేపోతుంది. కానీ తగ్గించడం లేదు. 2014లో 410 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధరనేడు 1155రూపాయలకు చేరింది. అదే వ్యాపార రంగాలలోహోటల్స్ ఇతరవినియోగదారులకు 2014లో 752 రూపాయలకు లభించిన గ్యాస్ సిలిండర్ ధర నేడు 2325 రూపాయలుగా చేరింది. దీనితో కుటుంబ భారం, బాధ్యతలను నిర్వహిస్తున్న నిర్వాహకులైన కుటుంబ పెద్దలకు మరింత ఆర్థికభారంగా మారింది. కూడు లేనిదే పూట గడవని పరిస్థితి. నెలవారి కుటుంబ ఆదాయ వ్యాయాల్లో ఎక్కువ శాతం గ్యాస్ ధరలకు ఖర్చు చేయవలసి వస్తుంది. కనుక కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో ఉన్న కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం కోసం గ్యాస్ ధరలు తగ్గించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### చంద్రబాబుకి మీరు అండగా ఉన్నారా?

**రాహుల్‌గాంధీ** విషయంలో చంద్రబాబు స్పందించాలని సీనియర్ కాంగ్రెస్ నేత కెవిపి రామచంద్రరావు కోరుతున్నారు. ఆయన అలా కోరడంలో తప్పులేదు. మరి రాష్ట్ర శాసనసభలో చంద్రబాబుపై అధికారపక్షం దుర్మార్గంగా ప్రవరిస్తే ఈ కెవిపి గారు స్పందించలేదే? రాష్ట్రంలో కేంద్రంలో కంటే అప్రజాస్వామిక పాలన కొనసాగుతుంటే కెవిపిగారికి కనపడడం లేదా? ప్రేరాత్మకారణంగా మాట్లాడలేకపోతున్నారా?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చారిత్రక కట్టడాలను సంరక్షించాలి

**చాలా ప్రాంతాల్లో** చారిత్రక కట్టడాలు ఉన్నప్పటికీ వాటిని ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. చారిత్రక కట్టడాలను సంరక్షించి, వాటిని సందర్శకులు వచ్చి చూసే విధంగా తీర్చిదిద్దితే వాటికి పర్యాటక శోభ వస్తుంది. అలాగేసందర్శకులు రావడంవల్ల ప్రభుత్వానికిఆదాయం కూడా వస్తుంది. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యపు ధోరణి వదిలి చారిత్రక కట్టడాలను సంరక్షించుటకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. చారిత్రక కట్టడాలు మరుగునపడకుండా సంరక్షిస్తే హర్షించదగ్గ విషయం అవుతుంది.

-షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్

### సంక్షేమ పథకాల మాటేమిటి?

**రాష్ట్రంలో** గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు తాము తెలుగుదేశంపార్టీకి ఓటువేస్తామంటే, అధికారపార్టీ నేతలు తెలుగుదేశం పార్టీకి ఓటేస్తే సంక్షేమ పథకాలుఆగిపోతాయని బెదిరిస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలో అమలు పరిచిన అనేక సంక్షేమ పథకాలను వైకాపాప్రభుత్వం రద్దుచేసిన వైనం ప్రజలకు తెలియనిదికాదు. అన్ని క్యాంటీన్లు, రంజాన్‌తోపాటు, క్రిస్మస్, సంక్రాంతి పండుగ కానుక పథకం రద్దు చేశారు. ఇంకా అనేక సంక్షేమ పథకాలకు రకరకాల ఆంక్షలు పెట్టి భారీగా కోతపెట్టారు. పాదయాత్రలో ఎన్నికల వాగ్దాన పత్రంలో ఇచ్చిన హామీలు ఏవీ సరిగ్గా అమలు జరగలేదు. అంతేకాకుండా వైకాపా ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరిపై పన్నుల భారం భారీగా పెంచారు. రోడ్ల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా గాలికి వదిలేశారు. ముఖ్యమంత్రి సభలకు ఎంతోప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### నేటి విద్యార్థి

**పరీక్షలకోసం** ఎలాచదవాలి, చదివింది ఎలా గుర్తుపెట్టుకోవాలి, పరీక్ష హాల్లోకి వెళ్లాక ఏంచేయాలి. ఏంచేస్తే పరీక్ష బాగా రాయగలుగుతాం, ఇంకాఅనేక విషయాలపై విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వడానికి ఎన్నోసంస్థలు ఉన్నాయి. వాటి ద్వారా వారికి విలువైనసూచనలు, సలహాలు అందుతుంటాయి. ప్రధాని నరేంద్ర మోడీకూడా విద్యార్థుల కోసంపరీక్షాపే చర్చ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు ఎదురయ్యే ఒత్తిళ్లు, వేధింపుల గురించి తెలుసుకుంటూ వాటి నుంచి ఎలా బయటపడాలో చెబుతుంటారు. మంచి చదువుతో ఉన్నత స్థితికి చేరుకుని జీవితాలను అందంగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచిస్తుంటారు. అయితే ఇవన్నీ చెవిటి వాని ముందు శంఖం ఊదినట్టే అవుతున్నాయి. నేటి విద్యార్థులు చిన్న విషయాలను కూడా సీరియస్‌గా తీసుకుంటున్నారు. తమ జీవితాలను అర్థాంతరంగా ముగించుకుంటున్నారు.

-విరాగి, హైదరాబాద్

### పరిహారం ఏది?

**రాష్ట్రంలో** పిడుగుపాట్లకు అనేక మంది గ్రామీణ పేదలు ప్రాణాలుకోల్పోతున్నారు. గతంలో ముందస్తు హెచ్చరికలు ఉండేవి. ప్రస్తుతం అటువంటి హెచ్చరికలు జారీ చేయకపోవడంతో అమాయకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. నష్టపోయిన వారి కుటుంబాలకు కనీసం ఆర్థిక సాయం కూడా అందించకపోవడం శోచనీయం. పాలకుల్లో మానవతా కోణం ఏలకపోవడం దురదృష్టకరం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇ-ఓటింగ్ సురక్షితమేనా?

**ఇవిఎం సమస్యనధిగమించడానికి వివిప్యాట్‌లనమర్చినట్లుగా సమర్థవంతమైన బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, హ్యాకింగ్‌కు ఆస్కారం లేని బ్యాంకింగ్ సాఫ్ట్‌వేర్‌లను వాడటం ద్వారా ఓటును సురక్షితంగా ప్రసారం చేసి భద్రపరచవచ్చు. కార్పొరేట్ కంపెనీలు ఈ-ఓటింగ్ ద్వారా షేర్ హోల్డర్ల అనుమతి తీసుకోవడం ఎప్పటి నుండోఉంది. అందువల్ల 2024 సాధారణ ఎన్నికల్లో ప్రయోగాత్మకంగా సర్వీసు ఓటర్లు విదేశాల్లో ఉన్న ఓటర్లు, వికలాంగులు, వృద్ధులు, డ్యూటీలో ఉండే ఉద్యోగులకు ఇ-ఓటింగ్ అవకాశం కల్పించాలి. ఫలితాలను పరిశీలించి తదుపరి రాష్ట్రాల ఎన్నికలలో ఆన్‌లైన్ ఓటింగ్ అమలు చేయాలి. మానవ జీవన విధానంలో అన్ని పార్శ్వాలలో వాడుతున్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఓటింగ్‌లో ఎందుకు వాడకూడదు.**



తండ ప్రభాకర్ గౌడ్

ఇంటర్నెట్ యుగంలో ఇంటి నుండే సమస్తాన్ని చక్కబెడుతున్న ప్రజలు కరోనా పుణ్యమా అని ఆన్‌లైన్ వినియోగాన్ని సులభంగా ఔపోసన పడుతున్నారు. సోషల్ మీడియాలో సందేశాలు పంపడం, యుపిఐ, నెట్ బ్యాంకింగ్ వినియోగం, ఆన్‌లైన్ కొనుగోలు, చెల్లింపులు, ఉద్యోగ, పోటీపరీక్షల దరఖాస్తులు నింపడం తదితర ఆన్‌లైన్ సేవల వినియోగంలో బాలల నుండి పెద్దల వరకు అందరు నైపుణ్యం సంపాదిస్తున్నారు. మరోవైపు ప్రతీరంగంలో టెక్నాలజీ వినియోగం పెరిగి కృత్రిమ మేథా, మిషీన్ లెర్నింగ్ రోబోటిక్స్, బ్లాక్‌చెయిన్, క్రిప్టోకరెన్సీ, డిజిటల్ రూపీ దిశగా దేశం అడుగులేస్తున్నా, చంద్రయాన్, మంగళ్‌యాన్ మిషన్‌లు పంపుతున్న నేటి ఆధునిక కాలంలో కూడా ఇంకా కాలంచెల్లిన పేపర్ బ్యాలెట్, ఇవిఎంలను ఎన్నికలలో వినియోగిస్తున్న విధానం విమర్శలకు దారి తీస్తున్నది. రాజకీయ పార్టీల సంప్రదాయం ఆలోచనా విధానాన్ని సమర్థిస్తున్నట్లుగా భారత ఎన్నికల సంఘం ఎలక్ట్రానిక్ ఓటింగ్ లేదా ఇంటర్నెట్ ఓటింగ్ ప్రవేశపెట్టడంలో నిష్క్రియాపరంగా వ్యవహరిస్తున్నది. ప్రజాస్వామ్యంలో ఓటు ఒక తిరుగులేని ఆయుధం. ప్రాచీన గ్రీసులో 'ఒస్ట్రాకా' అనే విరిగిన కుండ పెంకల మీద పేర్లు రాసి ప్రజలు ఓటు వేసి ప్రతినిధులను ఎంపిక చేసేవారు. ఇటలీలోని వెనీస్‌లో బ్యాలెట్ అనే నలుపు, తెలుపు బంతుల ద్వారా పాలకులను ఎన్నుకునేవారు. సా.శ.920 నాటికి తమిళనాడులో గ్రామ అసెంబ్లీ ఎన్నికలలో 'తాటి ఆకుల'పై పేర్లురాసి కుండలో వేసి ఎన్నుకునే పద్ధతి ఉండేది. ఆధునిక కాలంలోని 167 ప్రజాస్వామ్య మిగిలిన 147 దేశాలలో పేపర్ బ్యాలెట్‌లను వినియోగిస్తున్నారు. ఇవిఎంలను 1982 కేరళలోని ఉత్తర పరవూరు నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగాను, 2003లో అన్ని రాష్ట్రాల ఎన్నికలు, 2004లో లోక్‌సభ ఎన్నికలలో పూర్తిగా ఉపయోగించారు. 2019లో జరిగిన 17వ సాధారణ ఎన్నికలలో 912 మిలియన్ల ఓటర్లలో 67శాతం మంది ఓటర్లే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఇంకా 33శాతం ఓటర్లు ఓటింగ్ ప్రక్రియ పట్ల నిరాసక్తంగా ఉన్నారు. వీరి గైర్హాజరుకు అనేక కారణాలు ఉండవచ్చు. అనారోగ్యం, చేసే పని, పేదరికం, వృద్ధాప్యం, వలసలు, ఆసక్తి లేకపోవడం పోటీలో ఉన్న అభ్యర్థులు నచ్చకపోవటం, రవాణా సదుపాయం లేకపోవడం, గంటల తరబడి క్యూలో నిలబడే ఓపిక లేకపోవడం ఆన్‌లైన్ ఓటింగ్ సదుపాయం, నిర్బంధ ఓటింగ్ లేకపోవడం కూడా కారణం కావచ్చు. ముఖ్యంగా యువత, మధ్య, ఉన్నత తరగతి విద్యావంతులు, ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నారు. అందువల్ల వీరిని ప్రభుత్వ నిర్మాణంలో భాగస్వాములను చేయాలంటే ఉన్న చోటునే ఓటు వేసే ఆన్‌లైన్ విధానం అత్యుత్తమమని చెప్పవచ్చు. ఆన్‌లైన్ ఈ ఓటింగ్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చి 14 దేశాలలో అమలవుతోంది. ఇదిఒక సమర్థవంతమైన ఓటింగ్






విధానం. తమ మొబైల్ లేదా డెస్క్‌టాప్ కంప్యూటర్ ద్వారా ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ చేసుకుని యూజర్ ఐడి, పాస్‌వర్డ్ ద్వారా ఓటు వేయవచ్చు. ఈ వెబ్ ఆధారిత ఓటింగ్ భద్రత, ఖచ్చితత్వం, సమగ్రత, వేగం, గోప్యత ఆడిటబులిటి, ఆక్సెసబిలిటి, తక్కువ ఖర్చు, పర్యావరణ అనుకూలమైంది. మన ఫోన్‌కు వచ్చిన ఎస్‌ఎమ్ఎస్ లింక్ లేదా ఈ మెయిల్ లింక్‌ను క్లిక్ చేసి నేరుగా ఇంటి నుండే ఓటు వేయవచ్చు. ఓటింగ్ డేకు ముందు వారం రోజుల నుండే ఓటు వేయవచ్చు. ఎన్నిసార్లు అయినా ప్రాధాన్యత మార్చుకోవచ్చు. చివరకు ఓటింగ్ రోజు వీలైతే పోలింగ్ బూత్‌కు వెళ్లి ప్రత్యక్షంగా ఓటు వేయవచ్చు. అప్పుడు ఆన్‌లైన్ ద్వారా వేసిన ఓటు తొలగిపోతుంది. మన ఓటు సరైన అభ్యర్థికే పడిందా లేదా స్క్రీన్‌పై వెరీఫై చేసుకుని ప్రింట్ తీసుకోవచ్చు. 2021 అక్టోబర్‌లో ఖమ్మంలో నిర్వహించిన డ్రైరన్ ఓటింగ్‌లో ఇ-ఓటు యాప్ ద్వారా ఆధార్ మ్యాచింగ్, ఓటరును గుర్తించడం, ఇపిఐసి డేటా బేస్‌తో మ్యాచింగ్‌తో సొంతఫోన్ ఐడినెంబర్ ఆధారంగా ఓటువేసేలా చూశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానాన్ని 2007 నుండి సమర్థవంతంగా ఉపయోగిస్తున్న దేశం ఎస్తోనియా 2007లో 30,275 మంది అనగా మొత్తం దేశ ఓటర్లలో 3.4 శాతం ఈ దేశంలో ఆన్‌లైన్ ఓటు చేయగా 2011లో 1,40,846 మంది (24.3శాతం), 2015లో 1,76,491 (30.5శాతం) 2019లో 2,47,232 (43.8శాతం) ఈ దేశంలో ఆన్‌లైన్ ఓటు వేశారు. యూరోపియన్ యూనియన్ పార్లమెంటు ఎన్నికలు కెనడా మున్సిపల్ ఎన్నికలు, యుఎస్ఎ, ఫ్రాన్స్‌లలో పార్టీ అభ్యర్థుల ఎంపిక ఎన్నికలు ఈ పద్ధతిలో జరుగుతున్నాయి. ఇ-ఓటింగ్ విధానంలోని భద్రతను చాలామంది ప్రశ్నిస్తున్నారు. పెగాసస్ లాంటి స్పై సాఫ్ట్‌వేర్లు, హ్యాకర్లు, ఆన్‌లైన్ మోసాలు, పెరిగిన నేటి కాలంలో సర్వర్‌ల్లో మాల్‌వేర్‌ను చొప్పించి ఓటును మార్చవచ్చునని, మొత్తం ఫలితాల డేటాను తారుమారు చేయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఓటు ప్రసారం లేని ఇవిఎంలను నమ్మక యుకె, జర్మనీ తదితర దేశాలు నిలిపివేశాయి. అందువల్ల ట్యాంపరింగ్‌కు అవకాశం ఉండే ఇంటర్నెట్ ఓటింగ్‌ను నమ్మలేమని కొందరు వాదిస్తున్నారు. పైగా అధిక ఖర్చు, ఎక్కువ సర్వర్లు, స్మార్ట్‌ఫోన్ లేని వారు ఉపయోగించుకోలేకపోవడం వల్ల డిజిటల్ డివైడ్ పెరిగే అవకాశం, హ్యాకింగ్‌ను గుర్తించలేకపోవడం, తదితర కారణాల వల్ల ఈ విధానం సురక్షితం కాదని కొందరు వాదిస్తున్నారు. నూతన టెక్నాలజీని వినియోగించే క్రమంలో అపోహలు, ఇబ్బందులు రావడం సహజమే. ఇవిఎం సమస్యనధిగమించడానికి వివిప్యాట్‌లనమర్చినట్లుగా సమర్థవంతమైన బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, హ్యాకింగ్‌కు ఆస్కారం లేని బ్యాంకింగ్ సాఫ్ట్‌వేర్‌లను వాడటం ద్వారా ఓటును సురక్షితంగా ప్రసారం చేసి భద్రపరచవచ్చు. కార్పొరేట్ కంపెనీలు ఈ-ఓటింగ్ ద్వారా షేర్ హోల్డర్ల అనుమతి తీసుకోవడం ఎప్పటి నుండోఉంది. అందువల్ల 2024 సాధారణ ఎన్నికల్లో ప్రయోగాత్మకంగా సర్వీసు ఓటర్లు విదేశాల్లో ఉన్న ఓటర్లు, వికలాంగులు, వృద్ధులు, డ్యూటీలో ఉండే ఉద్యోగులకు ఇ-ఓటింగ్ అవకాశం కల్పించాలి. ఫలితాలను పరిశీలించి తదుపరి రాష్ట్రాల ఎన్నికలలో ఆన్‌లైన్ ఓటింగ్ అమలు చేయాలి. మానవ జీవన విధానంలో అన్ని పార్శ్వాలలో వాడుతున్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఓటింగ్‌లో ఎందుకు వాడకూడదు. ●

# న్యాయం-నైతికత సమతూకంలో ఉండవు!



రావులపాటి సీతారాంరావు

'పప్పు' అని రాజకీయులూ, ఛానెళ్లు సరదాగానో, రాజకీయంగానో ఒక వ్యక్తిని పేరుతోసహా బహిర్గతం చేస్తూ ఎగతాళి చేసినా, గల్లీ గల్లీమే చోర్ హై అన్న నినాదంతో 'రాజీవ్ గాంధీ చోర్ హై' అని బోఫోర్స్ కుంభకోణం తర్వాత ఎన్నో సంవత్సరాలు పరువు నడిబజార్లో తీసి ఉతికిపాతరేసినా, ఇన్ని సంవత్సరాలూ ఎవరూ పట్టించుకోకపోవడం ఈ దేశ రాజకీయ విజ్ఞతకూ, పరిపక్వతకూ (ప్రజాస్వామ్యంలో సహనమే కావల్సింది అని అనుకోవడం వల్ల) గీటురాళ్లుగా, బాధితులు కాకపోయినా, విజ్ఞులు, మేధావులూ భావించారు. నైతికత చట్టపరిధిలో ఈ అంశాలు వస్తాయా రావా అని ఎవరూ ఆలోచించలేదు. 2013 సంవత్సరంలో నేరపూరిత పరువు నష్టం (క్రిమినల్ డిఫేమేషన్) సెక్షను కింద ఏ శిక్ష విధించాలన్నా చట్టం కానీ, ఉన్నత న్యాయవ్యవస్థ విశ్లేషణలు కానీ, రాహుల్‌గాంధీ లాంటి అపరిపక్వ రాజకీయ నాయకుడు, మూడు నెలలు ఆ చట్టంలోని శిక్షల అమలుకు వ్యవధి ఇవ్వాలన్న ఆర్డినెన్సు కాగితాలను చింపిపారేస్తే 'జోక్'గా తీసుకొని చట్టం చట్రంలో ప్రతిదీ ఇమిడ్చేముందు, కాస్తఆలోచన అవసరం సుమా అనే అనుకున్నారు. ఎన్నికల ప్రచార సంరంభంలో మాట పొదుపులేని వ్యక్తులను ఈ చట్టం ద్వారా కోలుకోలేని దెబ్బతీయొచ్చని ఎవరూ అనుకోలేదు కూడా. ఆ అందరి దొంగల పేర్లలో మోడీ ఎందుకుండబ్బా అన్నమాట చట్టపరిధిలోని పరువు నష్టం కేసుల్లో నేరంగా పరిగణించబడ్డ సెక్షన్ల కింద వస్తుంది కాబట్టి ఉన్నత న్యాయస్థానం అలాంటి శిక్షపడ్డ రాజకీయ నాయకులు శాసనాలు చేసే సభల్లో సభ్యులవుతే వెంటనే చట్టసభ నుంచి బహిష్కరణకు అర్హులు అని స్పష్టమైన విశ్లేషణ ద్వారా తీర్పు ఇవ్వటంతో ఎప్పుడో ఎలక్షన్ల ప్రచారంలో నోరుజారిన రాహుల్‌కు అత్యవసరంగా ఆ తీర్పు వర్తించబడింది. చట్టాన్ని పాటించే ఎవరైనా ఈ చర్యను తప్పుపట్టలేరు. తప్పుపట్టకూడదు కూడా! రాహుల్ గాంధీ అప్పీలుకు వెళ్లకుండా, స్టే తెచ్చుకోకుండా ఉంటే రెండేళ్ల జైలు శిక్షతోపాటు ఎనిమిదేళ్లు చట్టసభల్లో ప్రవేశార్హత కోల్పోయినట్లే! ఇలాంటి శిక్షలు ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రశ్నల మాటఅటుంచి న్యాయపరమైన ప్రశ్నలను లేవనెత్తుతాయి. ఐపిసిలోని 499 సెక్షను ప్రకారం పరువు కోల్పోయిన వారు గుర్తించబడాలి. వ్యక్తి



రాహుల్‌గాంధీ

పరంగా గుర్తింపబడ్డా ఎంతవరకు కేసు వేసిన వ్యక్తి ఆ మాటల ద్వారా వ్యక్తిగతంగా హానీ, పరువు నష్టం తనకు కలిగిందో స్పష్టంగా నిరూపించుకోవాలి. ఆ స్పష్టమైన అవగాహన కోర్టు తీర్పులో ఉటంకించిందో లేదో ఇంకా బయటకు రాలేదు. కేసు నమోదు చేసిన బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ కూడా ఈ విషయంలో ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇది ప్రైవేట్ కేసు కూడా. గవర్నమెంటుకు ఏమీ సంబంధం లేదు. కానీ చట్టపరిధిలో ఉన్న అంశం కాబట్టి లోక్‌సభస్పీకర్ సత్వర నిర్ణయం తీసుకున్నారు. ఆ విధంగా తీసుకోకూడదని ఎవరూ తప్పుపట్టే ఆస్కారం లేదు కూడా. రాజకీయ వ్యంగ్యాస్త్రాలూ, శృతిమించిన తిట్లూ, వ్యక్తిగత దూషణలను నిత్యం అనుభవిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో రాహుల్‌కు పడ్డ రెండేళ్ల శిక్ష ఎన్నో ఆలోచనలను రేకెత్తిస్తున్నది. ఇంతపెద్ద శిక్ష 2013లోనే కోర్టు తీర్పుగా వెలువడినట్లయితే ఇప్పుడు వెల్లువలా వస్తున్న విమర్శల ధోరణి అప్పుడు ఉండకపోయేదేమో! రాహుల్ పాద యాత్ర తర్వాత పార్లమెంటులో అదానీ విషయం ప్రకంపనలు సృష్టిస్తున్న తరుణంలో, దాదాపు ఎన్నికల ముందు రాహుల్ పప్పును కఠినాకృతిగా మార్చి వ్యవహరిస్తున్నారనే రాజకీయ వాదనలు ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నప్పుడు సమంజసమా అని నైతికతను 'బెరా మీటర్'గా భావించి కొలుస్తున్నప్పుడు సహజం గానే ఈ అంశం ప్రాచుర్యతను రోజురోజుకూ సమకూర్చుకుం టున్నది. జడ్జిమెంట్ న్యాయాన్యాయాలు ప్రస్తుతం విశ్లేషించడం సమంజసం కాదేమో! శిక్షా కాలం కూడా హెచ్చుగా ఉందన్న వాదన కూడా వినబడుతున్నది. ప్రస్తుతం స్టే తెచ్చుకుంటేనే రాహుల్‌కు రాజకీయంగా ఎక్కువ హాని జరగదు. శిక్షాకాలంపై స్టే వస్తేనే రాహుల్‌కు ఉపయోగకారిగా ఉంటుంది. అవినీతి లాంటి నేరాల్లో రాజకీయాలు నేరమయినప్పుడు శిక్షలు పడితేనే ప్రజాస్వామ్యపాలన కుదుటపడే అవకాశం ఉంది. అంతేగాని ఇలాంటి ఒకటి, అరా పరువునష్టం కేసుల్లో శిక్షలు రాజకీయ జీవితాలకు తెరవేస్తాయే తప్ప ఎంతవరకు అసలు సమస్యలకు చరమగీతం పాడగలవు. ఏకుగా లెక్కింపబడ్డ నాయకుడు మేకుగా మారి మొదటికే మోసం తెస్తాడేమోనన్న భయంతో ఈ పరిణామం సంభవించిందా అన్న ఆలోచన కూడా కొందరిలో ఉంది. ఆధునిక ప్రజాస్వామ్యంలో నేరపూరిత పరువు నష్టం కేసులు మితిమీరితే భావస్వాతంత్ర్య ప్రకటనలు గానీ, స్వేచ్ఛాపూరిత విమర్శలు కానీ కనుమరగయ్యే అవకాశం ఉంది. నైతికతా, న్యాయమూ కొలవడానికి ఒకే తూనికరాళ్లను ఉపయోగించడం కష్టం. చట్టపరిధులూ నైతిక విలువలూ సమంగా గిరిగీసి నట్లు ఎప్పుడూఉండవు. చట్టం, ధర్మంకోసం సమాజానికి కంచెగా ఏర్పర్చబడింది. న్యాయం పేరుతో ధర్మాన్ని అధిగమించే కంచె ఏర్పరుస్తే నట్లు బిగించిన మనిషి రూపం రోబోలా వ్యవహరించే ప్రమాదం ఉంది. ●

# చైనా రహస్యసమాచార సేకరణను అడ్డుకోవాలి!

డాక్టర్ కె.ఆసయ్య.ఐఐఎస్

చైనా తన సాంకేతిక సమాచార ఆధిపత్యంలో భాగంగా నూతన పద్ధతులైన బెలూన్లు, ప్రత్యేక విమానాలు, ఓడలు ఆయా ప్రదేశాలలో నిలిపి అణుఇంధన, ఆయుధాలు, పరికరాలను సేకరించడానికి ప్రయత్నించుతుంది. ఫిబ్రవరిలో అమెరికా పసిఫిక్ సముద్రాలలోని సమాచార సేకరణ కోసం బలమైన బెలూన్లను పంపగా వాటిని అమెరికా సరిహద్దులలో కూల్చివేసింది. అదే రీతిలో గతవారంలో కెనడా భూభాగంపై సంచరించుతున్న బెలూన్స్ కూడా అమెరికాలోని నాసా శాస్త్రవేత్తలు కూల్చివేశారు. అమెరికా ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ వారి వద్దనున్న మిస్సైళ్లు, అణు ఆయుధ పరికరాలను సేకరించి తన ఆధిపత్యాన్ని కూడా ఛాలెంజ్ చేయడానికి ప్రయత్నించుతున్నది. దక్షిణ పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో చైనా తనఆధిపత్యాన్ని నెలకొల్పుటకు ప్రయత్నించడమేకాక తైవాన్, మంగోలియా, సెంట్‌విలియం ఐలాండ్, హాంకాంగ్ కూడా తనదేనని చైనా వాదించడంలో అమెరికా డ్రోనులను ఉపయోగించి ఉపగ్రహసహాయం ద్వారా చైనా కార్యకలాపాలను నియంత్రించింది. నియంత్రిస్తుంది. ఉక్రెయిన్, రష్యా యుద్ధంలో చైనా రష్యాకు మద్దతునిస్తూ రష్యా ఆయుధాలను సరఫరా చేయుచు ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆగకుండా ప్రోత్సహిస్తుందని అమెరికా చైనాను అనుమానిస్తుంది. అమెరికాను అధిగమించి చైనా తన ఆధిపత్యాన్ని సాంకేతిక రంగాలలో తనకంటూ ఒక గుర్తింపు కోసం ఆరాటపడుతుంది. ఈ నేపథ్యంలో అమెరికా నియంత్రణలోనున్న ఆసియా, ఆగ్నేసియా దేశాలు, జపాన్, ఆస్ట్రేలియా భద్రతను కూడా చైనా ప్రశ్నించుతుంది. దక్షిణాసియా దేశాలలో శ్రీలంక తీర ప్రాంతంలో చైనా అత్యధిక అధునాతన సామాగ్రి కలిగిన పరిశోధన నౌకను నిలిపి మొత్తం ఇండియాలోని దక్షిణాసియా దేశాలలోని సైనిక స్థావరాలు, ఆయుధ పరికరాల నిలుపుదల లాంటి సమాచారాన్ని సేకరించినట్లు తెలుస్తుంది. ఆ దుందుడుకు చర్యకు చైనా పాల్పడడంతో ఇండియా అప్రమత్తమయింది. చైనా వద్ద సమాచార నౌకను నిలుపవద్దని శ్రీలంకను ఇండియా కోరగా చైనా వద్ద నుండి అప్పులు, నిధులు తీసుకొని శ్రీలంక తిరిగి చెల్లించలేని స్థితిలో చైనా అలాంటి చర్యలకు పాల్పడడాన్ని శ్రీలంక నిరోధించలేక చేతులు ఎత్తేసింది. అప్పుడు మన దేశ విదేశాంగ మంత్రి జయశంకర్ చైనా సమాచార నౌకను శ్రీలంకలో నిలిపి దాని వలన ఇండియా రక్షణకు, భద్రతావలయానికి ముప్పు ఏర్పడుతుందని అనగా చైనా యుద్ధ సమాచార సేకరణ నౌక కేవలం 70 కి.మీ దూరంలోనున్న సమాచారం అందుబాటులోకి వస్తుంది. కనుక ఇండియా భద్రతకు ముప్పు ఏమీలేదని ప్రకటించారు. అదే రీతిలో చైనా బంగ్లాదేశ్‌లోను, బర్మాసరిహద్దులలోను ఇండియాపై సర్వయిలెన్సును, దాని సామర్థ్యాన్ని సేకరించుటకు మిలిటరీ స్థావరాలు ఏర్పరిచింది.



ఇండియా, అమెరికాకు తొత్తుగా వ్యవహరించుతూ చైనాను అమెరికా నియంత్రించుటకు ప్రయత్నంలో సహకరిస్తుందని ఇండియాను అదుపు చేయడానికి పదేపదే ఇండియా, చైనా సరిహద్దులు అయిన 3,600కి.మీ దూరంలో ఏదో ఒక చోట చైనా సరిహద్దు ఉల్లంఘనలకు పాల్పడుతుంది. 2019 జులై, 2021, 2022లలో చైనా ఇండియా సరిహద్దులను ఉల్లంఘించుతూ ఇండియా స్వేచ్ఛగా అమెరికా తరపున పనిచేయకుండా ఒత్తిడులను తెస్తుంది. ముఖ్యంగా ఇండియా 2019 ఆగస్టు 5న జమ్మూకాశ్మీరు రాష్ట్రాన్ని విభజించి రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రకటించడం, కాశ్మీర్, లడక్, చైనా తూర్పులడక్ ప్రాంతంలో నిర్మానుష్య మంచు పర్వతాలతో కూడిన సరిహద్దులను ఉల్లంఘించి తూర్పులడక్‌లో భూభాగాన్ని తమదేనని చైనా వాదిస్తూ ఉల్లంఘనలకు పాల్పడుతుంది. ఈ విషయంపై చైనా ఇండియా మిలిటరీ డిప్యూటీ జనరల్స్ మధ్య గత మూడు సంవత్సరాలలో 16 సార్లు సంభాషణలు జరిగాయి. కాని ఒక పరిష్కారం కుదరలేదు. ఇంతలో చైనా ప్రధాని జిన్‌పింగ్ మూడోసారి ప్రధానిగా చైనాకు ఎన్నికయినందున క్రోని కేపిటలిజమ్ పోకడలు, విస్తరణ విధానం, రెండో అగ్రరాజ్య దేశంగా ఎదగాలని కోరికతో చైనా ఎవరిని లెక్క చేయడం లేదు. విచ్చలవిడిగా సెక్యూరిటీ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యురాలిగా ప్రతి అంశం తమ దేశానికి లాభకరంగా లేకపోవడంతో వీటో అధికారాలను ఉపయోగించి అమెరికాకు సవాళ్లను విసురుతుంది. ఉక్రెయిన్, రష్యా యుద్ధం వలన ఐరోపాకు చైనా ఉత్పత్తుల ఎగుమతులు ఆగిపోయాయి. అదే రీతిలో ఇండియా, చైనా వస్తువులను నిషేధించింది. ఇండియా, చైనా వ్యాపార లావాదేవీలు నిలిచిపోయాయి. రెండు దేశాలు ట్రేడ్ డిపిసిట్ తరుగుదలను ఎదుర్కొంటున్నాయి. ఎందుకోమరి ఇండియా ప్రధాని చైనాపట్ల చాలా పాజిటివ్‌గా వ్యవహరించుతున్నారు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మోడీని ఆహ్వానించి ఎగుమతుల దిగుమతుల వ్యవహారంలో సానుకూలతను కనపరిచారు. ఇప్పుడు కూడా అదే వైఖరిని అమలుపరుస్తున్నారు. చైనా నార్త్ అమెరికా కెనడా, బ్రెజిల్ దేశాలపైకి కూడా రహస్యసమాచార సేకరణ బెలూన్లను, డ్రోన్లను పంపించి వారి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానమెంతో సమాచారాన్ని సేకరిస్తున్నది. కేవలం అమెరికా దేశాలే కాకుండా ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల నుండి కూడా సాంకేతిక రక్షణశాఖ సమాచారాలను సేకరించి, క్రోడీకరించుతూ చైనా తన ఆధిపత్యాన్ని నెలకొల్పాలనే విశ్వప్రయత్నంతో ముందుకు నడుస్తుంది. ఆఫ్రికా ఖండ దేశాలలో ముఖ్యంగా పేద దేశాలు కెన్యా, లాటిలియ, ఇతియోపియా లాంటి దేశాలకు అప్పులు ఇచ్చి ఆ ప్రాంతంలో చైనాకు అప్పు తీర్చలేక కొంత భూభాగం ఇచ్చి చైనాను సంతృప్తిపరచుతున్నాయి. అదే రీతిలో అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దులను కాపాడుకోలేని స్థితిలో పాకిస్థాన్ నౌకాస్థావరం వద్ద సైనిక శిబిరాన్ని నిర్మించుటకు వెసులుబాటు కల్పించింది. అఫ్ఘానిస్థాన్ ఉగ్రవాద గ్రూపు అయి తాలిబన్లకు నిధులు సేకరించి ఇచ్చుటకు చైనా పూర్తి సహకారాన్ని అందించుతుంది. ఇండియా మరోవైపు అంతర్జాతీయ వేదికలపై ఉగ్రవాదాన్ని అంతం చేయాలని పిలుపునిచ్చాయి. ఇందుకు ఉగ్రవాద ముప్పును అధిగమించుటకు ఇండియా అమెరికాతో కలిసి పనిచేస్తుంది. ఏ అంతర్జాతీయ సమావేశంలోనైనా ఇండియా అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని అణచివేయాలని ప్రతిపాదించుతుంటే చైనా, పాక్‌లు ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్నాయి. ●

# కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు వ్యాఖ్యలపై 320 మంది న్యాయవాదుల తీవ్ర నిరసన



**న్యూఢిల్లీ, మార్చి 29:** పదవీ విరమణచేసిన న్యాయమూర్తులు, న్యాయ అధికారులపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్‌రిజిజు చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్తంగా 320 మంది న్యాయవాదులు స్పందించారు. యాంటి ఇండియా గ్యాంగ్ అని కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన న్యాయవాదులు వెంటనే తన వ్యాఖ్యలను బహిరంగంగా ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేసారు. సీనియర్ న్యాయవాదులు ఇక్బాల్ చాగ్లా, జనక్ ద్వారకాదాస్, కపిల్‌శిబల్, ఎఎం శింఘ్వి, దుష్యంత్‌థవే, అరవింద్ దతార్; రాజు రామచంద్రన్, సియుసింగ్, శ్రీరారమ్ పంచు, ఆర్.వైగై, గోపాల్ శంకర్‌నారాయణన్, నిత్యా రామకృష్ణన్, న్యాయవాదులుప్రశాంత్‌భూషణ్, షాదన్ ఫరాసత్, మరికొందరు ఇతర హైకోర్టుల్లోని న్యాయవాదులు కూడా ఈ లేఖపై స్పందించారు. మంత్రిచేసిన వ్యాఖ్యలను బట్టి అసమ్మతిని ఎట్టిపరిస్థితుల్లోను సహించేదిలేదన్న సంకేతాలిచ్చినట్లుగా ఉందని వారన్నారు. ఇలాంటి అభిశంసన వ్యాఖ్యలు అత్యున్నతస్థాయి కార్యాలయంలో ఉన్న న్యాయశాఖ మంత్రి వంటివారు చేయడం సమర్థనీయం కాదన్నారు. ఎవరినైతే కేంద్రమంత్రి యాంటిగ్యాంగ్ అని సంభోధించారో వారంతా కూడా తమ జీవితాన్ని చట్టాలనుపరిరక్షించేందుకే అంకితంచేసినవారని, అలాంటి వారిపై మరింత బాహాటంగా విమర్శించడం మంచి సాంప్రదాయం కాదన్నారు. అంతేకాకుండా ఎంపిగా కిరణ్‌రిజిజు పార్లమెంటులోచేసిన ప్రమాణాన్ని కూడా వారు గుర్తుచేసారు. రాజ్యాంగవ్యవస్థలను పరిరక్షిస్తాననని, దేశ సార్వభౌమత్వం, సమగ్రటను పరిరక్షించేందుకు ప్రజాప్రతినిధిగా కట్టుబడి ఉంటానని చేసిన ప్రమాణం గుర్తుచేసుకోవాలనిసూచించారు. ఒక న్యాయశాఖ మంత్రిగా న్యాయ వ్యవస్థను పరిరక్షిం చాల్సిన బాధ్యత ఆయ నకు ఉందని, పూర్వ ప్రస్తుత వ్యవస్థలు ఏవైనా సరే ఆయనదే పరిరక్షణ బాధ్యత అన్నారు. కొందరు రిటైర్డ్ న్యాయ మూర్తులపై ఆయన అభిప్రాయం వ్యతిరేకంగా ఉన్నంతమాత్రాన ఇలాంటి అపరిపూర్ణ వ్యాఖ్యలుచేయడం మంచిది కాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలను న్యాయమూర్తులపైకి, న్యాయవ్యవస్థపైకి రెచ్చగొట్టేవిగా ఉంటాయన్నది గుర్తుంచుకోవాలని, ఇలాంటి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారన్నారు. రిటైర్డ్ న్యాయమూర్తులకు మన జాతి దేశం ఎంతో రుణపడి ఉందని పేర్కొన్నారు.

# ఎక్కడైతే గత ఎన్నికల్లో 'మోడీ' వ్యాఖ్యలు చేసారో

## మళ్లీ అక్కడినుంచే రాహుల్

## ఎన్నికల ప్రచారానికి సిద్ధం!



### కోలార్‌నుంచే కర్ణాటకలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

**బెంగళూరు, మార్చి 29:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగడంతో ఇక రాజకీయ పార్టీలు తమతమ ప్రచారాలను ఉధృతంచేస్తున్నాయి. అధికారంలో ఉన్న బిజెపి తన ప్రచారాన్ని ఇప్పటికే షురూచేసింది. ప్రధానిమోడీ ఇప్పటికే రాష్ట్రంలో రెండు పర్యాయాలుపైబడి పర్యటించారు. అనేకప్రాజెక్టులను ప్రారంభించారు. భూమిపూజలు నిర్వహించారు. ఇక ప్రతిపక్షాలు కూడా అదేవిధంగా తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ కూడా తన ప్రచార ప్రణాళికను సిద్ధంచేసింది. ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గత ఎన్నికల్లో ఎక్కడైతే మోడీపై వ్యాఖ్యలుచేసారో అదే ప్రాంతంనుంచి ఎన్నికల ప్రచారాన్ని మరుపేస్తున్నారు. కోలార్‌లోని ఎన్నికల ర్యాలీలోనే గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయి ఆయనకు రెండేళ్ల జైలుశిక్ష, ఎంపిపదవికి అనర్హత వేటును తెచ్చిపెట్టాయి. అయితే మరింత పట్టుదలతో రాహుల్ తన ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. గత ఎన్నికల్లో వివాదానికి కేంద్ర బిందువుగా మారిన కోలార్‌నుంచి ఈ సారి కూడా వచ్చేనెల ఐదవ తేదీనుంచి ప్రచారం ప్రారంభించనున్నారు. పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్‌మాట్లాడుతూ రాహుల్‌గాంధీ కోలార్‌కు వచ్చి ఆయన సత్యమేవ జయతే ర్యాలీని ప్రారంభిస్తారని, మేం ఇప్పటికే ఎన్నికల ర్యాలీని అక్కడినుంచే ప్రారంభించాలని కోరినట్లు డికెఎస్ తెలిపారు. 2019ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన మెగా ర్యాలీలో రాహుల్‌గాంధీ దొంగ లంతా ఇలా మోడీ ఇంటిపేరునే ఎందుకు పెట్టుకుంటారో తనకు తెలియడంలేదని అన్నారు. పరోక్షంగా ప్రధాని మోడీతో పాటు పరారీలో ఉన్న వ్యాపారులు లలిత్‌మోడీ, నీరవ్‌మోడీల నుద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేసారు. బిజెపి ఈ వ్యాఖ్యలపట్ల తీవ్ర అభ్యంతరం చెబుతూ ఓబిసిని అవమానించారని పూర్ణేష్‌మోడీ అనే పార్టీనేత క్రిమినల్ పరువునష్టం కేసును దాఖలుచేసారు. రాహుల్ తన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పేందుకు నిరాకరించారు. కేసు విచారణజరిపిన సూరత్ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించింది. దీనితో లోక్‌సభలో అనర్హతవేటును రాహుల్ చవిచూసారు. అయితే ఆయన ఉన్నతన్యాయస్థానంలో సవాల్‌చేస్తున్నారు. 18 విపక్ష పార్టీలు ప్రభుత్వచర్యను తీవ్రంగా వ్యతిరేకించాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటినుంచే కాంగ్రెస్ విపక్ష కూటమిని ఏకీకృతంచేసే చర్యలు ప్రారంభించింది. 2018లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన కర్ణాటకలో జెడిఎస్‌తోచేతులుకలిపింది. అయితే ఏడాది తర్వాతనే ప్రభుత్వం కుప్పకూలింది. ఎమ్మెల్యేలు వ్యతిరేకతతో పార్టీ ఫిరాయింపులతో ప్రభుత్వం కూలి పోయింది. అయితే ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగానే పోటీచేస్తోంది. ఈసారి ఎన్నికల్లో హంగ్ అసెంబ్లీ ఉండదని, ఒకే ఏకైక అతిపెద్దపార్టీగా కాంగ్రెస్ అవతరిస్తుందని డికె శివకుమార్ చెప్పారు. కోలార్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే కె.శ్రీనివాసగౌడ కుమారస్వామి పార్టీకి చెందినవారు. సీనియర్‌పార్టీ నాయకుడు సిద్ధరామయ్య కోలార్‌నుంచి తన రెండో నియోజకవర్గంగా పోటీకి అంగీకరిస్తారా అన్న అంశంపై శివకుమార్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేవలం ఒక్కనియోజకవర్గం నుంచే పోటీకి దరఖాస్తు చేసారని, రెండో నియోజకవర్గం అనేది పార్టీ ఎన్నికల కమిటీ నిర్ణయిస్తుందని స్పష్టంచేసారు.

# వయనాడ్ ఉప ఎన్నికపై స్పందించిన సిఇసి



**న్యూఢిల్లీ, మార్చి 29:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ సమయంలోనే కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి కూడా ఉప ఎన్నిక షెడ్యూల్ ప్రకటిస్తుందని సమాచారం. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానం నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విజయం సాధించారు. అయితే ఆయన పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు పడడంతో వయనాడ్ స్థానం ఖాళీ అయినట్లు లోక్‌సభ సచివాలయం ఇదివరకే ప్రకటించింది. తాజాగా దీనిపై సిఇసి రాజీవ్‌కుమార్ స్పందించారు. వయనాడ్ స్థానానికి ఉప ఎన్నిక ప్రకటించడానికి ఎలాంటి హడావుడి లేదు. రాహుల్ అప్పీల్ చేసుకోవడానికి ట్రయల్ కోర్టు నెలరోజుల సమయం ఇచ్చింది. మేం వేచి చూస్తాం. ఆ గడువు తర్వాత మేం స్పందిస్తాం అని రాజీవ్ కుమార్ వెల్లడించారు. చట్ట ప్రకారమే ఆ స్థానం ఖాళీ అయినట్లు ప్రకటించామని చెప్పారు. ఆరు నెలల్లో దానికి ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అయితే మిగిలిన పదవీకాలం సంవత్సరంలోపే ఉంటే, అప్పుడు ఎన్నిక నిర్వహించాల్సిన పని లేదని చెప్పారు. కానీ వయనాడ్ విషయంలో అది ఏడాదికి మించి ఉంది. మోడీ ఇంటిపేరును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై నమోదైన పరువునష్టం కేసులో సూరత్ కోర్టు రాహుల్‌కు ఇటీవల రెండేళ్ల జైలుశిక్ష విధించిన విషయం విదితమే. ఈ తీర్పు వెలువడిన 24 గంటల్లోపే లోక్‌సభ సచివాలయం రాహుల్‌పై చర్యలు తీసుకుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం కింద, ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేసింది.

# ప్రజాస్వామ్యానికి తల్లివంటిది భారత్

## వర్చువల్ అంతర్జాతీయ సదస్సులో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 29:** భారత్ ప్రజాస్వామ్య వ్యవస్థకు తల్లివంటిదని తమ ప్రభుత్వం చేపట్టిన ప్రతి ఒక్కకార్యాచరణ భారతప్రజల సమిష్టి కృషితోనే కొనసాగించామని అందువల్లనే నేటికీ భారత్‌ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతున్నదని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ప్రజాసామవ్యంపై నిర్వహించిన సదస్సులో మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచంలో భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా రూపాంతరం చెందుతున్నదని, అది ప్రజాస్వామ్య వ్యవస్థవల్లనే సాధ్యం అవుతున్నదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూనే భారత్ అతిపెద్ద వేగంగా రూపొందుతున్న ఆర్థికవ్యవస్థగా మారుతున్నదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్దప్రజాస్వామ్య వ్యవస్థకు ఈనిదర్శనం ఒక్కటి చాలని అన్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్; కోస్టారికా అధ్యక్షుడు రోడ్రిగో ఛావెస్ రోబుల్స్, జాంబియా అధ్యక్షుడు హకైండే హిచిలేమా, నెదర్లాండ్స్ ప్రధాని మార్క్ రూట్, దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యేల్ తదితరులు కూడా ఈ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్యంతోనే ఆర్థికవృద్ధిసాధ్యం అవుతుందని ఆయన అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ ఈ సదస్సుప్లీనరీకి అధ్యక్షత వహించారు. ప్రజలు తమకు ఇష్టమైన నాయకుడిని ఎన్నుకునే స్వేచ్ఛ వారికిఉందని మన ప్రాచీన గ్రంథం మహాభారతంలోనే నిర్వచించారని మన పవిత్ర వేదాల్లో కూడా రాజకీయ అధికారాలను విశాలదృక్పథం కలిగిన సంస్థలతో చర్చించిన తర్వాతనే ప్రస్తా వించా యన్నారు. ఆనాడు ఈనాడు కూడా కొన్ని స్వతంత్ర దేశాల్లో వారసత్వంగా పాలకులు రాలేదనడానికి సాక్ష్యాలున్నాయన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు భారత్ తల్లి వంటిదని, ఈ వ్యవస్థ కేవలం ఒక నిర్మాణక్రమం కాదని, ఇదొక స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి మానవుని ఆకాంక్షలకు అనుగుణంగా సర్వమానవ సమానత్వం కోసం రూపొందిన వ్యవస్థ అని ఆయన అన్నారు. అందువల్లనే నేడు మనం సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ నినాదంతో సమ్మిళిత వృద్ధిని కాంక్షిస్తూ ముందుకువెళుతున్నామన్నారు. జీవనశైలిని మార్చుకోవడంద్వారా వాతావరణంలో మార్పులకోసం, లేదా జలవనరుల సంరక్షణ, నిర్దేశిత జలవనరుల నిల్వ, ప్రతి ఒక్కరికి స్వచ్ఛ వంటగ్యాస్ పంపిణీ ఇలా అన్నీ కూడా ప్రజలందరి సమిష్టి సహకారంతోనే సాధించగలిగామన్నారు. కొవిడ్ సమయంలో కూడా ప్రజల సమిష్టి కార్యాచరణ ఇందుకు నిదర్శనంగా నిలిచిందని అన్నారు. కొవిడ్ కాలంనుంచే భారత్ వ్యాక్సిన్ మైత్రి కార్యాచరణతో ముందుకు వెళ్లిందని వసుధైవ కుటుంబకం మంత్రంతో వెళ్లిందన్నారు.

# ఒకే విడత పోలింగ్‌లో బిజెపి, జెడిఎస్‌లకే సవాళ్లు!



**బెంగళూరు, మార్చి 29:** కర్ణాటకలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు ఇపుడు అన్ని రాజకీయ పార్టీలకు సవాళ్లు విసురుతున్నాయి. అటు కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా బిజెపి మళ్లీ అధికారంలోకి రాగలదా అన్న చర్చలతోపాటు జెడిఎస్ భవిష్యత్తును కూడా ఈ ఎన్నికలు నిర్ణయించేవిగా మారుతున్నాయి. కర్ణాటకలోకూడా జెడిఎస్‌తో బిఆర్‌ఎస్ అవగాహనకు వస్తుందన్న సమాచారంతో జెడిఎస్‌కూడా ఈసారి ఎన్నికలను కీలకంగా ప్రభావితంచేయగలదన్న అంచనా లున్నాయి. మే 10వ తేదీ ఎన్నికలు, 13వ తేదీ ఓట్లలెక్కింపు. ఒకేదశలో ఎన్నికల నిర్వహణ వల్ల అన్ని పార్టీలకు కూడా పెనుసవాలుగా మారుతోంది. 5.21 కోట్లమంది ఓటర్లు ఉన్న కర్ణాటకలో మొదటిసారి ఓటుహక్కు ఉన్న యువ ఓటర్లు కూడా అత్యధికంగానే ఉన్నారు. 224 మందిసభ్యులున్న అసెంబ్లీకి బిజెపి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందాలు ముఖ్యఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్‌కు ఒకేవిడతగా పోలింగ్ నిర్వహించాలని విజ్ఞప్తిచేసాయి. అయితే ఈనిర్ణయం బిజెపికి కొంత చేటుతెస్తుందని, ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రంలో కూడా డబుల్ ఇంజన్‌ప్రభుత్వం ఉన్న కర్ణాటకలో అధికార బిజెపికి కొంత నష్టం తెస్తుందన్న అంచనా లున్నాయి. ఎక్కువదశల్లో జరిగిన ఎన్నికలతో అక్కడక్కడా వచ్చిన సమస్యలకు చికిత్స చేసుకుంటూ అధికార పార్టీ ముందుకు పోవడంవల్ల ఆపార్టీకి మేలు కలిగింది. లోక్‌సభ మాజీ సభ్యులు విఎస్ ఉగ్రప్ప ఇదే అభిప్రాయం వ్యక్తంచేసారు. 1985లో మొదటి విడత పోలింగ్‌ముగిసిన వెంటనే అప్పటి ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డేకు ఇంటెలిజెన్స్ నివేదికలు అందాయి. అధికార జనతాపార్టీ వెనుకబడుతోందని సమాచారం వచ్చింది. అదనపు ఎన్నికల మేనిఫెస్టోలో పార్టీ కిలోరెండురూపాయల బియ్యం, చీరెధోతీ వంటివి పంపిణీచేస్తామని ప్రకటించింది. దీనితో అసెంబ్లీలో పార్టీ మొత్తం 139 స్థానాలను గెలుచుకోగలిగిందని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిర్ణయం స్వాగతించదగినదేనని ఉగ్రప్ప పేర్కొన్నారు. దీనివల్ల నిష్పాక్షిక పోలింగ్‌కు వీలు కలుగుతుందన్నారు. పార్టీకి కర్ణాటక దక్షిణాది గేట్‌వేగా నిలుస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ చరిష్మాపైనే బిజెపి ఎక్కువ ఆధారపడుతోంది. ప్రభుత్వ వ్యతిరేక గాలిని మోడీప్రచారంతో తిప్పికొట్టవచ్చని బసవరాజ్‌బొమ్మై ప్రభుత్వం భావిస్తోంది. ఒకేవిడతగా జరిగే ఎన్నికల ప్రచారం వల్లకొంత నష్టం బిజెపికే ఎదురవుతుందన్న అంచనాలుకూడా లేకపోలేదు. రెండు విడతల పోలింగ్ ఉంటే ప్రధానిమోడీ విస్తృతంగా ప్రచారానికి వీలు కలిగేదని ఇపుడు ఒకే విడతగాజరుగుతోందని మరొక పరిశీలకుడు వ్యాఖ్యానించాడు. 2018 ఎన్నికల్లో బిజెపి 104స్థానాలను గెలిచింది. అలాగే ప్రాంతీయంగా ఉన్న జెడిఎస్‌కు కూడా ఒకేవిడత ఎన్నికలు నష్టమే. మాజీ ప్రధాని దేవేగౌడ, మ ఆజీ ముఖ్యమంత్రి హెచ్‌డికుమారస్వామిలే ప్రచారంచేయాల్సి ఉంటుంది. ఈసారి ఎన్నికల్లో తానుప్రచారానికి వస్తానని జెడిఎస్‌కు ఎన్నికల ప్రచారంచేస్తానని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇచ్చిన హామీ కొంతమేర ఆపార్టీకి మేలుచేస్తుందని చెప్పవచ్చు. ఒకే విడత ఎన్నికల వల్ల అక్రమ మద్యం, డబ్బులు విచ్చలవిడి పంపిణీ, ఉచితాలు వంటివాటిని నిరోధించవచ్చని ఎమ్మెల్సీ బికె హరిప్రసాద్ పేర్కొన్నారు. వ్యయం ఆదాచేసేందుకు ఒకేవిడత పోలింగ్ మంచిదని బహుళ అంచెల విధానంలో రవాణాఖర్చు, పోలింగ్‌ఖర్చు సిబ్బంది ఖర్చు తడిసిమోపెడవుతుందని, ఒకేవిడత వల్ల ఖర్చులన్నీ ఆదా అవుతాయన్న భావన కూడా కొందరు వ్యక్తంచేస్తున్నారు.




# మెక్సికోలో ఘోరం 40 మంది వలసదారుల సజీవదహనం

**వాషింగ్టన్, మార్చి 29:** అమెరికాలో స్థిరపడాలని కలలుగన్న 40 మంది వలసవాదులు మెక్సికోలో సజీవదహనమయ్యారు. నిరసన ప్రదర్శనలో భాగంగా కొందరు చేసిన పని వారి పాలిట శాపమైంది. ఉత్తర మెక్సికోలోని సియూడడ్ వారెజ్‌నగరం అమెరికా సరిహద్దుకు సమీపంలో ఉంటుంది. అగ్రరాజ్యంలోకి వలసదారులుగా ప్రవేశించేందుకు వచ్చేవారు. సంబంధిత ప్రక్రియ అధికారికంగా పూర్తయ్యేవరకు సియూడడ్ వారెజ్‌లోని తాత్కాలిక శిబిరాల్లో ఆశ్రయం పొందుతుంటారు. అందులో భాగంగానే మధ్య అమెరికా, దక్షిణ అమెరికా దేశాలకు చెందిన 68 మంది కొన్నాళ్లుగా ఈ నగరంలోని వలసదారుల నిర్బంధ కేంద్రంలో ఉంటున్నారు. వారందరినీ అమెరికాకు కాకుండా తమ సొంత దేశాలకే తిప్పిపంపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వార్తలు వచ్చాయి. ఫలితంగా శరణార్థుల్లో ఆందోళన మొదలైంది. వారిలో కొందరు ఆ వార్తలపై నిరసన వ్యక్తం చేస్తూ రాత్రి పొద్దు పోయాక తమ కేంద్రంలోని పరుపులకు నిప్పుపెట్టారు. అయితే అనూహ్యంగా ఆ మంటలుక్షణాల్లో శిబిరం మొత్తాన్ని వ్యాపించాయి. అందులో ఉన్నవారు తప్పించుకోలేక హాహాకారాలు చేశారు. అగ్నికీలల ధాటికి 40 మంది శరణార్థులు మృత్యువాతపడ్డారు. మరో 28 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రపంచంలో 68.35కోట్ల కరోనాకేసులు 68.28 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, మార్చి 29:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వివిధ రకాల వేరియంట్లు ప్రజలను మరింత భయపెడుతున్నాయి. బుధవారం నాటిక ఇప్రపంచ దేశాల్లో మొత్తం 68.35 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.28 లక్షలమందిచనిపోయారు. మరో 40,027 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.65 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.76 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.29 లక్షలమందిచనిపోయారు. మరో 6462 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.38 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.21 లక్షలమందిచనిపోయారు. మరో 7228 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.39 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.52 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.40 లక్షలమందిచనిపోయారు. మరో 15,564 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.97కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 15.32 లక్షల మరణాలు సంభవించాయి. మరో 10,162 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదయితే మరో 5,71,850మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 2,58,653 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగామరో 4,70,601 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 26,606మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1,28,243 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు ఆదేశాల ఆరోగ్యశాఖలు బులిటెన్లువిడుదలచేసాయి.



# మా నిర్ణయాలు మేం తీసుకుంటాం అమెరికాకు స్పష్టం చేసిన ఇజ్రాయెల్

**జెరూసలెం, మార్చి 29:** ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుకు వ్యతిరేకంగా అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. న్యాయవ్యవస్థలో సంస్కరణల కోసం నెతన్యాహు ప్రతిపాదించిన కొత్త చట్టంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను ఇజ్రాయెల్ ప్రధాని తిప్పికొట్టారు. తమది సార్వభౌమత్వ దేశమని, విదేశీ ఒత్తిడి ఆధారంగా నిర్ణయాలు తీసుకోలేమని స్పష్టం చేస్తూ మిత్రదేశంపైనే ఘాటుగా స్పందించారు. ఇలా ఈ రెండు మిత్రదేశాల మధ్య ఇటువంటి మాటల యుద్ధం అత్యంత అరుదనే చెప్పవచ్చు. ఇజ్రాయెల్‌లో ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయెల్ ప్రజాస్వామ్యస్థితిపై చాలా ఆందోళన వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఇజ్రాయెల్‌కు మద్దతుదారుల మాదిరిగానే నేను కూడా చాలా ఆందోళన వ్యక్తం చేస్తున్నా. ఈ పరిస్థితులను చక్కదిద్దాలి. వాస్తవికత ఆధారంగా పరిస్థితులు చక్కదిద్దేందుకు ప్రధానమంత్రి రాజీకి వస్తారని ఆశిస్తున్నా. కానీ ఏం జరుగుతుందో చూడాలి అని ఇజ్రాయెల్ పరస్థితులపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. అయితే ఇజ్రాయెల్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని అమెరికా చూస్తుందా? అన్న ప్రశ్నకు బదులిస్తూ అలాంటిదేమీ లేదన్నారు. అమెరికా స్థానం ఏంటో వారికి తెలుసని అన్నారు. అయితే తమ దేశంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఘాటుగా స్పందించారు. ఇజ్రాయెల్ సార్వభౌమ దేశం. ప్రజల అభీష్టం మేరకు నిర్ణయాలు తీసుకుంటుంది. అంతేకానీ మిత్రులతో సహా విదేశాల ఒత్తిడితో కాదు అని అమెరికాను ఉద్దేశిస్తూ బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే న్యాయమూర్తుల నియామకాలపై ప్రభుత్వ నియంత్రణకు సంబంధించి నెతన్యాహు ప్రభుత్వం నూతన చట్టాన్ని ప్రతిపాదించింది. కోర్టులు తమ పరిధి దాటి వ్యవహరించకుండా అడ్డుకునేందుకు ఈ సంస్కరణలని పేర్కొంది. కానీ దీనిని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌లో ఆందోళనలు మొదలయ్యాయి. ప్రస్తుతం అవినీతి ఆరోపణల కేసులో విచారణ ఎదుర్కొంటున్న నెతన్యాహు, తన స్వప్రయోజనాల కోసమే కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నారని విమర్శలు వెల్లువెత్తాయి.



# కేంద్రానికి వ్యతిరేకంగా మమతా బెనర్జీ నిరసన దీక్ష

**కోల్‌కతా, మార్చి 29:** రాష్ట్రానికి నిధుల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతున్న బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం స్వయంగా ధర్నాకు దిగారు. ఈ మధ్యాహ్నం కోల్‌కతాలోని రెడ్‌రోడ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆమె నిరసన దీక్షకు కూర్చున్నారు. రెండు రోజుల పాటు దీదీ ఈ ధర్నా కొనసాగించనున్నారు. ఈ దీక్షలో మమతతో పాటు టిఎంసి సీనియర్ నేతలు పాల్గొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇందిరా ఆవాస్ యోజన కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులను మోడీ ప్రభుత్వం నిలిపివేసింది. ఒబిసి విద్యార్థులకు స్కాలర్‌సిప్‌లు కూడా ఇవ్వట్లేదు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందట్లేదు. బెంగాల్‌పై కేంద్రం సవతి తల్లి వైఖరి ప్రదర్శిస్తోంది. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేనే ధర్నాకు దిగాను అని దీదీ ఈ సందర్భంగా వెల్లడించారు. గురువారం సాయంత్రం వరకు ఈ నిరసన దీక్ష కొనసాగనుంది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. ఈ సమయంలో దీదీ కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టడం ఆసక్తికరంగా మారింది. ఇటీవల సాగర్‌డిఘీలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో తృణమూల్ ఓటమి చవిచూసింది. ఈ నేపథ్యంలో వచేచ పంచాయతీ ఎన్నికలపై దృష్టిపెట్టిన దీదీ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఆ ఉప ఎన్నికలకు బాధ్యత వహించిన రాష్ట్రమంత్రి గులాం రబ్బానీని కేబినెట్ నుంచి తొలగించారు. ఈ క్రమంలోనే తాజాగా కేంద్రం తీరును నిరసిస్తూ ధర్నా చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టిన మమతా బెనర్జీ అటు బిజెపికి, ఇటు కాంగ్రెస్‌కు సమదూరం పాటిస్తున్నట్లు కనిపిస్తోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2148, మృతి నలుగురు


## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,47,09,676

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2148 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,09,676కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,66,925 మంది కోలుకోగా 11,903 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,848కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,42,509కి చేరగా,79,91,728 మంది వరకు కోలుకున్నారు.1,48,438మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,34,578కి చేరింది.అందులో 67,60,092మంది కోలుకున్నారు.71,609మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,76,600కి చేరింది.

# బాంబే హైకోర్టులో మమతా బెనర్జీకి చుక్కెదురు!

**ముంబై, మార్చి 29:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి రాష్ట్ర హైకోర్టులో చుక్కెదురైంది. తనపై నమోదైన కేసులో ఉపశమనం కల్పించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను బాంబే హైకోర్టు తిరస్కరించింది. 2023 జనవరిలో సెషన్స్ కోర్టు తిరిగి విచారణ కోసం మేజిస్ట్రేట్ కోర్టుకు పంపుతూ సమన్లు జారీచేయడాన్ని సవాలు చేస్తూ మమతా బెనర్జీ దాఖలు చేసిన దరఖాస్తును జస్టిస్ అమిత్ బోర్కర్‌తో కూడిన సింగిల్ బెంచ్ కొట్టివేసింది. సెషన్స్ కోర్టు సమన్లను రద్దుచేసి, తిరిగి విచారణకు పంపించే బదులు మొత్తం ఫిర్యాదును రద్దు చేయాలని బెనర్జీ తన దరఖాస్తులో పేర్కొన్నారు. సెషన్స్ కోర్టు ఉత్తర్వుల్లో చట్ట విరుద్ధంగా ఉన్నాయని, అందువల్ల హైకోర్టు జోక్యం చేసుకోవల్సిన అవసరం లేదని జస్టిస్ బోర్కర్ పేర్కొన్నారు. కాగా 2022లో ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో జాతీయ గీతాన్ని అగౌరవపరిచినందుకు మమతాపై చర్య తీసుకోవాలని కోరుతూ, భారతీయ జనతా పార్టీ ముంబై యూనిట్ ఆఫీస్ బేరర్ వివేకానంద్ గుప్తా మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో గుప్తా, మమతా బెనర్జీ 2021త మార్చిలో ముంబై పర్యటన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో లేచి నిలబడలేదని పేర్కొన్నారు. జాతీయ గీతాన్ని మమత అవమానించారని ఆయన ఆరోపించారు. సిఎం బెనర్జీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన ఒక విడియో క్లిప్‌తో కూడిన డివిడిని కోర్టుకు సమర్పించారు.

# పుణె బిజెపి ఎంపి కన్నుమూత - విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోడీ



**ముంబయి, మార్చి 29:** పుణె ఎంపి, బిజెపి నేత గిరీశ్ బాపట్ కన్నుమూశారు. ఆయన వయసు 73 సంవత్సరాలు. గిరీశ్ బాపట్ ఏడాదిన్నర కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నేడు తుదిశ్వాస విడిచారు. కాగా, తమ పార్టీ ఎంపి గిరిశ్ బాపట్ మృతి చెందడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. గిరీశ్ బాపట్ సమాజం పట్ల ఎంతో నిబద్ధత ఉన్న వ్యక్తి అని, నిరాడంబరమైన వ్యక్తి అని కీర్తించారు. కష్టపడి పనిచేసే స్వభావం ఉన్న నేత అని కొనియాడారు. మహారాష్ట్ర అభివృద్ధి ఆయనకు ప్రాధాన్యతా అంశం అని, పుణె ఉన్నతస్థాయిలో ఉండాలని ఎంతో కృషి చేశారని వివరించారు. మహారాష్ట్రలో బిజెపిని బలోపేతం చేసేందుకు నిర్మాణాత్మక సేవలు అందించారని, అటువంటి నేత అందరినీ విడిచి వెళ్లిపోవడం బాధాకరమని మోడీ అభిప్రాయపడ్డారు. గిరిశ్ బాపట్ కుటుంబ సభ్యులకు, మద్దతుదారులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు. గిరీశ్ బాపట్ గతంలో మహారాష్ట్ర మంత్రిగా పనిచేశారు. కస్బాపేట్ నియోజకవర్గం నుంచి 5 పర్యాయాలు అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

## పిఏసి సభ్యుడిగా ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** పబ్లిక్ అకౌంట్స్ కమిటీ(పిఏసి) సభ్యునిగా ఎంపి డా.లక్ష్మణ్ ఎన్నికయ్యారు. దీనికి సంబంధించిన ఎలక్షన్ కమిటీ జారీ చేసింది. ఈనెల 28న రాజ్యసభలో ఎలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు జరగగా, బుధవారం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా లక్ష్మణ్‌ను ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ అవకాశం కల్పించిన ప్రధాని మోదీకి, జెపి నడ్డా, బిఎల్ సంతోష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మే 1, 2023 నుంచి ఏప్రిల్ 30 2024 వరకు ఒక సంవత్సరం పాటు పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో సభ్యునిగా ఎంపి లక్ష్మణ్ కొనసాగనున్నారు.

## లోకసభ స్పీకర్ ఓంబిర్లాను కలిసిన వందేమాతరం జాతీయ అధ్యక్షుడు పెరిక సురేష్

**హైదరాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** లోకసభ స్పీకర్ ఓం బిర్లాను నమో వందే గోమాతరం జాతీయ అధ్యక్షులు పెరిక సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం పెరిక సురేష్ ఆధ్వర్యంలో బృందం పార్లమెంటు హాలులో లోక సభ స్పీకర్‌ను కలిసి, ఆయనను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా డిపిమట్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం అతిథి గృహాల నిర్మాణం కోసం పెరిక సురేష్ ఆధ్వర్యంలో ఉడిపిమట్ చేపడుతున్న భవనాల నిర్మాణం కోసం చేపట్టే భూమి పూజ కార్యక్రమానికి హాజరు కావాలని స్పీకర్‌ను కోరారు. కాగా పెరిక సురేష్, ప్రతినిధి బృందం అభ్యర్థన మేరకు స్పీకర్ సానుకూలంగా స్పందించారు.



ఉమేష్ చంద్ర విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన తండ్రితో కలిసి విగ్రహం వద్ద నివాళులు అర్పించిన డిజిపి అంజనీ కుమార్

## దివంగత ఐపిఎస్ అధికారి ఉమేష్ చంద్రకు డిజిపి నివాళి

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** దివంగత ఐపిఎస్ అధికారి ఉమేష్ చంద్ర జయంతి సందర్భంగా డిజిపి అంజనీ కుమార్ ఎస్ఆర్ నగర్ చౌరస్తా లోని ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉమేష్ చంద్ర తండ్రితో డిజిపి మాట్లాడారు. ఉమేష్ చంద్రతో తనకు వున్న అనుబంధాన్ని డిజిపి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఉమేష్ చంద్ర తాను ఒకేసారి వరంగల్ జిల్లాలో తమ కెరీర్‌ను ప్రారంభించామని డిజిపి గుర్తు చేసుకున్నారు. పోలీసు శాఖలో అత్యుత్తమ గొప్ప అధికారుల్లో ఉమేష్ చంద్ర ఒకరని ఆయన కొనియాడారు.

## 'ఒబిసి'ని ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్న బిజెపి

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** ఓటు బ్యాంకు రాజకీయాలకు బిజెపి ఓబిసి అంశాన్ని వాడుకుంటుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ధ్వజమెత్తారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీపై బిజెపి నాయకులు నడ్డా, బండి సంజయ్ కొత్త ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు. రాహుల్‌గాంధీ ఓబిసిలను కించ పరుస్తూ మాట్లాడారని రాహుగాంధీ ఓబిసిలకు క్షమాపణ చెప్పాలని కొత్తవాదన వినిపిస్తున్నారు.ఎందుకు క్షమాపణలు చెప్పాలి? ఆదానీపై పార్లమెంటులో ప్రశ్నించినందుకా? ఆదానీ విషయంపై ప్రజల దృష్టిమరల్చడానికి ఓబిసి అంశాన్ని తెరమీదకు తెచ్చారన్నారు. ఏప్రిల్ 1వ తేదీన అన్ని పార్టీలతో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. రాహుల్‌గాంధీ ఓబిసిలను ఎక్కడ కించ పరిచారు అనే విషయంపై చర్చిద్దాం అన్నారు. ఓబిసిలకు గత ప్రభుత్వాలు ఏం చేశాయి, ఇప్పుడు తొమ్మిది సంవత్సరాలుగా ఉన్న బిజెపి ప్రభుత్వం ఏం చేసిందన్నారు. ఆదానీ గురించి మాట్లాడితే ఓబిసి అంశాన్ని తెరమీదకు తెచ్చిన ప్రజల దృష్టి మరల్చడానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలతో సహా ఓబిసి విద్యార్థులు, మేధావులు పాల్గొన్నారు. సిఇసికి ఉన్న ఆలోచన పార్లమెంటులో స్పీకర్‌కు లేదని తెలిపోయిందని, స్పీకర్ బిజెపి పార్టీకి తొత్తుగా పనిచేస్తుండన్నారు.

## ముగిసిన ఇంటర్ వార్షిక పరీక్షలు

### రేపటి నుంచి మొదటి విడత మూల్యాంకనం ప్రారంభం

### చివరి పరీక్షలో 4 మాల్ ప్రాక్టీస్ కేసులు

### 96.5 శాతం మంది విద్యార్థులు హాజరు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారంతో ముగిశాయి. మంగళవారంతో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ముగిసిన విషయం తెలిసిందే. ఇంటర్మీడియట్ ప్రధాన పరీక్షలు ముగిసినప్పటికీ ఏప్రిల్ 4 వరకు ఇంటిగ్రేటెడ్ పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్మీడియట్ విద్యార్థుల జవాబు పత్రాల మొదటి స్పెల్ మూల్యాంకనం రేపటి(శుక్రవారం) నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా 14 కేంద్రాల్లో మూల్యాంకనంను కొనసాగించనున్నారు. అయితే ఇప్పటికే ఈ నెల 24 నుంచి సంస్కృతంకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభించారు. రేపటి(మార్చి 31) నుంచి మొదటి స్పెల్ మూల్యాంకనం ప్రారంభం కానుంది. ఏప్రిల్ 4 నుంచి సెకండ్ స్పెల్, ఏప్రిల్ 6 నుంచి థర్డ్ స్పెల్, ఏప్రిల్ 9 నుంచి 4వ స్పెల్‌ను ప్రారంభించనున్నారు. మొత్తం 4 స్పెల్స్‌లో మూల్యాంకనం కొనసాగనుంది. ఏప్రిల్ 20తో మొత్తం మూల్యాంకనం ప్రక్రియ ముగిసే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

బుధవారం జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 96.5 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ పేపర్-2, కామర్స్ పేపర్-2 పరీక్షలు జరిగాయి. వాటిలో రాష్ట్ర వ్యాప్తంగా 4 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 96.5 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు తెలిపారు. పరీక్షలకు రాష్ట్రంలో 4,17,525 మంది విద్యార్థులు రిజిస్ట్రర్ చేసుకోగా వారిలో 4,02,630 మంది హాజరయ్యారు. నమోదైన 4 కేసుల్లో మంచిర్యాల-2, వికారాబాద్‌లో ఒకటి, మేడ్చల్ ఒకటి మాల్ ప్రాక్టీస్ కేసు నమోదైంది.

# బిసిల ఓట్లతో గెలిచి కులగణన ఎందుకు చేయరు?

● కులగణన చేయకుంటే బిజెపికి ఇవే చివరి ఎన్నికలు ● ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'బిసి జనగణన దీక్ష' ●మద్దతు తెలిపిన కాంగ్రెస్, టిడిపి, బిఆర్ఎస్

**హైదరాబాద్, మార్చి 29,ప్రభాతవార్త:** ఇటువంటిదేశవ్యాప్తంగా అటుఅన్ని రాష్ట్రాల్లో మేము ప్రధానిగా బిసి వర్గానికి చెందిన వ్యక్తినే నియమించామని , బిసిలంతా తమ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని గ్లోబల్ ప్రచారం చేస్తున్న బిజెపి, అపార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నా బిసిలకు చేసిన ఒక్కమంచి పని చేయకుండా బిసివ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని బిసిల కులగణన చేయకుంటే బిజెపికి ఇవే చివరి ఎన్నికలు అవుతాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. ఈమేరకు బుధవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జాతీయ జనగణనలో బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల బిసి సంక్షేమ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో " బిసి జనగణ దీక్ష " ను నిర్వహించారు. దీనికి టిడిపి పార్లమెంట్ సభ్యులు కనకమెడల రవీంద్రకుమార్, టిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ తదితరులు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రాతినిథ్యం ఉన్న రాజకీయ పార్టీల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్, వైఎస్ఆర్‌సిపి టిడిపి తోసహా 25పార్టీలు కులగణనకు మద్దతు తెలిపాయని ఒక్కబిజెపి మాత్రమే బిసికులగణనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. బిఆర్ఎస్ ఎంపి బిబిపాటిల్ మాట్లాడుతూ బిసి కులాలగణ దేశ వ్యాప్తంగా చేపట్టాలని మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తమ ప్రభుత్వం తీర్మానం చేసిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా బిసిలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్ల కాలంలో బిసిలకు ఏం చేయకుండా పొద్దున్న లేస్తే తాను బిసినని ప్రధాన నరేంద్రమోదీ ఎలా చెప్పుకుంటున్నారని ప్రశ్నించారు. టిడిపి ఎంపి కన కమెడల మాట్లాడుతూ బిసికులగణనపై కేంద్ర ప్రభుత్వానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు లేఖవ్రాశారని పార్లమెంట్ లోపల,బయట టిడిపి పోరాడుతుందన్నారు. బిసిల సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తాము గట్టిగా నమ్ముతున్నామని ఆయన అన్నారు. ఈదీక్షలో బిసి నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్, కుమ్మర క్రాంతి కుమార్, తాంటికొండ విక్రంగౌడ్,కనకాల శ్యాం కురుమ, మణిమంజరి తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ ధర్నాలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఎంపి బిబిపాటిల్

## ఢిల్లీ లిక్కర్ స్కాం...కవిత న్యాయ సలహాదారు సోనూ భరత్‌ను

# రెండవ రోజూ విచారించిన ఇడి

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభ కోణం కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి, సిఎం కెసిఆర్ తనయ కవిత పాత్రపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) నిగ్గు తేల్చే పనిలో నిమగ్నమైంది. ఇప్పటికే కవితను మూడుసార్లు విచారించిన ఈడీ ఈ సందర్భంగా గ తంలో ఆమె వాడిన ఫోన్లను జప్తు చేయడం తెలిసిందే. ఈ ఫోన్లలో వున్న సమాచారాన్ని డీ కోడ్ చేసేందుకు మంగళవారం రంగంలో దిగిన ఈడీ అధికారులు బుధ వారం కూడా ఇదే పనిలో బిజీగా వున్నారు. కవిత ఫోన్లను డీకోడ్ చేసే క్రమంలో సాక్షిగా వుండేందుకు ఆమె న్యాయ సలహాదారు సోనూ భరత్‌ను ఈడీ పిలవడం విదితమే. మంగళవారం నాడు సోనూ భరత్‌ను ఐదు గంటల పాటు విచారించిన ఈడీ అధికారులు బుధవారం ఆరు గంటల పాటు విచారించారని సమాచారం. కవిత ఫోన్లలో వున్న సమాచారాన్ని వెలికి తీసేందుకు సోనూ భరత్‌ను సాక్షిగా పిలిచిన సమయంలోనే ఈడీ అధికారులు ఈ కేసులో ఇదివరకే అరెస్టయి తీహార్ జైల్లో వున్న హైదరాబాద్ వాసులు గోరంట్ల బుచ్చిబాబు, అరుణ్ రామచంద్ర పిళ్లైలను కూడా విచారించడం గమనార్హం. ఇందులో బుచ్చిబాబు గతంలో కవిత వద్ద ఆడిటర్‌గా పని చేయగా పిళ్లై అరబిందో డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డి వద్ద ఆడిటర్‌గా వున్నాడు. కాగా శరత్ చంద్రా రెడ్డి కూడా ఈ కేసులో అరెస్టవడం గమనార్హం. ఢిల్లీ లిక్కర్ స్కాంలో సౌత్ గ్రూప్ నుంచి 132 కోట్ల రూపాయలు ఆప్ పార్టీ నేతలకు అందిందని ఈడీ, సిబిఐ ఆరోపించడం తెలిసిందే. ఇదే విషయాలను బుచ్చిబాబు, రామచంద్ర పిళ్లై లు ఈడీ, సిబిఐ విచారణలో అంగీకరించడం గమనార్హం. సౌత్ గ్రూప్‌కు సంబంధించిన అన్ని సమావేశాల్లో కవిత కీలకంగా వ్యవహరించినట్లు వారిద్దరు వెల్లడించారు. ఈ నేపథ్యంలో సౌత్ గ్రూప్‌కు సంబంధించి జరిగిన సమావేశాల సమయంలో కవిత వాడిన ఫోన్ల కోసం ఈడీ ఆరా తీయగా వాటిని ఆమె ధ్వంసం చేసినట్లు తేలింది. అయితే తాను ఎలాంటి ఫోన్లను ధ్వంసం చేయలేదని కవిత చెప్పడంతో పాటు గతంలో తాను వాడిన తొమ్మిది ఫోన్లను ఈడీకి అందజేశారు. ఈ ఫోన్లలో వున్న సమాచారాన్ని వెలికితీసే పనిలో ఈడీ అధికారులు వున్నారు. ఈ నేపథ్యంలోనే కవిత న్యాయ సలహాదారు సోనూ భరత్‌ను సాక్షిగా పిలిచారు. కాగా కవిత ఫోన్లో ఎలాంటి సమాచారం వుందనే విషయం ఇంకా వెలుగు చూడలేదని తెలిసింది. దీనికి సంబంధించి మరో రెండు రోజుల పాటు విచారణ సాగే వీలుందని సమాచారం. దీని త రువాత కవితను మరోదఫా విచారణపు పిలవాలా...? లేదా...? అనే దానిపై ఈడీ అధికారులు నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి.

# సమస్త కళల సమాహారం తెలుగు విశ్వవిద్యాలయం

### రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అయాచితం శ్రీధర్

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 29 ప్రభాతవార్త :** సమస్త కళలల సమాహారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయమని తెలంగాణ రాష్ట్ర గ్రంథా లయ సంస్థ అధ్యక్షుడు అయాచితం శ్రీధర్ అన్నారు. ఈ విశ్వవిద్యాలయంలో విద్య నభ్యసించిన విద్యార్థులు ధన్యజీవులేనని , సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లోనే కాకుండా వైవిధ్యశాస్త్రాలను కూడా ఆదరించి వయోబేధంలేని నిష్ణాతులను వివిధ పురస్కారాల పేరిట సత్కరించడం అభినందనీయమన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో లలితకళలు వికసించిన ప్రదేశం ఎల్లవేళలా సస్యశ్యామలంగా అభివృద్ధిపథంలో దూసుకుపోతుందని, ఆ దిశగా విశ్వవిద్యాలయం నిరంతరం పనిచేస్తుందని గుర్తుచేశారు. విశ్వవిద్యాలయం ప్రతీయేటా తెలుగుభాష, సాహిత్యం, సంస్కృతి, లలితకళారంగాలలోనే కాకుండా విభిన్న శాస్త్రాలలో ప్రతిభావంతులైన ప్రముఖులను పారదర్శకంగా ఎంపికచేసి వివిధ పురస్కారాల పేరుతో 70మందిని సత్కరి స్తున్నట్లు వివరించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో బుధవారం మధ్యాహ్నం జరిగిన ఈ కార్యక్రమానికి ముందుగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ స్వాగతం పలుకగా, విశ్వవిద్యాలయ విస్తరణ సేవావిభాగం ఇన్‌చార్జ్ రింగు రామమూర్తి సమన్వయంలో ముఖ్యఅతిథి అయాచితం శ్రీధర్, టి.కిషన్‌రావు, బి.రమేష్‌లతో కలిసి లలితకళారంగాల్లోపాటు సామాజిక తదితర ప్రక్రియల్లో విశేష సేవలందిస్తున్న23 మందికి పురస్కారాలు అందించారు. బండారు విజయ, పి.వి. సాయిబాబా, డా. శేషులత, రాళ్లపల్లి సుందరరావు, పస్తం కొము రమ్మ, జి.భగీరథ, అన్నవరపు బ్రహ్మయ్య, నాగమణి, మాలెం అంజిలయ్య, ప్రొఫెసర్ భాస్కర్ శివాల్కర్, పేరిణి ప్రకాష్, డా. రుద్రవరం సుధాకర్, డా. గెల్లి నాగేశ్వరరావు, దేవగుప్తపు పేరలింగం, డా. ముదిగంటి సుధాకర్‌రెడ్డి, ప్రొఫెసర్ గజ్జల రామేశ్వరం, ఆకృతి సుధాకర్, శ్యామ్, నారు, డా. ఎ.ఎస్. ఫణీంద్ర, ఎజాజ్ అహ్మద్, ప్రొఫెసర్ ప్రీతి సంయుక్త, వారాల ఆనంద్‌లను ఘనంగా సత్కరించి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిష్టాత్మక కీర్తి పురస్కారం, ప్రశంసా పత్రంతోపాటు 5,116 రూపాయల నగదు ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు.



కీర్తి పురస్కార గ్రహీతలతో అయాచితం శ్రీధర్, తంగెడ కిషన్‌రావు, భట్టురమేష్ తదితర అతిథులు

## శివాజీపై హత్యాయత్నం చేసిన నిందితులను పట్టుకోవాలి

### తెలంగాణ ఆరె సంక్షేమ సంఘం డిమాండ్

**హైదరాబాద్, మార్చి 29,ప్రభాతవార్త:** అరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టిపల్లి శివాజీపై దాడి చేసి హత్యాయత్నం చేసిన నిందితులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలి తెలంగాణ ఆరె సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెకుల రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు మోర్తాల చందర్‌రావు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఆరెకుల అభివృద్ధి కోసం తమ కులాన్ని బిసి జాబితాలో చేర్చాలని అహర్నిషలు కృషి చేస్తున్న తమ అధ్యక్షులు శివాజీని మంగళవారం రాష్ట్ర మాజీ అగ్రోస్ చైర్మన్ కిషన్‌రావు తన కుమారులు అనుచరులతో మాస్కులు పెట్టుకుని వచ్చి విచక్షా రహితంగా దాడి చేసి కాళ్లు, చేతులు లేవకుండా చేశారని ఆరోపించారు. ప్రస్తుతం శివాజీ 35చోట్ల ఫ్యాక్చర్స్‌తో తీవ్రగాయాలై ఒప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. దాడికి పాల్పడ్డ కిషన్‌రావు గతంలో అరెకుల సంక్షమసంఘంలో స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారని అతను ఉద్యోగాలు ,సబ్సిడీ పనిముట్లు ఇప్పిస్తామని పలువురివద్ద డబ్బులు వసూలు చేస్తుండటం, ఆరెకులస్థుల ఆరాధ్య దైవమైన ఛత్రపతి శివాజీని దూషించడంతో సంఘం నుంచి బహిష్కరించినట్లు తెలిపారు. ఇటీవల అతని స్థానంలో స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా ఎస్.దిగంబర్ రావును నియ మించగా దీన్ని జీర్ణించుకోలేని కిషన్‌రావు తన కుమారులు, అనుచరులతో దాడులకు పాల్ప డ్డారని ఆరోపించారు. దాడి విషయమై ఇప్పటికే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. నిందితులన్ని 48గంటల్లో పట్టుకుంటామని పోలీసులు చెప్పారని అప్పటివరకు అరె కులసంక్షేమసంఘం సభ్యులు ఎవరూ ఆందోళన చేయరాదన్నారు. 48గంటల్లోపు పట్టుకోక పోతే అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన,నిరసన కార్యక్రమాలు చేద్దామని పిలుపునిచ్చారు. క్రమ శిక్షణా కమిటీ చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌కు సన్నిహితుడిననే అహంభావంతో తను ఏం చేయలేరని ఉద్దేశ్యంతో కిషన్‌రావు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాడని పార్టీకి నష్ట చేకూర్చేవిధంగా వ్యవహరిస్తున్న ఆయనపైపార్టీపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో స్టీరింగ్ కమిఒటీ చైర్మన్ దిగంబర్‌రావు, రాంబాబు, ఉద్యమ కమిటీ చైరనమన్ సోమిడి అంజన్‌రావు, సింగి శివాజీ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చందర్‌రావు, రాంబాబు తదితరులు

## తెలంగాణ ఖర్చు చేసిన సర్వశిక్ష అభియాన్ నిధుల వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి

### రాజ్యసభలో ఎంపి లక్ష్మణ్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవి సమాధానం

**హైదరాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** తెలంగాణ సర్వశిక్ష అభియాన్ కింద కేంద్రం నిధులను కేటాయించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన యుటిలైజేషన్ సర్టిఫికెట్ సర్వశిక్ష అభియాన్, రాష్ట్ర మాధ్యమిక శిక్ష అభియాన్ అండ్ టీచర్స్ ఎడ్యుకేషన్ పథకాల కింద కేంద్రం నిధులను కేటాయించిన కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి తెలిపారు.రాజ్యసభలో ఎంపి డా. లక్ష్మణ్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. 2018-19లో రూ. 2,28,531.39లక్షలు కాగా రాష్ట్ర వాటా కలుపుకుని తెలంగాణ సర్కార్ రూ.10,00,021.97 ఖర్చు చేసిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. 2019-20లో రూ.2,62,161.85లక్షలు కాగా రాష్ట్ర వాటా కలుపుకుని తెలంగాణ సర్కార్ రూ.1,19,120.96 ఖర్చు చేసిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. 2020-21లో రూ.2,28,554.18లక్షలు కాగా రాష్ట్ర వాటా కలుపుకుని తెలంగాణసర్కార్ రూ.1,20,175.75 ఖర్చు చేసిందని కేంద్రమంత్రి వెల్లడించారు. 2021-22లో రూ.2,14,248.22లక్షలు కాగా రాష్ట్ర వాటా కలుపుకుని తెలంగాణ సర్కార్ రూ.1,34,1936.65 ఖర్చు చేసిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. 2022-23లో రూ.2,40,124.70లక్షలు కాగా రాష్ట్ర వాటా కలుపుకుని రూ.1,19,839.86 ఖర్చుచేసిందని మంత్రి వెల్లడించారు.



విద్యాసరస్వతీ ఆలయంలోని అన్నప్రసాదశాల

## యాదాద్రి, వర్గల్ దేవాలయాలకు ఫుడ్ సేఫ్టీ జాతీయ గుర్తింపు

**వర్గల్, మార్చి 29 ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి దేవాలయం, వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శనైశ్చరాలయంకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలోని ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎఐ) జాతీయ సర్టిఫికెట్ బ్లిస్ ఫుల్ హైజీన్ ఆఫరింగ్ టు గాడ్ గుర్తింపు లభించింది. దేశంలో 70కి పైగా దేవాలయాలు ఈ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా రాష్ట్రంలోని రెండు దేవాలయాలకు ఈ గుర్తింపు లభించింది. కేంద్రం నుండి వచ్చిన ప్రత్యేక ఆడిట్ బృందం కొద్ది రోజుల క్రితం యాదాద్రి, వర్గల్ దేవాలయాలను సందర్శించి నైవేద్యం, అన్న ప్రసాదాల నాణ్యత, వంటగది నిర్వహణ, ఆహారం తయారు చేసే విధానం, ఈ క్రమంలో పాటిస్తున్న శుచి శుభ్రత అంశాలపై పరిశీలించారు. ఆహార భద్రత, నాణ్యత ప్రమానాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించుకున్న కేంద్ర బృందం భోగ్ గుర్తింపుకు రిఫర్ చేసింది. ఈ ధృవపత్రం సాధించేందుకు ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హారీష్‌రావు ఆదేశాలతో తెలంగాణ ఫుడ్ సేఫ్టీ విభాగం కృషి చేసింది. ప్రోగ్రాం ప్రత్యేక నోడల్ అధికారిణిగా అదనపు ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి ఆధ్వర్యంలోని బృందం యాదాద్రి, వర్గల్ దేవాలయాల్లో నైవేద్యం, అన్న ప్రసాదాలు తయారు చేసే క్రమంలో అనుసరించాల్సిన నాణ్యత ప్రమాణాలు, శుభ్రత విషయంలో పాటించాల్సిన పద్దతులపై అవగాహన కల్పించింది. వర్గల్ శ్రీ విద్యా సరస్వతీ క్షేత్రానికి జాతీయ గుర్తింపు వచ్చినందుకు ఆలయ కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

## చందనపల్లి డంపింగ్ యార్డు వద్ద చిరుత కళేబరం

**నల్లగొండ టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లాలో చిరుత మృత దేహం లభించడంతో కలకలం నెలకొంది. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న నల్లగొండ మండలం చందనపల్లి గ్రామంలో చిరుత కళేబరం లభించడంతో గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మున్సిపాలిటీ డంపింగ్ యార్డు పక్కన చెట్ల పొదల్లో చిరుత మృతదేహం కనిపించడంతో స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. వెంటనే అక్కడికి చేరు కున్న అటవీ అధికారులు చిరుత మృతదేహాన్ని స్వాధీనం చేసుకు న్నారు. డంపింగ్ యార్డు సమీపంలో పందులు పెద్ద సంఖ్యలో సంచరిస్తుండడంతో పక్కనే ఉన్న పొలాల వాళ్లు మందు పెట్టడంతో అక్కడ సంచరించే పందులు మందును తినగా ఆపందులను చిరుత తిన్నట్లుగా అధికారులు భావిస్తు న్నారు. చిరుత వారం, పది రోజుల క్రితమే చనిపోయినట్లు అటవీ అధికా రులు అనుమానిస్తున్నారు. కొంత కాలంగా కేశరాజుపల్లి, శేషమ్మ గూడెం, ఎస్టీ కాలనీ, చందనపల్లి గ్రామాల్లో చిరుత సంచరిస్తున్నట్లు అక్కడి ప్రజలు పేర్కొన్నారు. గతంలో ఆనవాళ్లు ఉండగా డంపింగ్ యార్డు పక్కన ఊర పందిని తిని చిరుత చనిపోయినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చిరుత కళేబరం కూడా కుళ్లిపోయి ఉంది.



## జైలు నుంచి విడుదలైన బిజెవైఎం నాయకులు

**హైదరాబాద్ (సైదాబాద్), మార్చి 29 ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి కార్యాలయం ముట్టడి కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైలులో ఉన్న బిజెవైఎం నాయకులకు న్యాయస్థానం బెయిలు మంజూరు చేయడంతో బుధవారం విడుదలయ్యారు. ఈ నెల 14వ తేదీన బేగం బజార్ పోలీసులు వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. బిజెవైఎం నాయకుల విడుదల సందర్భంగా జైలు వద్దకు బిజెపి, బిజెవైఎం నాయకులు భారీ ఎత్తున చేరుకున్నారు. అక్కడ నుంచి బిజెపి రాష్ట్ర కార్యాలయానికి ర్యాలీగా తరలివెళ్లారు. జైలు నుంచి విడుదలైన అనంతరం బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాష్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ కనుసన్నల్లోనే సిట్ ఉందన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజి గురించి సిబిఐ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డి మొదలుకుని మంత్రి కెటిఆర్, సిఎం కెసిఆర్‌ను కూడా విచారించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పేకాటలో మోసానికి పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

### రు.35లక్షల విలువగల ఆధునిక పరికరాలు,నగదు స్వాదీనం

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), మార్చి 29 ప్రభాతవార్త:** ఆధునిక పద్ధతులద్వారా పేకాటను ఆడుతూ సాటిఆటగాళ్లను బురిడీకొట్టిస్తూ లక్షల రూపాయలను దోచుకుంటున్న ఓ ఘరానా పేకాటరాయుడిని సైబరాబాద్ స్పెషల్ టాస్క్ ఫోర్స్,బాచుపల్లి పోలీసులు ఆదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ టి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన మలిపెద్ది అన్వేష్‌కుమార్ ఆలియాస్ బాబీ (35)బాచుపల్లి మండల పరిధిలోని మయూరా ఫర్చ్యూన్ గ్రీన్‌హౌస్‌లోని సిబ్లాక్201లో నివాసముంటూ ఫైనాన్స్ వ్యాపారం చేస్తుంటాడు. బుధవారం తనఫ్లాట్‌కు పేకాట రాయుళ్లతో ఆటనిర్వహిస్తుండగా బాలానగర్ స్పెషల్ ఆపరేషన్ టీమ్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్, బాచుపల్లి పోలీసు బృందం ఒక్కసారిగా దాడీచేశారు. దాడీలో మొత్తం ఒక చైనా మొబాయిల్ ఫోన్, మూడు మైక్రోఫోన్లు, ట్రాన్స్‌మీటర్లను అమర్చిన రూ.లు.500నోట్ల కట్టలను, ఏడు మొబాయిల్ ఫోన్లు, ఒక నగదు లెక్కబెట్టే మిషన్‌న్ను, 12సెట్ల స్పెషల్ స్కానింగ్ కార్డులను, ఆటలకు వినియోగించే 200కాయిన్స్‌కలిసి మొత్తం రూ.35లక్షలవిలువైన సామాగ్రి, నగదును పోలీసులు స్వాదీనం చేసుకున్నారు.విలేకరుల సమావేశంలో స్పెషల్ ఆపరేషన్‌టీమ్ ఆడిషనల్ డిసిపి శోభన్, కూకట్‌పల్లి ఎసిపి చంద్రశేఖర్, బాలానగర్ ఎస్ఒటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్,బాచుపల్లి సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారెడ్డిలు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో తల్లి, కుమార్తె ఆత్మహత్య

## మరొకరు ఆత్మహత్యాయత్నం

**షాబాద్, మార్చి 29, ప్రభాతవార్త :** కుటుంబ కలహాలతో ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందగా మరొకరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో ప్రాణపాయస్థితిలో కొట్టుమిట్టాలాడుతున్నాడు. ఈసంఘటన రంగారెడ్డి జిల్లా షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హైతాబాద్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. షాబాద్ సీఐ గోపగాని గురువయ్య తెలిపిన వివరాల ప్రకారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామానికి చెందిన కుమ్మరి యాదమ్మ(45),మల్లేష్ దంపతులకు ఇద్దరు సంతానం. ఒక కూతురు శిరీష(22), కుమారుడు గురుప్రసాద్. గురుప్రసాద్ కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తండ్రి మల్లేష్ 7ఏళ్ల క్రితం ఇంటినుంచి వెళ్లిపోయాడు. గురుప్రసాద్ చెల్లెలు సుమిత్ర అలియాస్ శిరీష మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన శివకుమార్‌కు 2020 సంవత్సరంలో ఇచ్చి వివాహం జరిపించారు. అప్పటి నుంచి వారి సంసార జీవితం సాఫీగానే కొనసాగింది. గత 10రోజుల క్రితం శివకుమార్ శిరీషల మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్థాపానికి గురైన శివకుమార్ 26వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. శివకుమార్‌ను వికారాబాద్‌లోని చర్చ్ ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తుండగా భార్య శిరీష, గురుప్రసాద్ కలిసి చూసి వచ్చారు. దీంతో మనస్థాపానికి గురైన శిరీష ఇంట్లోనే ఊరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తల్లి యాదమ్మ కూడా ఇంట్లో ఉన్న నీటి సంపులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. గురుప్రసాద్ వారి బాబాయి గ్రామామైన గొల్లపల్లి వెళ్లాడు. బుధవారం తెల్లవారుజామున తల్లి యాదమ్మకు గురుప్రసాద్ ఎన్నిసార్లు ఫోన్ చేసిన తీయలేదు. దీంతో పక్కనే ఉన్న వరుసకు చెల్లెలు అయిన శ్రీలతకు ఫోన్ చేసి ఇంట్లో ఎవరు ఫోన్ ఎత్తడం లేదు ఇంటికి వెళ్లి చూడమని చెప్పాడు. ఆమె వెళ్లి చూడగా ఇంట్లో శిరీష చీరతో ఉరివేసుకుని వెళ్లాడుతుంది. తల్లి యాదమ్మ నీటి సంపులో చనిపోయి ఉంది. మా బావ పురుగుల మందు తాగడానికి, మా చెల్లెలు కారణమని భావించి మా చెల్లెలు మానస్థాపానికి గురై ఉరివేసుకుంది. మా చెల్లెలు కాపురం బాగాలేదని తల్లి యాదమ్మ నీటి సంపులో దూకి ఆత్మహత్య చేసుకుంది. కొడుకు గురుప్రసాద్ ఈ మేరకు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి సీఐ గురువయ్యగౌడ్, ఎస్సై మహేశ్వర్‌రెడ్డి వెళ్లి ఆత్మహత్యకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. ఈ మేరకు కేసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నటు పోలీసులు తెలిపారు.





మృతులు శిరీష, యాదమ్మ (ఫైల్)

# పంటలు నష్టపోయిన వారికి ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు తీసుకోండి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



**హైదరాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన వారికి ఆర్థిక సాయం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కరీంనగర్, సూర్యాపేట, ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం బీఆర్‌కెఆర్ భవన్‌లో సమీక్షించి, ఆ తరువాత మిగతా జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రెవెన్యూ కార్యదర్శి రాహుల్‌బొజ్జా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావులు హాజరు అయ్యారు. దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేస్తామని ఇటీవల ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన మేరకు పంట నష్టాన్ని అంచనా వేసేందుకు ఏఈఓలతో కూడిన బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. విమర్శలకు ఆస్కారంలేకుండా ఫూల్‌ప్రూఫ్ పద్ధతిలో పంట నష్టం అంచనా వేయాలన్నారు. ఈప్రక్రియను పర్యవేక్షించేందుకు జిల్లాకు చెందిన సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించాలన్నారు. అదేవిధంగా పోడు భూముల పురోగతిని కూడా సిఎస్ సమీక్షించారు. పాసుపుస్తకాలు ముద్రించి పంపిణీకి సిద్ధంగా ఉంచినట్లు గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి క్రిస్టినా జొంగ్తూ తెలిపారు.

# మార్క్‌ఫెడ్‌కు రూ.2,100 కోట్ల నష్టం

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** వివిధ పంటల సేకరణకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్‌కు 2,100 కోట్ల నష్టం వాటిల్లింది. ప్రతీ ఏటా మార్క్‌ఫెడ్ మొక్కజొన్న, కంది, పెసర, మినుము, శనగలు, పొద్దుతిరుగుడు, జొన్నలు తదితర వాటిని మద్దతు ధరకు కొనుగోలు చేస్తోంది.అయితే ఈ పంట ఉత్పత్తుల సేకరణలో వస్తున్న నష్టాలను ప్రభుత్వం సర్దుబాటు చేయపోవడంతో తొమ్మిదేళ్లలో ఈ నష్టం వాటిల్లినట్లు మార్క్‌ఫెడ్ అధికారులు చెబుతున్నారు.కాగా రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి మొక్కజొన్నలను కొనుగోలు చేసిన మార్క్‌ఫెడ్ రెండేళ్ల నుండి దాన్ని నిలిపివేసింది. అలాగే 2022-23వానాకాలంలో కంది,జొన్నలు, పెసర, మినుము,శనగలు తదితర పంట ఉత్పత్తులను సేకరణ చేయ లేదు. ప్రస్తుత యాసంగిలో కేంద్రం అనుమతించిన మేరకు 45వేలటన్నుల శనగల సేకరణ చేయాల్సి ఉండగా,ఇందుకు రాష్ట్రంలోని వివిధప్రాంతాల్లో 40 కొనుగోలుకేంద్రాలను మార్క్‌ఫెడ్ ఏర్పాటుచేసి13 వేల టన్నులను మాత్రమే సేకరించింది. నిధుల కొరత, బ్యాంకుల్లో అప్పులు, వాటికి వడ్డీలు పెరిగి పోతుండటంతోమార్క్‌ఫెడ్ పరిస్థితి దయనీయంగా తయారైంది.

## పురుగు మందుల వాడకంపై నియంత్రణ: వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** వ్యవసాయం లో పురుగు మందుల వాడకంపై నియంత్ర ఉండాలని ఆ శాఖ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సదస్సులో మాట్లాడుతూ నాణ్యమైన ఆహారాన్ని అందించడం మనందరి బాధ్యత అన్నారు. హానికరమైన కీటకాలను నియంత్రించేటప్పుడు పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా చూడాలని సూచించారు. ఈ విషయంలో ప్రభుత్వాలతో పాటు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పురుగు మందుల వాడకంపై రైతులకు మరింత అవగాహన కల్పించి, వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. వ్యవసాయంలో రసాయనా వాడకంతో ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయన్నారు. పురుగు మందుల వాడకంలో రైతులు మోసపోకుండా చట్టపరమైన నియంత్రణకు సూచనలు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో విభిన్న పంటల సాగును ప్రోత్సహించాలన్నారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.ఈ సదస్సులో సిఎల్ఐ ఛైర్మన్ డాక్టర్ కేసీ రవి తదతరులు పాల్గొన్నారు.


BAJAJ FINSERV

**బంగారు అభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

ఆదిలాబాద్ (12-04-23): PV97GOL3855692, 3915097, 3830210, 3921388, 3832301, 3990350, 3921064, 3925607, 3838265, 3915492, 3915239, 3972359, 3905022, 3897595, 3980775 ఆర్మూర్ జిఎల్ (12-04-23): PB56GOL3941468, 3958648, 3978567, 3848241, 3941537 భద్రాచలం (12-04-23): PX73GOL3942325, 3945359, 3935159 భోధన్ (12-04-23): P90HGOL3907654, 3950915, 3912836, 3856142, 3942467, 3971658, 3919719, 3905020, 3856936, 3990793, 3933586, 3888891, 3854493, 3831774, 3830446, 3982057, 3927887, 3898538, 3906650, 3881396, 3958451, 3992361, 3943277, 3920876, 3881667, 3877140, 3955898, 3881507 భోంగీర్ (12-04-23): P93HGOL3919534, 3904560 భూపాలపల్లి (12-04-23): PZ34GOL3874918, 3964409 చౌటుప్పల్ (12-04-23): P56MGOL3904834 గద్వాల్ (13-04-23): P4J7GOL3907481, 3991257, 3849019, 3850024 గజ్వేల్ (13-04-23): P99CGOL3839827, 3971692, 3876537, 3912829, 3842140, 3913290, 3914402, 3867328, 3932896, 3933232 హాలియా (13-04-23): P96UGOL3884026 హుస్నాబాద్ (13-04-23): P59MGOL3933408 ఇబ్రహీంపట్నం (13-04-23): P19WGOL3845136, 3868681 జగిత్యాల (13-04 23): PU61GOL3934231, 3863250 జనగాం (13-04-23): PZ29GOL3963878 కాగజ్‌నగర్ (14-04 23): P71MGOL3854770, 3830496 కామరెడ్డి జిఎల్ (14-04-23): P86QGOL3837117, 3857165, 3965724, 3972610, 3921498, 3933038, 3916416, 3992198, 3963965, 3981290, 3941097, 3991168, 3862860, 3927896, 3912916, 3850640, 3980580, 3927122, 3855544, 3875609, 3863703, 3900633, 3990717, 3833597, 3928368, 3928730, 3832908, 3929827, 3870691, 3915142, 3921262, 3884298, 3956599, 3882515, 3906638, 3826865, 3850328 కరీంనగర్ (14-04-23): P565GOL3942626, 3854662, 3904470, 3856867 ఖమ్మం (14-04-23): P546GOL3935807, 3951855, 3900722, 3831551, 3989836, 3990618, 3899021, 3943001, 3941370, 3874727, 3926274, 3831449, 3867691, 3901839, 3934273, 3914179, 3913069, 3933261, 3921371, 3921029, 3929044 ఖమ్మం జిఎల్ (14-04-23): PB54GOL3863887, 3980302, 3980161, 3929194, 3982497, 3992013, 3864028 కోరుట్ల (14-04-23): PV44GOL3830975 కొత్తగూడెం (14-04-23): P7B6GOL3897414, 3849455, 3855616, 3941310, 3990259 మధిర (15-04-23): P6K8GOL3863769 మహబూబ్‌నగర్ (15-04-23): P551GOL3994116 మంచిర్యాల (15-04-23): P544GOL3951731, 3871130, 3919962, 3971712, 3881758 మణుగూరు (15-04-23): P21QGOL3874192, 3951201, 3913336, 3901444, 3836493, 3888805 మెదక్ టిఎల్ (15-04-23): P92HGOL3964852, 3949909, 3992347, 3948972, 3948452 నాగర్‌కర్నూల్ (15-04-23): P21DGOL3943122, 3993226, 3932938, 3943234, 3837545, 3929511, 3831055, 3837331, 3972051, 3884360, 3942649, 3956857 నల్గొండ (15-04-23): P558GOL3921803, 3882478, 3992278 నర్సంపేట (17-04-23): P23DGOL3953804, 3878265, 3990546, 3874120, 3942253 నిర్మల్ (17-04-23): PU60GOL3889180 నిజామాబాద్ (17-04-23): P561GOL3953121, 3905327, 3889303, 3926574, 3981109, 3920419, 3949271, 3889413, 3867343, 3867929, 3920179, 3956262, 3900759, 3956320, 3956400, 3881784 నిజామాబాద్ జిఎల్ (17-04-23): PB94GOL3974875, 3971095, 3897568, 3945444 పెద్దపల్లె (17-04-23): PZ33GOL3956448, 3992935, 3882774, 3951732 రామగుండం (18-04-23): P6W4GOL3876779, 3942819, 3913627, 3942101, 3901777, 3907316 సదాశివపేట్ (18-04-23): P91HGOL3908688, 3956965, 3928209, 3989608, 3963365, 3963666, 3838239 సహద్‌నగర్ (18-04-23): P22DGOL3927746, 3913121, 3914075, 3838522 సంగారెడ్డి (18-04-23): P4D3GOL3974337, 3972914, 3958912, 3960325, 3876703, 3831599, 3832887, 3906153, 3941515, 3868952, 3958703, 3905685, 3966889, 3957732, 3925924 సతుపల్లి (18-04-23): P94HGOL3901391, 3889495, 3855395, 3901000, 3901614, 3902276, 3897395, 3925799, 3901206, 3901494, 3907028, 3839009, 3892174, 3897275, 3990649, 3974253, 3902366, 3964410, 3902605, 3903205, 3982094, 3914908, 3857465, 3868921, 3901116, 3973524, 3889560, 3843259, 3856761, 3900935, 3898784 శంషాబాద్ (18-04-23): PY30GOL3837895, 3833751 సిద్దిపేట్ (19-04-23): PU57GOL3888222, 3889039, 3941231, 3838705, 3831296, 3849332, 3952425 వరంగల్ (20-04-23): P592GOL3883161, 3905601, 3978418, 3992810, 3838499 వరంగల్ జిఎల్ (20-04-23): P04IGOL3856512, 3928455, 3829738 వరంగల్ జిఎల్ రెండు (20-04-23): PB55GOL3938459, 3973739, 3964947, 3897436, 3933786, 3913416 యెల్లందు (20-04-23): P20QGOL3970965, 3881349

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# ఒక శాతం మంది చేతిలో 40 శాతం దేశ సంపద

**అసమానతలు పోవాలంటే.. బీజేపిని గద్దె దింపాలి**

**ప్రతిపక్షాలు లేకుండా చేయాలని మోడీ కుట్ర**

**తెలంగాణలో బీజేపీ ఎదగకుండా ఐక్యంగా తిప్పి కొట్టాలి**

**సీపీఐఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కరత్**

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** ప్రధాని మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) అవలంభిస్తున్న ఆర్థిక విధానాల మూలంగా దేశంలోని ఒక శాతం బడా పారిశ్రామికవేత్తల చేతుల్లో 40 శాతం దేశ సంపద ప్రోగుపడిందని సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కరత్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల్లో ఉన్న ఆర్థిక అసమానతలు పోవాలంటే.. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని మోడీ దేశంలో ప్రతిపక్షాలు లేకుండా చూడాలని అనేక కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఎదగకుండా వామపక్షాలతోపాటు లౌకిక, ప్రజాతంత్ర శక్తులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచారు. మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా మత సామరస్యం, లౌకిక ప్రజాస్వామ్యం, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం సీపీఐఎం అఖిల భారత కమిటీ ప్రచార కార్యక్రమానికి పిలుపులో భాగంగా బీజేపీ విధానాలను ఎండగడుతూ సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17 నుంచి జన చైతన్య యాత్ర పేరుతో బస్సు యాత్రలను ప్రారంభించింది. ఈ నెల 17న వరంగల్ నుంచి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ నాయకత్వంలో మొదటి బస్సు యాత్ర ప్రారంభం కాగా.. రెండవ బస్సు యాత్రం ఈ నెల 23న ఆదిలాబాద్‌లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య నాయకత్వంలో.. మూడవ బస్సు యాత్ర ఈ నెల 24న నిజామాబాద్ నుంచి రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ నాయకత్వంలో ప్రారంభమైంది. ఈ మూడు బస్సు యాత్రలు కూడా బుధవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకోనున్నాయి. బస్సు యాత్రల ముగింపు సందర్భంగా సీపీఎం ఇందిరాపార్క్ దగ్గర భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసింది. బస్సు యాత్రలో పాల్గొన్న నాయకులతోపాటు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు. సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అధ్యక్షత వహించగా.. బస్సు యాత్రలకు నాయకత్వం వహించిన ఎస్ వీరయ్య, జాన్‌వెస్లీ, పోతినేని సుదర్శన్‌తోపాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, టి సాగర్, డీజీ నరసింహారావు, టి జ్యోతి, చుక్కా రాములు, పాలడుగు భాస్కర్, లెల్లెల బాలకృష్ణ, పి ఆశయ్య, ధర్మా నాయక్, కోట రమేష్, విజయ్, సోమన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ కరత్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత హిందుత్వ పేరుతో మతతత్వాన్ని రెచ్చగొడుతూ, కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు. అధికారంలో ఉన్న 9 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు ధారదత్తం చేసిందని మండిపడ్డారు. గతంలో టాటా, బిర్లా ప్రభుత్వాలనే వారని.. కానీ ఇప్పుడు అదానీ, అంబానీ ప్రభుత్వంగా మారిందన్నారు. గుజరాత్‌కు చెందిన కార్పొరేట్ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ ఆస్థి 2014లో రూ. 50వేల కోట్లుగా ఉంటే.. అదికాస్త 8 ఏళ్లల్లో రూ. 10.30 లక్షల కోట్లకు చేరిందన్నారు. కేంద్రంలో ఉన్న ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాల మూలంగా అదానీ ఆస్తులు పెరిగిపోయి 2014లో ప్రపంచ కుబేరుల్లో 609వ స్థానంలో ఉన్న అదానీ కాస్త 2022 నాటికి ప్రపంచ కుబేరుల్లో ఏకంగా 2వ స్థానానికి ఎగబాకారని చెప్పారు. అదానీ అక్రమ ఆస్తుల వ్యవహారంపై పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతుంటే.. అవసరం అయితే పార్లమెంటు సమావేశాలను రద్దు చేస్తాము కానీ.. అదానీ గురించి చర్చించే ప్రసక్తే లేదన్నట్లుగా మోడీ, బీజేపీ వ్యవహరిస్తోందన్నారు. మోడీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేయడం లేదని కేవలం బడా పారిశ్రామిక వేత్తల కోసమే పనిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే సంక్షేమ నిధుల నుంచి 33 శాతం నిధులకు కోత విధించిందని ప్రకాష్ కరత్ మండిపడ్డారు. ఉపాధి హామీకి కేటాయించాల్సిన నిధుల్లో కోత విధించి పేదలపై రెట్టింపు భారం వేసిందన్నారు. దేశంలో ప్రతిపక్షాలు లేకుండా చేయాలని మోడీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తోందన్నారు. బీజేపీ విధానాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీల నేతలపై ఈడీ, సీబీఐ సంస్థలతో దాడులు చేయిస్తూ.. వారిని భయభ్రాంతులకు గురిచేస్తుందని ప్రకాష్ కరత్ మండిపడ్డారు. బీహార్‌లో లాలూ ప్రసాద్ యాదవ్, ఢిల్లీలో ఆప్ నేత మనీష్ సిసోడియా, మహారాష్ట్రలోని ప్రతిపక్ష నేతలపై, తెలంగాణలోని బీఆర్ఎస్ మహిళా నేత కల్వకుంట్ల కవితపై ఈడీ పేరుతో దాడులు చేశారని గుర్తు చేశారు. బీజేపీలో ఒక్క అవినీతి నాయకుడు కూడా లేరని చెబుతున్నారని అన్నారు. అవినీతికి పాల్పడిన నేతలు బీజేపీలో చేరితే.. వారు వాషింగ్‌మిషన్‌లో వేసి తీసినట్టుగా క్లీన్ అవుతున్నారని అన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో కూడా పాగా వేయడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. వామపక్షాలతోపాటు.. లౌకిక, ప్రజాతంత్ర శక్తులు ఐక్యంగా పోరాడి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పెరగకుండా నిరోధించాలని ప్రకాష్ కరత్ పిలుపునిచ్చారు. బీజేపీ విధానాలను ప్రజలకు తెలియజేసేలా సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ చేపట్టిన జన చైతన్య యాత్రలను సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించారని అందుకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పెరగకుండా నిరోధించేలా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

# లీకేజి బాధ్యులపై ఏవీ చర్యలు?

## ఒయులో జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు


సమావేశంలో మాట్లాడుతున్న ప్రా.కోదండరాం

**హైదరాబాద్( తార్నాక) మార్చి 29 ప్రభాతవార్త:** టీఎస్‌పీఎస్సీ పరీక్షల లీకేజీలో నేటికి భాధ్యులపై చర్యలను ఎందుకు తీసుకోవడంలేదని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. టీఎస్‌జేఏసీ అధ్యక్షులు బట్టు శ్రీహరి నాయక్ అధ్యక్షతన టీఎస్‌పీఎస్సీ లీకేజీ... తెలంగాణ విధ్యార్థి నిరుద్యోగుల భవిష్యత్ అనే అంశంపై బుధ వారం ఉస్మానియా యూనివర్సిటీ మేయిన్ లైబ్రరీలో టిఎస్‌జేఏసీ, ఒ.యూ జేఏసీ ఆద్వర్యంలో అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ అధ్యక్షులు ప్రొ.కొదండరాం, మాజీ ఎమ్మెల్యే మర్రి శశీధర్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, బెల్లయ్య నాయక్ తోపాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎస్‌పీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుల ఆశయాలను నెరవేర్చేందుకే ఒ.యూకు రావడం జరిగిందన్నారు. దుర్మార్గులు వక్రబుద్ధివ కలవారే విద్యార్థులను రోడ్ల మీదకు తీసుకొచ్చి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. టీఎస్‌పీఎస్సీ లీకేజీకి భాధ్యుడైనన చైర్మన్ జనార్ధన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ప్రొ.కోదండరాం మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో ఉద్యోగాలను అమ్ముకుంటున్నారని, దొరికితే లీకేజీ అంటున్నారని మండి పడ్డారు. లిక్కర్ స్కాం ఇరుక్కున్న తన కూతురు సమస్యను పరిష్కరించడంపై ఉన్న శ్రద్ద నిరుద్యోగులపై లేదన్నారు. లీకేజీపై సీబీఐ ఎంక్వేరీ జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం టిఎస్‌జేఏసీ చైర్మన్ డా. బట్టు శ్రీహరి మాట్లాడుతూ లీకేజీపై సిబిఐ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చైర్మన్, కార్యదర్శి, సభ్యులను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు,టిఎస్‌జేఏసీ ఉపాధ్యక్షులు తప్పెట్ల ప్రవీన్‌కుమార్, టిఎస్‌జేఏసీ అధ్యక్షులు తూమ్ నవీన్ యాదవ్, శివరాత్రి ప్రశాంత్, గడ్డం శ్రీనివాస్, పుదారి హరీష్ గౌడ్, టిఎస్‌జేఏసీ ఉపాధ్యక్షులు, కడారి సురేష్, తాడెం రాజేష్, నరేందర్ నాయక్, డాన్ శ్రీనివాస్, విప్లవ్ శ్రీనివాస్, గరికంటి నాగులు, ఆకుల శిరీష్, జనగాం బిజయ్, ఆర్ వంశి నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మూడు విడతల్లో రద్దు చేసిన ఎఇఇ పరీక్షల నిర్వహణ

### మే 8న ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, 9న అగ్రికల్చర్, మెకానికల్ పరీక్షలు, మే 21న సివిల్ ఏఈఈ పరీక్ష. రద్దు చేసిన పరీక్షల తేదీలు ప్రకటించిన టీఎస్‌పీఎస్‌సి

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** ప్రశ్నాపత్రాలు బయటికి వచ్చిన కారణంతో రద్దుయిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఏఈఈ) నియామక పరీక్షలను తిరిగి నిర్వహించడం కోసం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) తేదిలను ప్రకటించింది. అయితే గతంలో నిర్వహించినట్టుగా కాకుండా ఈసారి రెండు పరీక్షలను కంప్యూటర్ బేస్డ్‌గా నిర్వహించాలని సివిల్ ఏఈఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన తేదిలను కమిషన్ బుధవారం విడుదల చేసింది. మే 8న ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ పరీక్షను మే 9న అగ్రికల్చర్, మెకానికల్ ఏఈఈ పరీక్షను ఆన్‌లైన్‌లో(కంప్యూటర్ బేస్డ్) నిర్వహించనున్నట్టు ప్రకటించింది. అలాగే మే 21న సివిల్ ఏఈఈ పరీక్షను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనుంది. ఏఈఈ పోస్టుల భర్తీ కోసం గత ఏడాది సెప్టెంబర్ 3న నోటిఫికేషన్ నంబర్ 12-2022ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన పరీక్షలను ఈ ఏడాది జనవరి 22న నిర్వహించిన విషయం తెలిసిందే. జనవరి 22న నిర్వహించిన ఏఈఈ పరీక్ష ప్రశ్నాపత్రం లీకయిన నేపథ్యంలో పరీక్షను కమిషన్ రద్దు చేస్తూ నిర్ణయించిన నేపథ్యంలో తిరిగి నిర్వహించడం కోసం బుధవారం కమిషన్ తేదిలను ప్రకటించింది.

# మహారాష్ట్రలో బిఆర్ఎస్ ప్రభంజనం ఖాయం

≫ ఎమ్మెల్యే కైలాస్ పాటిల్, వీరు ఎమ్మెల్యేగా రెండు సార్లు ప్రజాసేవ చేశారు. వీరి తాతగారు దిగంబర్‌రావు వాడికర్ కూడా మాజీ ఎమ్మెల్యేనే. వీరి చిన్నాయన బాపుసాహెబ్ పాటిల్ ఎమ్మెల్యేగా రెండుసార్లు పోటీ చేశారు. పాటిల్ మేనేత్త ఔరంగాబాద్ మాజీ జిల్లా పరిషత్ ప్రెసిడెంట్‌గా గతంలో పనిచేశారు. వీరి కుటుంబం అంతా రాజకీయ నేపథ్యం కలిగినది కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వానికి మహారాష్ట్ర జయ జయ ధ్వానాలు పలుకుతున్నదని బిఆర్ఎస్ వర్గాలు పేర్కొన్నారు. రాష్ట్రంగా ఏర్పడక ముందు తాగునీరు లేక,సాగునీరు లేక,వ్యవసాయానికి ఆదరణ లేక తెలంగాణ ఎట్లుండెనో ఇప్పుడు మహారాష్ట్ర జిల్లాల్లో పరిస్థితులు కూడా అట్లనే ఉన్నాయని బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేర్కొన్నారు.' మా నీళ్లు, మా వనరులు, మా నిధులు మాకే' అనేది నాటి తెలంగాణ నినాదం నేడు దేశ ప్రజల కోసం మారుమోతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సారథిగా తనకు ఎట్లయితే తెలంగాణ ప్రజల్లోంచి మద్దతు పెల్లుబికిందో అదే తరహా స్పందన మహారాష్ట్ర ప్రజల నుంచి కనిపిస్తుండటం గమనార్హం. తమ కష్టాలను తీర్చే కన్నీళ్లను తూడ్చే నాయకుడు సిఎం కెసిఆర్ మాత్రమేనని విశ్వాసాన్ని మహారాష్ట్ర ప్రజలు ప్రకటిస్తున్నారు. తమ భవిష్యత్తు నాయకత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు సిఎం కెసిఆర్‌లో మహారాష్ట్ర ప్రజలు చూసుకుంటున్నారు. సకల సంపదలు కలిగిన దేశంలో దరిద్రమెందుకు ఉన్నదని సిఎం కెసిఆర్ లేవనెత్తుతున్న ప్రశ్నకు కేంద్ర పాలకుల వద్ద సమాధానం లేదు. ఈ దేశంలోని సహజ వనరులను సంపదను ప్రజల కోసం సరిగ్గా వినియోగించుకోలేదని అసమర్థత గత 75 ఏండ్లుగా దేశాన్నేలుతున్న పాలకులదనే విషయాన్ని ప్రజలకర్థమయ్యే భాషలో సిఎం కెసిఆర్ వివరిస్తున్నప్పుడు వస్తున్న స్పందన అమోఘం అని పార్టీ వర్గాలు తెలిపాయి. సభలోంచి వినిపిస్తున్న కేరింతలు జయ జయ ధ్వానాలు నాటి తెలంగాణ ఉద్యమాన్ని తలపిస్తున్నాయనడంలో సందేహం లేదన్నారు. తెలంగాణ ప్రగతి పథంలో నడిపిస్తూ.... దేశంలో అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ స్థాపనకు నడుం కట్టి, సిఎం కెసిఆర్ ప్రారంభించిన మహా ఉద్యమ పోరాటానికి వూహించని రీతిలో మహారాష్ట్ర నరపజలు స్వాగతిస్తున్నారు. మొదటిసారి నాందేడ్ సభకు ధీటుగా మూడు రోజుల క్రితం కాందార్ లోహాంలో జరిగిన రెండవ సభ విజయవంతం కావడమే అందుకు నిదర్శనమని తెలిపారు. కెసిఆర్ ప్రభంజనం సెగ తగలుతున్న నేపథ్యంలో జాతీయ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. రాజకీయ విశ్లేషకులు,మీడియా దృష్టి ఇప్పుడు బిఆర్ఎస్ వైపు మళ్లిందనడంలో సందేహం లేదని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# రైతుబంధు లాంటి పథకాలు దేశ రైతాంగానికి అవసరం

## నాందేడ్‌లో కెసిఆర్ సభ తర్వాత రైతుల్లో ఆత్మహత్యలు తగ్గాయి

## సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన షెట్కారీ సంఘటన్ నేత సుధాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి29:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ముఖ్యం గా రైతుబంధు తదితర రైతు సంక్షేమ పథకాలు నష్టాల్లో,కష్టాల్లో కూరుకుపోయిన దేశ రైతాంగానికి అత్యవసరమైనవని షెట్కారీ సంఘటన్ యువ కూటమి మహారాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ సుధాకర్‌రావు బిందు స్పష్టం చేశారు. ఈ మేరకు బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు బుధవారంనాడు లేఖ రాశారు. మహారాష్ట్ర షెట్కారీ సంఘటన్ తదితర జాతీయ రైతు సంఘాల నేతలు కూడా సంతకాలు చేశారు. సిఎం కెసిఆర్‌కు రాసిన లేఖలోని ప్రధాన అంశాలు: భారత దేశ రైతాంగం నిస్సహాయ స్థితిలో ఉందని వారు ఓడిపోయారని ప్రఖ్యాత వ్యవసాయ ఆర్థిక వేత్త, రైతు నాయకుడు శరద్ జోషి తన చివరి రోజుల్లో అనే వారని తెలిపారు. అమెరికా,యూరోపియన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయ పునరుజ్జీవన ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం ఆ దేశాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. ఇప్పుడు భారతదేశంలోని రైతుల పునరుజ్జీవనానికి సమగ్ర ప్రణాళికను రూపొందించాల్సి ఉందని, తన మార్షల్ ప్లాన్‌ను అమలు చేయడం చర్యలు తీసుకోవాలని కోరుతూ 2014లో అప్పటి మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో శరద్ జోషి చర్చించారని, కానీ ఫలితం లేకపోయిందన్నారు. కొద్దిరోజుల క్రితం నుంచి మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లోని పలు గ్రామాలను తెలంగాణలో కలపాలని డిమాండ్ వినిపిస్తోందని తెలిపారు. రైతుబంధు వల్ల తెలంగాణలో రైతుల ఆర్థిక పరిస్థితిలో మార్పు వచ్చిందని, రైతుల ఆత్మహత్యలు తగ్గు ముఖం పడుతున్నాయని,ఇది పెద్ద విజయమని తెలిపారు.

దేశం నలుమూలల నుంచి రైతులు మీ పథకాల నుంచి ప్రయోజనం పొందాలి, మహారాష్ట్రలో మీ రాకకు సంబంధించిన ఉనికి అక్కడి రైతులను ఉత్తేజ పరుస్తున్నది తెలిపారు. నాందేడ్‌లో బిఆర్ఎస్ (కెసిఆర్) సభ తర్వాత నాందేడ్ జిల్లాలో రైతుల ఆత్మహత్యలు తగ్గాయని, ఇది వాస్తవమన్నారు. మహారాష్ట్ర రైతు బాంధవుడు శరద్ జోషి మరణించిన తర్వాత రైతు ఉద్యమంలో పనిచేస్తున్న రైతునేతలంతా మీతో కలిసి పనిచేయాలని భావిస్తున్నామన్నారు. ఈ రోజు మహారాష్ట్రలోని ప్రతి ఇంట్లో కెసిఆర్ గురించే చర్చ జరుగుతోందని, మాకు కొంత సమయాన్ని కేటాయించాలని ఆయన సిఎం కెసిఆర్‌ను కోరారు.

# మహిళా జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

### ఏప్రిల్ 9వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశిబిరాలు

### కాంప్రహెన్సివ్ హెల్త్ చెకప్‌లో భాగంగా 36 పరీక్షలు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** మహిళ జర్నలిస్టులకు సంపూర్ణ ఆరోగ్య అందించాలనే సంకల్పంతో ప్రభుత్వ ఆరోగ్య శిబిరాలు ప్రారంభించింది. బుధవారం సమాచార కమిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రారంభించారు. సమాచార కమిషనర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, వైద్య, ఆరోగ్య కార్యదర్శి రిజ్వీ, ఆరోగ్యశాఖ కమిషనర్ శ్వేతామహంతి, సమాచార శాఖ డైరక్టర్ రాజమౌళిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సంపూర్ణ ఆరోగ్యం అందించాలని సంకల్పించారని, అందులో భాగంగా మహిళా జర్నలిస్టులకు కూడా ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ మహిళా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంత్రి కెటిఆర్ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా జర్నలిస్టులకి భారీ స్థాయిలో వైద్య పరీక్షలను నిర్వహించాలని ఆదేశించారని, మంత్రి ఆదేశాల మేరకు ఈ శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఉచిత ఆరోగ్యపరీక్షల ఫలితంగా మహిళా జర్నలిస్టులకు ఆర్థిక భారం లేకుండా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని మహిళా జర్నలిస్టులు వినియోగించుకోవాలని సిఎస్ సూచించారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**జిల్లా పంచాయత్‌రాజ్ ఇంజనీర్ కార్యాలయం, పెద్దపల్లి**

**టెండర్ ప్రకటన నెం.T1/15/DPRE/PDPL//2022-23,** **తేది: 27.03.2023**

పనుల సంఖ్య (14) మొత్తం అంచనా ధర రూ.140.00 లక్షలు, పని పేర్లు: 1) పాలకుర్తి (మం) వద్ద మార్కెట్ కమిటీ భవన నిర్మాణం (01 నం.) పనులు. అంచనా ధర 10.00 లక్షలు, 2) ధర్మారం (మం)లో సిసి రోడ్ పనుల నిర్మాణం (13 నం.) అంచనా ధర: రూ.130.00 లక్షలు పెద్దపల్లి జిల్లా పనులు. టెండర్ షెడ్యూల్ చివరి తేది: 03.04.2022. టెండర్ షెడ్యూల్ జారీ తేది: 04.04.2023. టెండర్‌ల స్వీకరణకు చివరి తేది: 06.04.2023 మ.3.00 గం. వరకు. టెండర్లు తెరుచుట: 06.04.2023 మ.3.30 గం.

సం/- జిల్లా పంచాయత్‌రాజ్ ఇంజనీర్, పెద్దపల్లి

**DIPR.No.4000-DP/CL/Advt/1/2022-23, తేది: 29.03.2023**

**తెలంగాణ ప్రభుత్వం**
**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ ఇంట్రా డివిజన్ కార్యాలయం, నిర్మల్**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్**

క్ర.సం.1. టెండరు ప్రకటన నెం.,తేదీ: T2/Tenders/03/2022-23, తేదీ: 28.03.2023. పనిపేరు: నిర్మల్ జిల్లా సోన్ మండలం కుచన్‌పల్లి నివాస స్థలంలో 2 BHK కాలనీకి త్రాగునీటి సౌకర్యాం ఏర్పాటు. అంచనా ధర (రూ.లక్షలలో): 9.00. ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్‌లో టెండరు డాక్యుమెంట్ల లభ్యత: 31.03.2023 నుండి 06.04.2023 మ.3.00గం.వరకు. టెండర్ల స్వీకరణ: 06.04.2023 మ.3.00గం.వద్ద. టెండర్లు తెరచుట: 06.04.2023 సా.4.00గం.వద్ద.

**DIPR.No.3977-DP/CL/Advt/1/2022-23 తేదీ: 29.03.2023** సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

SBI
క్యాష్ మేనేజ్ మెంట్ ప్రొడక్ట్ ఆపరేషన్స్ సెంటర్ సర్వే నం. 26, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (ప్రధాన ద్వారము) ఎదురుగా, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500019

**ప్రతిపాదన కొరకు అభ్యర్థన**

భారతీయ స్టేట్ బ్యాంక్, సీ ఎం పి ఓ సి, హైదరాబాదు క్యాష్ పికప్, మెర్జర్, వాల్టింగ్ మరియు క్యాష్ బరియల్ సౌకర్యాలు నిర్వర్తించే సమర్ధవంతమైన క్యాష్ పికప్ ఏజెన్సీల కోసం ప్రతిపాదన (**RFP SBI/CMPRFP/2022&23/01**) జారీ చేసింది. ఈ **RFP** గురించి పూర్తి వివరముల కోసం బ్యాంక్ వెబ్సైట్ https://bank.sbi/ లో ప్రొక్యూర్మెంట్ న్యూస్ విభాగమును మరియు https://etender.sbi ను సందర్శించండి. దీనికి సంబంధించిన భవిష్యత్తు ప్రకటనలు ఉంటే, వాటి కోసం, దయచేసి వెబ్సైట్ చూడగలరు.

**ప్రదేశం:** హైదరాబాద్ **సదరు/-**
**తేదీ:** 30.03.2023 **ఉప మహా నిర్వహణాధికారి (ఆపరేషన్స్)**

**శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానము**
గూడెం గ్రామము,దండేపల్లి మండలము,మంచిర్యాల జిల్లా.

Rc.No.SSSD/45/2023. **బహిరంగ వేలము ప్రకటన-2** Date: 29.03.2023.

ఇందుమూలముగా యావన్మందికి మరియు వ్యాపారస్తులకు తెలియచేయునది ఏమనగా! మంచిర్యాల జిల్లా,దండేపల్లి మం॥,గూడెం గ్రామము యందలి శ్రీ సత్యనారాయణస్వామిదేవస్థానము వద్ద ఈ క్రింద తెలిపిన వేలము తేది:12.04.2023 రోజున ఉదయం గం॥11:00లకు దేవాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో,వ్యవస్థాపక కుటుంబ సభ్యులు మరియు హాజరు సభ్యుల సమక్షములో దేవాలయ కార్యనిర్వహణాధికారిచే దేవస్థాన కార్యాలయమునందు బహిరంగవేలము నిర్వహించబడును.

| క్ర.సం. | బహిరంగ వేలము వివరములు | ధరావత్తు సొమ్ము | కాల పరిమితి |
|---|---|---|---|
| 1. | టెంకాయలు అమ్ముకొను హక్కు | రూ॥ 1,00,000/- | తేది:15-06-2023 నుండి తేది:14-06-2024 వరకు |
| 2. | కొబ్బరి ముక్కలు ప్రొగుచేసుకొను హక్కు | రూ॥ 50,000/- | |
| 3. | ధాన్యము ప్రతపూజ సామాగ్రి ప్రొగు చేసుకొను హక్కు | రూ॥ 50,000/- | |
| 4. | కిరాణం మరియు ఆట బొమ్మలు అమ్ముకొను హక్కు | రూ॥ 50,000/- | |
| 5. | వంట చెరకు, పూలు, పండ్లు అమ్ముకొను హక్కు | రూ॥ 30,000/- | |
| 6. | టీ,టిఫిన్స్ అమ్ముకొను హక్కు | రూ॥ 20,000/- | |


కావున ఆసక్తి గల వారు ధరావత్తు చెల్లించి ఆధార్ కార్డు ఇచ్చి బహిరంగ వేలము పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాను. ఇతర వేలము పాట షరతులు వేలము పాటకు ముందు చదివి వినిపించబడును. ఇతర వివరములకు కార్యాలయము నందు సంప్రదించగలరు.

సం/-
కార్యనిర్వహణాధికారి

DIPR.No.13977-PP/CL/Advt/1/2022-23, తేది: 29.03.2023

# 500 మంది ఫైటర్స్‌తో యాక్షన్ ఎపిసోడ్

డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీస్, రోల్స్ చేస్తూ హీరోగా తనదైన వెర్సటాలిటీ తో మెప్పిస్తున్న స్టార్ నందమూరి కళ్యాణ్ రామ్.. ఆయన తాజా చిత్రం డెవిల్... దేవాన్ష్ నామా సమర్పణలో అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై నవీన్‌మేడారం దర్శకత్వంలో అభిషేక్ నామా ఈ పీరియాడిక్ డ్రామాను నిర్మిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ ఫైనల్ స్టేజ్‌కు చేరు కుంది. ప్రస్తు తం క్లైమాక్స్ చిత్రీకరిస్తున్నారు. 500 మందితో ఈ ఫైట్‌ను తెర కెక్కించటం విశేషం.. నిర్మాత అభిషేక్ నామా మాట్లాడుతూ, మా బ్యానర్‌లో ప్రతిష్టా త్మకంగా రూపు దిద్దుకుంటున్న చిత్రమన్నారు. కొత్త సినిమాల ను ప్రేక్షకులకు అందించాలనే తపన ఉన్న మా నందమూరి కళ్యాణ్ రామ్ మరో



డిఫరెంట్ అవతార్‌లో ఆకట్టుకోబోతున్నారని అన్నారు. సినిమా అనుకున్న ప్లానింగ్ ప్రకారం జరుగు తోం దన్నారు. ప్రస్తుతం క్లైమాక్స్‌ను చిత్రీకరిస్తున్నామని తెలిపారు. త్వరలో మరిన్ని అప్‌డేట్స్‌ను అందిస్తామన్నారు.

# 'గేమ్ చేంజర్' ఫస్ట్‌లుక్



గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొం దుతున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ గేమ్ చేంజర్ అనే టైటిల్‌ను ప్రకటించారు. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్ ఈమూవీని నిర్మిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా గేమ్ చేంజర్ టైటిల్ రివీల్ వీడియో, ఫస్ట్‌లుక్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఇందులో ఆయన బైక్‌పై కూర్చుని వెనక్కి తిరిగి చూస్తున్న స్టైలిష్ లుక్‌లో చరణ్ కన్పిస్తు న్నారు. ఈచిత్రంలో కియారా అద్వానీ, అంజలి, సముద్రఖని, ఎస్‌జె సూర్య, శ్రీకాం త్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.

# సంబరాలతో సేవ చేస్తున్న 'నాట్స్'

సరిగ్గా వందేళ్ల క్రితం తెలుగు వారందరూ సగర్వంగా ఇతను మావాడు అని చెప్పుకునే ముగ్గురు తెలుగు సినిమా మహనీయులు జన్మించారు. వారే ఘంటసాల, అల్లు రామలింగయ్య, నందమూరి తారక రామారావు.. వీరి శతజయంతి ఉత్సవాలను మే 26,27,28 తేదీల్లో న్యూజెర్సీలో ఘనంగా నిర్వహించటానికి భారీ ఏర్పాట్లు చేస్తోంది 'నాట్స్' (ఉత్తర అమెరికా తెలుగు సమితి)... ఎంతో ప్రేమతో నిర్వహిస్తున్న ఈ వేడుకల వివరాలను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నాట్స్



ప్రెసిడెంట్ బాపు నూతి, కన్వీనర్ శ్రీధర్ అప్పసాని, డిప్యూటీ కన్వీనర్ రాజ్ అల్లాడ మీడియాతో మాట్లాడారు. ముఖ్యఅతిథులుగా ప్రముఖనిర్మాత అల్లు అరవింద్, జయసుధ, ఆస్కార్ గ్రహీత చంద్రబోస్, సాయికుమార్, ఆలీ, ఆది సాయికుమార్‌లతో పాటు అవసరాల శ్రీనివాస్, దర్శకుడు ఏ.కోదండరామిరెడ్డి, బి.గోపాల్, గోపీచంద్ మలినేని, సిరాశ్రీ, గాయకులు సింహా, దినకర్ పాల్గొన్నారు. నాట్స్ అధ్యక్షుడు బాపు నూతి మాట్లాడుతూ, తెలుగువారికి ఏకష్టం వచ్చినా తమవంతు పరిష్కారం చూపించటమే కాకుండా అక్కడున్న తెలుగువారికి సామాజిక, ఆర్థిక సంక్షేమాన్ని నాట్స్ సమకూరుస్తుం దన్నారు. ఈ ఏడాది సంబరాల్లో భాగంగా తెలుగు పెద్దల శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించ నున్నామన్నారు.తెలుగు పరిశ్రమ నుంచి ప్రముఖులు ఎంతో మంది అమెరికాలోని న్యూజెర్సీకి వచ్చిన పాల్గొననున్నారని తెలిపారు.




# శ్రీరామనవమి సందర్భంగా 'ఆదిపురుష్' ప్రమోషన్స్

ఇండియన్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జంటగా నటించిన సినిమా 'ఆదిపురుష్'.. రామాయణ ఇతిహాసం ఆధారంగా రూపొందిన ఈ మూవీ జూన్ 16న విడుదల కానుంది.. శ్రీరామ నవమి నుంచి దేశ్యాప్తంగా ప్రమోషన్స్ మొదలు కానున్నాయి.. ఈసందర్భంగా దర్శకుడు ఓంరౌత్, నిర్మాత భూషణ్‌కుమార్ మాతా వైష్ణోదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి ఆశీస్సులు అందుకున్నారు.. ఈఏడాది మోస్ట్ అవైటెడ్ మూవీగా నిలిచిన ఆదిపురుష్‌లోప్రభాస్ శ్రీరాముడి



గా, కృతిసనన్ సీతగా, సైఫ్‌ఆలీఖాన్ రావణాసురుడుగా నటించారు.. హనుమంతుడిగా సన్నీ సింగ్ నటించారు. చెడుపై గెలిచిన మంచిని చూపిస్తూ... ఆధునిక కాలానికి అన్వయించి రాబోతున్న ఆదిపురుష్‌తో ప్రభాస్ మరో భారీ హిట్‌కు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇప్పటికే అన్నికార్యక్రమాలు

# డిఫరెంట్ కాన్సెప్ట్‌తో 'మ్యూజిక్ స్కూల్'

షర్మన్ జోషి, శ్రియాశరణ్, షాన్ సుహాసిని మూలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం మ్యూజిక్ స్కూల్.. ఇళయరాజా సంగీతం సారథ్యం వహిస్తున్న మల్టీ లింగ్వల్ మ్యూజికల్ మూవీ మే12న విడుదల కానుంది.. ఈసందర్భంగా తాజాగా హైదరాబాద్‌లో మేకర్స్ మీడియాతో మాట్లాడారు.. ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆయన చేతులమీదుగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. అనంతరం దిల్ రాజు మాట్లాడారు.. సినిమాపై ప్యాషన్ ఎలా ఉంటుందనటానికి ఇది ఉదాహరణగా తెలిపారు. దర్శకుడు పాపారావు సినిమాపై ప్యాషన్‌తో తన జాబ్‌కి రిజైన్ చేసి సినిమా రంగంలోకి రావటం జరిగిందన్నారు. ఇపుడు ఎడ్యుకేషన్‌లో పిల్లలు చాలా ఒత్తిడికి గురవుతున్నారన్నారు.. ఫ్యామిలీస్‌లో



ఉండే సమస్య ఇపుడు పిల్లలపై ఎడ్యుకేషన్ వల్ల ఎంత ప్రెషర్ పడుతుందనేది తెలియజేసేలా ఈ చిత్రం ఉంటుందన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ఐఎఎస్ అధికారి, పాపారావు బియ్యాల ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు తల్లిదండ్రులు, టీచర్స్, సమాజం పిల్లలపై చదువు పేరుతో ఒత్తిడిని పెంచేస్తున్నారని అన్నారు. నిజానికి ఇదొక సీరియస్ పాంట్ అన్నారు. అయితే దీన్ని సంగీత రూపంలో వినోదాత్మకంగా చెప్పటానికి ప్రయత్నిస్తున్నామన్నారు. యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. యామిని ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈచిత్రానికి హిందీ, తెలుగు చిత్రీకరించి తమిళంలో అనువాదం చేసి మే12న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. హిందీలో పివిఆర్, తెలుగులో దిల్‌రాజు ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు.

# రామ్ పోతినేని మూవీ రిలీజ్ డేట్

బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం బోయపాటిరాపో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. ఈచిత్రంలో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తోపాటు యాక్షన్, మాస్ ఎక్కువగా ఉండబోతున్నాయి.. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తు



న్నారు. తాజాగా ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించారు. అక్టోబర్ 20న థియేటర్లలోకి రానుంది. మాస్‌తోపాటు ఫ్యామిలీస్‌ను మెప్పించే సినిమాకి ఇది సరైన తేదీ. అని పేర్కొన్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రామ్ తన చేతితో గంగిరెద్దుని లాగుతూ పోస్టర్‌లో రగ్డ్, మాస్‌గా కన్పించారు. బోయపాటి శ్రీను రామ్‌ను మాస్ క్యారెక్టర్‌లో చూపిస్తున్నారు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం అన్ని సౌత్ భాషల్లో విడుదల కానుంది.

**టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్‌అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం మీటర్.. నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. హీరోయిన్‌గా నటించిన అతుల్య రవి మీడియాతో మాట్లాడారు**



**తెలుగు పరిశ్రమలోకి రావటం ఎలా అన్పిస్తోంది?**

తెలుగు పరిశ్రమలోకి రావాలని బలంగా కోరుకున్నాను. దేవుడి దయ వలన మైత్రీ మూవీస్, క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ లాంటి ప్రముఖ సంస్థలు నిర్మిస్తున్న పక్కా కమర్షియల్ మూవీలో అవకాశం రావటం ఆనందంగా ఉంది. కథ చెప్పినపుడే చాలా నచ్చింది.. అంతకుముందే కిరణ్‌అబ్బవరంతో ఎస్ఆర్ కల్యాణ

## ఫీల్‌గుడ్ లవ్ స్టోరీస్ చేయాలని ఉంది.

మండపం సినిమా చేశాను. చాలా నచ్చింది

**కథలో మీకు నచ్చిన ఎలిమెంట్స్ ఏంటి?**

మీటర్ పక్కా కమర్షియల్ మూవీ. ఇందులో అద్భుతమైన ఎమోషన్స్ కూడ ఉన్నాయి.. ఒక కమర్షియల్ సినిమాలో ఎమోషన్స్ ఉన్నపుడు అందరూ కనెక్ట్ అవుతారు.. పాటలకు కూడ చాలా బాగున్నాయి.. భారీసెట్‌లో ఒక సాంగ్ చేశాం.. ఫాదర్ సెంటిమెంట్ కీలకంగా ఉంటుంది.

**తెలుగు ఎపుడు నేర్చుకున్నారు?**

మీటర్ సినిమా చేస్తున్నపుడే (నవ్వుతూ).. సినిమాలు చూస్తూ, టీంతో మాట్లాడుతున్నపుడు అలా వచ్చే సింది.. ఇంకా చక్కగా నేర్చుకోవాలి.

**మీటర్‌లో మీపాత్రలో ఎలా ఉంటుంది?**

ఇందులో నాపాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. అబ్బాయిలు అంటే ఇష్టం లేని పాత్రలో కన్పిస్తాను.. నా పాత్ర సీరియస్‌గా ఉంటుంది. కానీ అందులో నుంచే కామెడీ జనరేట్ అవుతుంది.. నా పాత్ర ఫస్ట్‌హాఫ్‌లో చాలా కామెడీగా ఉంటుంది.

**ఇది మీకు కొత్త పరిశ్రమ కదా.. దీనికి అలవాటు పడటానికి ఎంత సమయం పట్టింది?**

నాకు అలాంటి ఫీలే లేదండి. .కథ విన్నపుడే చాలా కంఫర్ట్‌బుల్‌గా అన్పించింది.. లుక్ టెస్ట్ అయిన తర్వాత నేరుగా షూటింగ్‌కు వెళ్లాం.. కిరణ్‌గారు కూడ చాలా ఫ్రెండ్లీ .

**ఎలాంటి జోనర్స్ చేయాలని ఉంది?**

ఫీల్‌గుడ్ లవ్ స్టోరీస్ చేయాలని ఉంది.. అలాగే రస్టిక్ సినిమాలు కూడ చేయాలని ఉంది..

**కొత్తగా చేయబోతున్న ప్రాజెక్టులు?**

తమిళలో హరీష్ కళ్యాణ్‌తో డిజల్ సినిమా చేస్తున్నా.. ఇంకొన్ని చర్చల దశలో ఉన్నాయి.

# 'మిస్టర్ బ్రహ్మ' ఏంటి ఈ డ్రామా?

మేఘాంశ్ శ్రీహరి, రియా సచ్‌దేవ ప్రధానపాత్రల్లో నూతన దర్శకుడు జి.భవానీశంకర్ దర్శ కత్వంలో ఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై సంధ్యారాణి, స్వ రూపరాణి నిర్మిస్తున్న చిత్రం మిస్టర్ బ్రహ్మ ఏంటి ఈ డ్రామా?తాజాగా ఈచిత్రం ప్రారంభోత్సవం గ్రాండ్‌గా జరిగింది.. హీరో మంచు మనోజ్ క్లాప్ ఇచ్చారు. చోటా కెనాయుడు కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి దర్శకుడు బాబీ కొల్లి గౌరవ దర్శకత్వం వహించారు.. మంచ మనోజ్, బాబీ కొల్లి, చోటా కెనాయుడు టైటిల్ పోస్టర్ ను విడుదల చేశారు. తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ యూనిట్‌కు శుభా శీస్సులు తెలిపారు ప్రముఖ తారాగణం నటిస్తోంది. హీరో మేఘాంశ్ శ్రీహరి మాట్లాడుతూ, మా నిర్మాతలు చాలా గొప్ప సపోర్ట్ ఇచ్చారన్నారు. నిర్మాతకు మరోసారి ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు భవానీ శంకర్ మాట్లాడూత, ఈ కథను ఎక్కడా రాజీపడకుండా గొప్పగా నిర్మిస్తున్న నిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు. గోపీసుందర్, రియా సచ్‌దేవ, నిర్మాత మాట్లాడారు.



# 'శాకుంతలం' బ్యూటిఫుల్ ఫ్యామిలీ డ్రామా

ప్యాషనేట్ ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'శాకుంతలం'.. పౌరాణిక ప్రేమకథా చిత్రంగా ప్రేక్షకుల ముందకు రాబోతోంది. ఇందులోఎపిక్ లవ్‌స్టోరీ ఉంది. సమంత, దేవ్ మోహన్ జంటగా నటించారు. ఈ విజువల్ వండర్ ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 14న రిలీజ్ కానుంది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా శాకుంతలం నుంచి రూపొందిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్‌రాజు సమర్పణలో గుణ టీంవర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ పాన్‌ఇండియా మూవీని నిర్మిస్తున్నారు.3డి టెక్నాలజీతో విజువల్ వండర్‌గా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల వద్దకు రాబోతోంది.. తాజాగా త్రీడీ ట్రైలర్‌ను విడుదల చేశారు. చిత్ర నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని 3డి టెక్నాలజీలోకి మార్చాలనే ఆలోచన దిల్‌రాజుగారిదే



అన్నారు.. అందుకు ఆయనకు స్పెషల్ థాంక్స్ అన్నారు.. మన మైథాలజీని ఇలా త్రీడీలో సినిమా చేయటం ఇదే తొలిసారి అన్నారు. మన సంస్కృతిని సెలబ్రేట్ చేసుకుంటున్నామని అన్నారు. 3డిలో ఈచిత్రా న్ని చూసి అందరూ ఎంజాయ్ చేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎడిటర్ ప్రవీణ్ పూడి, రైటర్ సాయిమాధవ్ బుర్రా, నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు గుణశేఖర్, తదితరులు మాట్లాడారు.

# నేడే సీతారాముల కళ్యాణం


**ధ్యాత్వా నీలోత్పలశ్యామం రామం రాజీవలోనమ్ !**
**జానకీలక్షణోపేతం జటామకుటమండితమ్ !!**

విష్ణుమూర్తికి గల అనేక రూపాలలో వేంకటేశ్వరునిగా, నృసింహస్వామిగా, సత్యనారాయణ స్వామిగా వివాహహూత్స వం జరుగుతూ ఉంటుంది. కాని శ్రీ సీతారాముల వివాహానికి వచ్చిన ప్రాముఖ్యత మరే ఇతర వైష్ణ కళ్యాణానికి రాలేదు అని చెప్పటం ఏ మాత్రం అతిశయోక్తి కాదు. ఈ వివాహ మహూత్స వాన్ని ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో జరిగే శుభ కార్యక్రమముగా భావిస్తారు. ఈ వేడుక నిర్వహించటానికి ఎన్నో నెలల ముందునుండి సమాయత్తమౌతుంటారు. వాల్మీకి రామాయణంలో ఈ వివాహమహూతంసవాన్ని ఎంతో సుందరంగా వర్ణించటం జరిగింది. కన్యాదాన మహూత్స వ సమయమున దేవతలు, ఋషులు 'బాగు, బాగు' అని ప్రశంసించిరి దేవదుంధుబులు మ్రోగెను. అద్భుతముగా పూలవాన కురిసి, చూచువారి కనువిందు గావించెను. అప్స రసలు నృత్యము గావించిరి. గంధర్వులు కమ్మగా గానము చేసిరి. ఈ సుమంగళ దృశ్యాన్ని ఎంత వర్ణించినా తక్కువగానే కాన్పట్టును. చైత్రశుద్ధ నవమినాడు పున్వరసు నక్షత్రములో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిన్ముహూర్తంలో శ్రీరామచంద్రమూర్తి దశరధుని కుమారునిగా జన్మించినట్లు వాల్మీకి రామాయణం మనకు తెలుపుతున్నది. అందువలన ఈ పుణ్యదినమే మనం అనాదిగా 'శ్రీరామనవమి' పండుగగా జరుపుకుంటున్నాము. శ్రీ సీతారాముల కళ్యాణము జరిగినదీ ఈ రోజే మరియు శ్రీరామచంద్రమూర్తి రావణుని వధించి అయోధ్యకు తిరిగి వచ్చిది కూడా ఈ రోజే. అందువలన ఈ రోజు ప్రతి హిందువుకు ఎనలేని సంతోషదాయకమైనదినం. ఆయన సరస, సౌమ్య, కరుణ భరిత నిర్మలాత్ముడు. సత్యవాక్పరిపాలనా దురంధరుడు. శ్రీరాముని శాసనం. భూమండలం అంతటా వ్యాపించి ఉన్నందున ఆయనను మన సార్వభౌమునిగా అభిషేకిస్తాము. ఆరాధిస్తాము. ఆయన సకల చరాచర జగత్తును పాలిస్తూ సర్వదా ఇల నివసించిన అద్వితీయుడు. నవమి తిథి సూర్యోదయం దాటి ఉన్న రోజున శ్రీరామ నవమిగా జరుపు కుంటూ ఆయనకు సార్వభౌమ పట్టాభిషేకం చేయాలి. ఈ రోజున ప్రతీ హిందువు తప్పనిసరిగా శక్తికొలది సకల పరివార సమేతుడైన శ్రీరామచంద్రమూర్తి పటాన్ని గాని, విగ్రహాన్ని గాని ఉంచి పూజించాలి. శ్రీరామునితో హనుమంతుని పటం ఉంచటం మరచిపోకూడదు. అందంగా పసుపు, కుంకుమలతోనూ, అష్టదళ పాద పద్మాలతోను అంకరించిన పీటపై కొత్త బట్టపై బియ్యము అరంగుళము మందంగా చదరముగా పోసి చదునుగా ఏర్పాటు చేయాలి. పూజామందిరాన్ని శక్తికొలది అలంకరించి శ్రీరామ పూజి వైభవంగా కలనుకింపుగా చేసుకోవటానికి సర్వం సిద్ధం చేసుకోవాలి. పూజామందిర మధ్యలో కలశమునూ, కొబ్బరికాయను అమర్చి, ఎర్రని పట్టుబట్టను కిరీటంలా అమర్చాలి. ఈ కలశం వెండిదైనా, రాగిదైనా, కంచుదైనా వాడవచ్చును. పంచవర్ణములుగాని, చక్కని మామిడాకులుగాని కలశంలో వేయాలి. విష్వక్సే న ఆరాధనగాని, విఘ్నేశ్వర పూజగాని చేసి, కళశపూజ, మండప ఆరాధన చేయాలి. పురుషసూక్త విధానంతోగాని, పౌరాణికంగాగాని పూజ చేయవచ్చును. శ్రీరామ అష్టోత్తర శతకము, శ్రీ సీతా అష్టోత్తర శతకము, అంజనేయ అష్టోత్తర శతకముతో పూజ భక్తి శ్రద్ధలతో చేయాలి. తులసీ దళములతో శ్రీరాముని, మారేడు దళములతో శ్రీసీతాదేవిని, తమపాలకులతో శ్రీ అంజనేయుని అర్చిస్తే కలిగే ఫలితాలు అసంతాలు, అనన్యసామాన్యాలు రంగురంగు పూమాలలతో అలంకరించాలి. శ్రీస్వామివారికి షోడషోపదారాలతో పూజను సుసంపన్నం చేయాలి. రుచికరమైన పానకం, వడపప్పు, చక్కోరపొంగలి, మధురఫలాలు నైవేద్యమివ్వాలి. ఆనంద కర్పూర నీరాజనాన్ని కదు రమ్యంగా సమర్పించాలి. ఈ రోజు చేసే విష్ణు సహస్ర నామపారాయణ ఫలితాన్ని గుణించటం ఎవ్వరి వల్లా కాదు. శక్తి కొలది బంధుమిత్రులతోకూడి శ్రీరామ నామ జపంగాని, రామాయణ పారాయణగాని చేయటం సర్వోత్తమం. సాక్షాత్తు శ్రీమన్మాన రాయణుడు మనుష్యరూపంలో జన్మించి సకల జగత్తుకు మార్గ దర్శకుడైనాడు. అన్ని జీవరాసులలోను ఉత్తమమైనది మనుష్యజన్మ. ఆ జన్మ సార్థకం కావాలంటే అత్యుత్తమమైన జీవన విధానాలు కావాలి. విధాన రూపకల్పనే కాకుండా అవి అనుసరించినప్పుడే సరియైనభావనలు సంతరించుకుంటాయి. మానవ జీవనం ఏ విధంగా ఉండాలో, చేయకూడని కార్యక్రమాలు ఏమిటో విశదపరచిన శ్రీరాముడు లోకారాధ్యుడు. సకల భువనాలకు అధిపతి అయిన శ్రీరాముడు, మనష్యజీవన విలువలకు కట్టుబడిన ఆరద్యమూర్తి శ్రీరాముడు పలికిన పలుకులకు తిరుగులేదు. శ్రీరాముని బాణానికి ఎదురులేదు. శ్రీరాముని హక్కు అసత్యం కాదు, శ్రీరాముని బాణం వెనుతిరగదు. శ్రీరాముడు తన అవతార కాలంలో ఎటువంటి మాయలు ప్రదర్శించలేదు. కాని ఆయన నామము ఎన్నో అద్భుతాలు సృష్టించినది. ప్రాణభయం నుండి కాపాడబడిన సుగ్రీవుడు, సంపాతి మనకు రామాయణంలో కనిపిస్తారు. శ్రీరామ నామ పారాయణంలో జీవితం గడపిన శబరి, శ్రీరామ దర్శనంతో జీవనదియైన శబరిగా మారిపోయింది. ప్రాణత్యాగం చేసుకోబోయిన సీతామాతకు హనుమ నోటివెంట పలికిన శ్రీరామనామము జీవనాన్ని ఇచ్చింది. రామనామమే ఊపిరిగా భావించిన శ్రీహనుమ చేసిన అనన్యసామాన్య సాహసై కార్యాలు మరచరుట ఎవ్వరికీ సాధ్యంకాదు. రామ నామ పారాయణకే తమ జీవితాలు అంకితం చేసిన భక్తరామదాసు త్యాగయ్య, పోతన, తులసీదాసు వంటి మహానుభావులు ఎందరో ఉన్నారు. శ్రీరామ నామములోని మాధుర్యం మరే నామ సంకీర్తనలో మనకు కనబడదు. తనభార్యను అపహరించితప్పుచేసిన రావణబ్రహ్మలోని మంచి గుణాలను స్మరించిన మానవతామూర్తి శ్రీరామ చంద్రమూర్తి. మనందరం భక్తిశ్రద్ధలతో ఈ రామనవమి రోజున శ్రీరామచంద్ర మూర్తి కళ్యాణ్యాన్ని ఆచరించి, పూజిచేసి తరిద్దాం. లోకానికి సుఖశాంతులు కలిగేందుకు మనవంతు కృషి చేద్దాం. శ్రీ సీతారాముల వివాహమ హూత్స వానికి అందరూ తరలి వెడదాం. చూసి తరిద్దాం. జై శ్రీరామ్.

**శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే**
**సహస్రనామ తత్త్యుం రామ నామ వరాననే !!**

అందరికీ శ్రీ శోభకృత్ నామ సంవత్సర శ్రీరామనవమి శుభాకాంక్షలు.
సర్వేజనా సుఖినోభవస్తు.

**- దేవులపల్లి పద్మజ**



## శ్రీ సీతారామ కళ్యాణాక్షతలు

భూభువన-దివ్య కళ్యాణమంటపానికి
పచ్చని మామిడి తోరణాలు రెపరెపలాడగ
పసిడి కాంతులభద్రాది పెండ్లి పీటలపై
జరిగే శ్రీ సీతారామకళ్యాణం విశ్వ కళ్యాణప్రదం !!
నాడు మిధిలలో శివుని విల్లు ఫెల్లున విరుగ
సకల లోకాల సంతసాల హరివిల్లు విరిసె
సీతారాముల కళ్లల్లో కళ్యాణ ప్రభులు
విథిల అయోధ్యలలో సంబరాలు మిన్నుతాకె !!
సీతామ్మ కరకమలాల పద్మరాగాలై రాజిల్లు
ముత్యాల తలంబ్రాలు । శ్రీరాముని నీలదేహ
కాంతికి ఇంద్ర నీలాలై భాసిల్లి జలజలారాలగా
అఖిల లోకాలు తిలకించి పరవశించె !!
దివినుండి ముక్కోటి దేవతలు పూలజల్లును
కళ్యాణమూర్తులైన సీతారాములపై కురిపించ
సప్తమహర్షులు ప్రజలెల్ల సంతసించగ
ధరను, ధర్మస్థాపనకు శ్రీకారం చుట్టుకొన్నది !!
శ్రీ సీతారాముల పెళ్లిముత్యాల తలంబ్రాలు
రామదాసు రామభక్తి కీర్తిన మకరందాలు
తానీషా ప్రభుని సమతాభావసారభాలు
సకల మానవాళిని బ్రోచే శ్రీకర కళ్యాణాక్షతలు !!

**- 'కళ్యాణశ్రీ'జంధ్యాల వేంకటరామశ్రాస్తి**

## వేగంగా వ్యాయామం !

శారీరకంగానే కాదు, మానసికంగానూ ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం తోడ్పడుతుందన్నది తెలిసిందే. అయితే రోజుకి గంట సేపు చేయలేకున్నా ఓ ఆరు నిమిషాల పాటు వేగంగా చేయడంవల్ల మెదడు పనితీరు మెరుగవుతుందట. ఏరోబిక్స్ లేదా సైక్లింగ్ చేసేవాళ్లలో మెదడు పనితీరుకి సంబంధించిన బిడిఎన్ఎఫ్ అనే ప్రొటీన్ శాతం పెరుగుతున్నట్లు గుర్తించారు. దానివల్ల వృద్ధాప్యంలో ఆలోచనాశక్తి తగ్గకుండా ఉంటుందట. అదెలా అన్నది తెలియకున్నా మెదడు కణాలు చురుకుగా ఉంచడానికి ఇది తోడ్పడుతున్నట్లు న్యూజిలాండ్‌కు చెందిన ఒటాగో యూనివర్సిటీ నిపుణులు గుర్తించారు. అంతేకాదు, ఇది జ్ఞాపకశక్తిని పెంచుతందుదనీ వయసుతోపాటు వచ్చే నరాల క్షీణతని తగ్గిస్తుందనీ జంతువుల్లో చేసిన పరిశోధ నల్లో తేలింది. ఇందుకోసం వీళ్ల కొందరిని ఎంపికచేసి ఇరవై గంటలపాటు ఉపవాసం ఉండేలా చేయడంతోపాటు 90 నిమిషాలపాటు తక్కువ వేగంతోనూ, ఆరు నిమిషాలు అధిక వేగంతోనూ సైకిల్‌ను తొక్కించారట. అందులో నెమ్మదిగా గంటన్నరపాటు సైకిల్ తొక్కడంతో పోలిస్తే, వేగంగా తొక్కినవాళ్లలోనే బిడిఎన్ఎఫ్ ప్రొటీన్ శాతం పెరి గిందట. దీని ఆధారంగా రోజై ఓ ఆరు నిమిషాలైనా వేగం గా వ్యాయామం చేయడం మంచిది అంటున్నారు. ❑



## మామిడి రుచులు

### పానకం ..

**కావలసిన పదార్థాలు :** బెల్లం - 3 కప్పులు, మిరియాల పొడి - 3 టీ స్పూన్లు ఉప్పు - చిటికెడు , శొంఠిపొడి - టీ స్పూన్, నిమ్మరసం - మూడు టీ స్పూన్లు నీరు : 9 కప్పులు

**తయారీ విధానం :** ముందు బెల్లాన్ని మెత్తగా కొట్టుకుని.. నీళ్లలో కలుపుకోవాలి. బెల్లం మొత్తం కరిగాక.. పలుచని క్లాత్‌లో వడకట్టాలి. ఇందులో మిరియాలపొడి, శొంఠి పొడి, ఉప్పు, యాలకల పొడి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. అంతే పానకం సిద్ధమైనట్లే.

### 'వడ'పప్పు

**కావలసిన పదార్థాలు...** పెసరపప్పు - కప్పు కిరీ - ఒక ముక్క , పచ్చి మిర్చి - 1 (తరగాలి), కొత్తిమీర తరగు - టీ స్పూన్, కొబ్బరి తురుము - టేబుల్ స్పూన్ ఉప్పు - తగినంత

**తయారీ విధానం :** పెసరపప్పును నాలుగు గంటలు నీళ్లలో నానబెట్టాలి. నీటిని వడకట్టేసి, పప్పు ఒక గిన్నెలో వేయాలి. దాంట్లో కీరా తరుగు, పచ్చిమిర్చి, కొత్తి మీర, కొబ్బరి, ఉప్పు వేసికలపితే వడపప్పు రెడి అయినట్లే ఈ ప్రసాదాలను స్వామి వారికి నివేదన చేసి భక్తులకు వితరణ చేయాలి.

### మామిడికాయ పులిహోర

**కావలసినవి :** బియ్యం-రెండు కప్పులు, పచ్చిమామిడికాయ- ఒకటి, నూనె-రెండు టేబుల్ స్పూన్లు, ఆవాలు-ఒక టీస్పూన్, ఇంగువ-చిటికెడు, ఎండుమిర్చి-ఒకటి, మినపప్పు-ఒక టీస్పూన్, శనగపప్పు-ఒక టేబుల్‌స్పూన్,పచ్చిమిర్చి-రెండు, ఉప్పు-రుచికి తగినంత, పసుపు-చిటికెడు, కరివేపాకు-రెండు రెమ్మలు, వేరుశనగలు-ఒక టేబుల్‌స్పూన్.

**తయారీ విధానం :** ముందుగా బియ్యాన్ని శుభ్రంగా కడిగి అన్నం వండుకోవాలి. తరువాత ఒక వెడల్పాటి ప్లేట్‌లోకి తీసుకుని చల్లార బెట్టుకోవాలి. ఒక బౌల్‌లో మామిడికాయ తురుము తీసుకుని కొద్దిగా పసుపు, కొద్దిగా ఉప్పు కలిపి పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి కొద్దిగా నూనె పోసి వేడి అయ్యాక ఆవాలు, ఎండుమిర్చి వేయాలి. తరువాత ఇంగువ, మినపప్పు, శనగప్పు, వేరుశనగలు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి వేయించాలి. ఈ పోపుని అన్నంలో కలుపుకోవాలి. తరువాత మామిడికాయ తురుము వేసి కలియబెట్టుకోవాలి. రుచికి తగిన ఉప్పు వేసుకుని వడ్డించుకోవాలి.



### మామిడి మిరియాల చారు...

**కావాల్సినవి :** మీడియమ్ సైజు మామిడికాయ-ఒకటి, కందిపప్పు-పావుకప్పు, ఉప్పు-తగినంత, మిరియాలు- చెంచా, పసుపు-చిటికెడు, మెంతులు- అరచెంచా, జీలకర్ర-చెంచా, వెల్లులి రెబ్బలు-అయిదు, ఆవాలు-కొద్దిగా, కరివేపాకు-కొద్దిగా, ఇంగువ-చిటికెడు, నూనె, ఎండుమిర్చి-తాలింపులోకి సరిపడా.

**తయారీ :** మామిడికాయకు చాకుతో గాట్లుపెట్టి ఒక గిన్నెలో ఉంచి దాంట్లో సగం వరకూ నీళ్లు పోయాలి. స్టౌ మీద సిమ్‌లో ఉడికించుకోవాలి. పప్పుని కుక్కర్ లో వేసి తగినన్ని నీళ్లు పోసి మెత్తగా ఉడికించి, మెదిపి పక్కన పెట్టుకోవాలి. మామిడికాయ చల్లారాక పొట్టు తీసేసి గుజ్జుని చేత్తో మెత్తగా మెదపాలి. కడాయిలో మిరియాలు, ఎండుమిర్చి, మెంతులు దోరగా వేయించి మిక్సీ పట్టు కోవాలి. తాలింపు వేయడానికి పాత్ర పెట్టుకొని నూనె వేసి వేడి య్యాక జీలకర్ర, ఆవాలు, వెల్లుల్లి, రెండు ఎండుమిర్చి, వేసి అవి వేగాక కరివేపాకు ఇంగువ వెయ్యాలి. దీంట్లో మెదిపి పెట్టు కున్న పప్పు, మామిడికాయ గుజ్జు తగినన్ని నీళ్లు, పసుపు వేసి బాగా కలపాలి. ఎండుమిర్చి, మిరియాల పొడి వేసి మూత పెట్టుకొని పది నిమిషాలు మరిగించాలి. చివర్లో కొద్ది కొత్తిమీర వేసుకొని సర్వ్‌చేసుకుంటే సరి. ❑





### చెలి చిట్కా

విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

## సమాజాన్ని గమనిస్తే పరిష్కారం స్ఫురిస్తుంది

### వ్యధ



ప్రశ్న: పవిత్రమైన మా ప్రేమకు పెద్దలు అడుగడుగునా అవరోధాలు కల్పిస్తున్నారు. నా ప్రేమను వ్యామోహంగా కొట్టి పడేస్తున్నారు. నేను ఇష్టపడిన అబ్బాయిని చంపేస్తామని బెదిరిస్తున్నారు. అతని ఇంటికి వెళ్ళి వారి వృద్ధ తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేశారు. దీంతో అతపి తల్లిదండ్రులు కూడ మా ప్రేమకు మద్దతు తెలుపలేకపోతున్నారు. అతన్ని పెళ్లి చేసుకుంటానంటే నా కాళ్ళు చేతులు విరిచేసి మూలకూర్చో పెడతామని బెదిరిస్తున్నారు. అలాగే నన్ను ప్రేమించిన పాపానికి ఆ అబ్బాయిని చంపేస్తాను హెచ్చరికలు జారీ చేస్తున్నారు. డాక్టరుగా చదివి, ఉద్యోగం చేస్తూ నా కాళ్ళ మీద నేను నిలబడుతున్నాను. అయినప్పటికి మా తల్లి తండ్రులు, చిన్నాన్న , మేనమామ నా మాటకు విలువ ఇవ్వడంలేదు. అతను ఎంబిఎ చదివి కొన్నాళ్ళు ఉద్యోగం చేశారు. లాక్‌డౌన్ కాలంలో ఉద్యోగం పోయింది. మళ్లీ మంచి ఉద్యోగానికై పెద్ద సంస్థల చుట్టూ తిరుగుతున్నారు. మా ఇద్దరి మనసులు కలిసినప్పటికి కొలువేలేదు. అతనికి ఉద్యోగం లేక పోవడం మా కులం కాకపోవడం, నా కంటే తక్కువ చదువుకోవడం, మా కంటే ఆర్థికంగా కింది స్థాయిలో ఉండటం లాంటి సాకులు చూపుతున్నారు. ప్రేమ పవిత్రమైనదని, దానికి కులం, మతం, డబ్బు, హోదాలతో పనిలేదని ఎంత చెప్పినా మావారు సమ్మతించడం లేదు. మాది అనంతపురం జిల్లా, మా నాన్న పెద్ద కాంట్రాక్టరు మాకు యాభైకోట్ల ఆస్తి ఉంటుంది. నాకు ఒక తమ్ముడు ఉన్నాడు. నా వయస్సు **26** సంవత్సరాలు నేను ప్రేమించిన అబ్బాయిది శ్రీ కాకుళం జిల్లా, వయసు **28**. అతనికి ఒక చెల్లెలు ఉంది. వారి తల్లిదండ్రులు చిన్న చిల్లర కొట్టుపెట్టుకుని జీవిస్తున్నారు. వారికున్న చిన్న ఇల్లు నగలు, వ్యాపారం పెట్టుబడి అంతా కలిపితే **50** లక్షలు ఆస్తి ఉంటుంది. మాకు మా తల్లితండ్రులు చిల్లి గవ్వ ఇవ్వకపోయినా బ్రతకగలము. నేను స్వంతంగా క్లినిక్ పెట్టుకున్నా జీవించ గలము. అతనికి ఉద్యోగం రాకపోయినా నేనే అతన్ని జీవిత కాలం పోషించగలను. ఒక వేళ అతనికి కూడా ఉద్యోగం వస్తే మరింత హాయిగా బ్రతకగలము. నేను చెన్నైలోని ఒక కార్పొరేట్ హాస్పిటల్లో పనిచేస్తున్నప్పుడు అతను పరిచయం అయ్యారు. ఒకసారి మోటారు సైకిల్‌లో వెళ్తూ కిందపడి, గాయాలు కావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చారు. అబ్బాయి కొంత స్మార్ట్‌గా ఉన్నాడు చికిత్స కోసం నాలుగైదు సార్లు ఆసుపత్రికి రావడంవల్ల మా ఇద్దరి మధ్య పరిచయం స్నేహంగా బలపడింది. అది ప్రేమగా మారింది. పెళ్లి కూడా చేసుకుందామని నిర్ణయించుకున్నాము. ఇంటిలో కొవిడ్ వల్ల లాక్‌డౌన్ ప్రకటించడంవల్ల అతనికి ఉద్యోగం పోయింది. మళ్లీ ఉద్యోగం వచ్చిన తరువాత పెళ్లి చేసుకుందామని నిర్ణయించుకున్నాము. అతనికి ఉద్యోగం రావడం ఆలస్యం అవుతున్నందున పెళ్లి చేసుకుని తరువాత ప్రయత్నిద్దామని భావించాము. పెద్దల సమ్మతితో పెళ్లి చేసుకోవడం మంచిదని ముందు వారి తల్లిదండ్రులకు తెలిపాము. తొలుత వారు సందేహించి నప్పటికి, నా మాట మీద నమ్మకంతో. మా అమ్మ, నాన్న తీవ్రంగా మండిపడ్డారు. వెంటనే హితోపదేశాలు చేయించారు. నేను ఎంతకు సమ్మతించకపోవడంతో తీవ్రంగా మందలించారు. బయపెట్టి నన్ను ఉద్యోగానికి రాజీనామా చేయించారు. ఇంట్లోనే పెట్టుకుని పి.జికి ప్రిపేర్ కమ్మని ఒత్తిడి తెస్తున్నారు. నన్ను బెదిరించడమే కాకుండా అతన్ని బెదిరిస్తున్నారు. దీంతో వారి తల్లిదండ్రులు కూడ వెనకడుగువేస్తున్నారు. అయినా అతను మాత్రం ధైర్యం వీడలేదు. మేము ఇద్దరం మేజర్లు కాబట్టి పోలీసులను ఆశ్రయించి పెళ్లి చేసుకుందామని భావిస్తున్నాము. లేదా ఇంకొన్నాళ్ళు ఆగి అతనికి ఉద్యోగం వచ్చిన తరువాత పెళ్లి చేసుకుంటే మంచిదని అనుకుంటు న్నాము. ఈ దశలో మా పవిత్ర ప్రేమను బ్రతికించుకునే మార్గం చెప్పండి.

**- ఒక సోదరి, అనంతపురం**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**జవాబు:** అమ్మా మీ ప్రేమ మీ దృష్టిలో పవిత్రమైనదే. కానీ సమాజం దృష్టిలో మాత్రం అపరిపక్వం అన్న భావం కలుగుతుంది. మీ తల్లి దండ్రులు మీది ప్రేమకాదు వ్యామోహం అనడంలో కూడ కొంత వాస్తవం ఉంది. ప్రేమ అన్నది పవిత్రం అవడంలో ఏ మాత్రం సందేహం లేదు. డాక్టరుగా చదివిన మీరు ఎంబిఎ అబ్బాయిని ప్రేమించడంలోని ఔచిత్యం చెప్పండి. అలాగే యాభైకోట్ల ఆస్థి ఉన్న మీరు, మీ ఆస్తితో పోలిస్తే ఒక శాతం ఉన్న వ్యక్తిని ఎందుకు పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నారో ఆలోచించండి. మీరు పి.జి కూడ చేసి, పెద్ద ఆసుపత్రిలో పనిచేస్తూ నెలకు నాలుగైదు లక్షలు సంపాదించే స్థితికి ఎదిగే అవకాశం ఉంది. అలాంటి స్థితిలో ఉద్యోగం దొరక్క మీపై ఆధారపడే భర్తను ఇప్పటిలాగే గౌరవంగా చూడగలరా? ఆరాధించగలరా? ప్రేమించగలరా? ప్రశ్నించుకోండి ఒక వేళ మీరు కేవలం ఎంబిబిఎస్ డాక్టరుగా చిన్న క్లినిక్ పెట్టుకుని కొద్దిపాటి సంపాదనతో మీ బంధువులు, మిత్రులతో సమానంగా జీవించగలరా ఆలోచించండి.

ఉద్యోగం, హోదా, సంపాదన పెరిగిన తరువాత కూడ పేద భర్తపై ప్రేమ చెరిగి పోకుండా ఉంటుందన్న గ్యారెంటీ ఉందా? ఈ అన్ని ప్రశ్నలకు మీ వద్ద సమాధానం ఉంటే అందరిని ఎదిరించి పెళ్ళి చేసుకోండి. సమాజం పోగడలను గమనిస్తే మీకు పరిష్కారం స్ఫురిస్తుంది. ❑

# వ్యాఖ్యాతగా స్టీవ్‌స్మిత్ ఎంట్రీ

**ముంబయి:** ఐపిఎల్ 2023లో సీజన్ కామెంట్రీ బాక్స్‌లో ఈసారి ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ కనిపించనున్నాడు. సుదీర్ఘకాలం ఐపిఎల్‌లో ఆడిన స్టీవ్‌స్మిత్ రాజస్థాన్ రాయల్స్, రైజింగ్ పూణె సూపర్‌జెయింట్స్ జట్లకి కెప్టెన్‌గా కొనసాగాడు.
2016, 2017ల్లో చెన్నై సూపర్‌కింగ్స్ నిషేధానికి గురికాగా రెండేళ్లు పూణె జట్టుకి ధోనీ ఆడాడు. ఈ క్రమంలో ఒక ఏడాది స్టీవ్‌స్మిత్ కెప్టెన్సీలోనే ధోనీ మ్యాచ్‌లు ఆడాడు. 16 ఏళ్ల ఐపిఎల్‌చరిత్రలో ధోనీకి కెప్టెన్సీ వహించిన తొలిప్లేయర్‌గా స్మిత్‌నిలిచాడు.



తర్వాత గత ఏడాది రవీంద్రజడేజా ఈ ఘనత సాధించాడు. ఐపిఎల్‌లో కనీస వేలానికి రెండుకోట్ల ధరతో స్మిత్ వచ్చాడు. కానీ ఈ మాజీ కెప్టెన్‌ని ఎవ్వరూ కొనుగోలుచేయలేదుర. భారత్‌పై ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలునమోదుచేసిన బ్యాటర్‌గా ఉన్న స్టీవ్‌స్మిత్ రెండుసార్లు ఆసీస్ టీమ్‌ని వరల్డ్‌ఛాంపియన్‌గా నిలిపాడు.
ఆతని కెప్టెన్సీలో 2017లో రైజింగ్‌పూణె సూపర్‌జెయింట్స్ టీమ్‌ఫైనల్‌కి చేరింది కానీ వేలంలో ఈరికార్డులు ఏ జట్టు యాజమాన్యం పట్టించుకోలేదు. ఇక బ్యాటర్‌గా తానునిరూపించుకున్న స్టీవ్‌స్మిత్ ఇపుడు వ్యాఖ్యాతగా ఐపిఎల్‌లో దర్శనమిస్తున్నాడు. తన వ్యాఖ్యానంతో ఏమేరకు ఫ్యాన్స్‌ను ఆకట్టుకోగలడో వేచి చూడాలి.




# ముంబయి తుదిజట్టులోకి అర్జున్ టెండూల్కర్

**ముంబయి:** ముంబయి ఇండియన్స్ టీమ్‌లో ప్రస్తుతం దూరం అయిన బుమ్రా స్థానంలో టీమ్‌మేనేజ్‌మెంట్ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఇంగ్లండ్ ఫాస్ట్‌బౌలర్ జోఫ్రా ఆర్చర్‌ను జట్టులోకి ఎంట్రీ ఇవ్వడం ఇపుడు ముంబయికి గొప్ప ఊరటగా నిలిచింది. బుమ్రా తరహాలో జోఫ్రా ఆర్చర్‌కూడా డెత్ ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్‌చేస్తాడు. కానీ ఆతడికి జోడీగా ముంబయి టీమ్‌లో బౌలింగ్ ఎవరుచేస్తారన్న అంశంపై ఇపుడు అర్జున్‌టెండూల్కర్‌పేరు వినిపించింది. గడచిన కొన్ని సీజన్లుగా ముంబయి ఇండియన్స్ జట్టుతోనే ఉన్నాడు. కానీ ఒక్కమ్యాచ్‌లోకూడా ముంబయి ఇండియన్స్ ఆడించలేదు. ఒకవేళ్ల అర్జున్ మ్యాచ్‌లో ఆడి ఫెయిలయితే బంధుప్రీతి వ్యాఖ్యలు ఎదుర్కొనాల్సి ఉంటుందని ఆభయం ఫ్రాంచైజీని వెంటాడింది. కానీ ఇపుడు పరిస్థితి భిన్నంగా ఉంది. ముంబయి జట్టు రంజీల్లో అర్జున్‌కి అదే భయంతో అవకాశం ఇవ్వలేదు. దీనితో ముంబయిని వీడి గోవా టీమ్‌కి మారిన టెండూల్కర్ ఆల్‌రౌండర్‌గా చెలరేగిపోయాడు. ఎటమచేతివాటం పేసర్ అయిన అర్జున్ గంటకు 130నుంచి 140 కిలోమీటర్ల వేగంతో నిలకడగా బంతులు వేయడమేకాకుండా వికెట్లుతీసాడు. మిడిలార్డర్‌లో హిట్టింగ్‌తో గోవాజట్టుకు విజయాలు తెచ్చాడు. దాంతో ముంబయి ఇండియన్స్ టీమ్ ఇపుడు పునరాలోచనలోపడింది. ఈక్రమంలోనే ఈ ఐపిఎల్‌లో అర్జున్‌ను ఆడించాలని నిర్ణయించింది. అర్జున్ నెట్స్‌లో మంచి బౌలర్‌గా ఉన్నాడని, ఈ ఏడాది ఆతడిని ముంబయి తుదిజట్టులో ఆడిచే దిశగా ఆలోచిస్తున్నట్లు కోచ్ మార్క్ బౌచర్ వెల్లడించాడు. పవర్‌ప్లేలో కొత్త బంతితో కలిసి బౌలింగ్‌చేస్తే లెఫ్ట్‌రైట్ కాంబినేషన్ ముంబయికి కలిసి వస్తుందని తెలుస్తోంది. అలాగే మంచి బ్యాటర్‌గా కూడా టీమ్‌కు అర్జున్ ఉపకరిస్తాడని అంచనా.

# సీనియర్లతో డాడీస్‌టీమ్ టైటిల్‌కు కసరత్తు!



**చెన్నై:** పదమూడు సీజన్లలో నాలుగుసార్లు విజేతగాను, ఐదుసార్లు రన్నరప్‌గాను, ఓసారి సెమీస్ మరోసారి ప్లేఆఫ్స్‌తో ఐపిఎల్‌లో సీఎస్కే ట్రాక్‌రికార్డు పటిష్టంగా ఉంది. మిగిలిన ఫ్రాంచైజీలమాదిరిగా ప్రపంచస్థాయి సూపర్‌స్టార్లు లేకపోయినా స్కిల్డ్ క్రికెటర్లు రాకపోయినా యంగ్‌గన్స్ అండలేకపోయినా ఇద్దరుముగ్గురుప్లేయర్ల అనుభవంతోనే టైటిల్స్‌ను సిఎస్కే కొల్లగొడుతోంది. దీనికితోడు కెప్టెన్ మహీంద్రసింగ్ ధోనీ మాయాజాలం చెన్నైకి అనింటికంటే పెద్ద ప్లస్‌పాయింట్ ఆ మహిమతోనే ఇపుడు మరో టైటిల్‌కోసం డాడీస్ ఆర్మీ సిద్ధం అవుతోంది. గడచిన రెండుసీజన్లలో విఫలం అయిన సిఎస్కే ఈసారైనా మంచి ప్రదర్శనతో టైటిల్ సాధిస్తుందా అన్న అంచనాలు కూడా నెట్టింట జోరందుకున్నాయి. ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ రావడం, రవీంద్ర జడేజా మెయిన్ ఆలీ వంటి వారు కీలకం కావడం, దేవాన్‌కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, అంబటిరాయుడు, ఎంఎస్‌ధోనీ, జడేజాలతో సాలిడ్ బ్యాటింగ్ లైనప్ ఉంది. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడేందుకు అజింకా రహానే కూడా అందుబాటులోకి వచ్చాడు. ఇక ముఖేష్‌చౌదరి గాయంతోజట్టుకు దూరం అయ్యాడు. ఆతనితోపాటు దీపక్‌చాహర్‌కూడా గాయంతో ఇబ్బందిపడ్డాడు. కెరీర్‌చివరిదశలో ఉన్న ధోనీ ఫామ్‌పైనా విశ్లేషనలు ఊపందుకున్నాయి. అంబటిరాయుడు రాణింపుపైనా చర్చలున్నాయి. వీటన్నింటి నేపథ్యంలో చెన్నై సూపర్‌కింగ్స్ తుదిజట్టులో ఎంఎస్ ధోనీ, డెవాన్‌కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, అంబటి రాయుడు, సుబ్రాన్షు సేనాపతి, మొయిన్ ఆలీ, శివమ్‌దూబే, రాజవర్ధన్ హంగార్గేకర్, డ్వేన్‌ప్రిటోరియస్, మిచెల్‌శాంట్నర్, రవీంద్ర జడేజా, తుషార్‌దేశ్‌పాండే, ముఖేష్‌ఛౌదరి, మతీషా పతీరణ, సిమర్జీత్‌సింగ్, దీపక్ చాహర్, ప్రశాంత్ సోలంకి, మహీశ్ తీక్షణ, అజింక్యారహానె, బెన్‌స్టోక్స్, షేక్‌రషీద్; నిశాంత్ సింధు, కైల్‌జెమీసన్, అయజ్‌మండల్, భగత్‌వర్మలను తీసుకున్న జట్టులోఇపుడు ముఖేష్, దీపక్‌లు జట్టుకు దూరం అవుతారని అంచనా.



# ఐసిసి టి20 ర్యాంకుల్లో రషీద్ నంబర్‌వన్!

**న్యూఢిల్లీ:** ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘన్ బౌలర్ రషీద్‌ఖాన్ సత్తా చాటాడు. పాకిస్థాన్‌తో టి20 సిరీస్‌లో అదరగొట్టిన ఈ లెగ్ స్పిన్నర్ మరోసారి అగ్రస్థానానికి చేరాడు. శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగను వెనక్కినెట్టి మొదటిర్యాంకుసాధించాడు. టి20 ఫార్మాట్‌లో 2018లో తొలిసారి అగ్రపీఠంఎక్కిన రషీద్‌ఖాన్ మరోసారి వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. షార్జా వేదికగా పాక్‌తోజరిగిన టి20 సిరీస్‌లో రషీద్‌ఖాన్ పొదుపుగా బౌలింగ్‌చేసాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగాతొలతి టి20లో ఒక వికెట్‌తీసిన ఆఫ్ఘన్‌సారథి రెండోమ్యాచ్‌లోకూడా ఒక వికెట్‌తీసాడు. చివరి మూడో టి20లోను మరో వికెట్‌తీసి ఆకర్షించాడు. ఈక్రమంలో 710 రేటింగ్‌తో హసరంగను అధిగమించి నంబర్‌వన్‌స్థానంలోకి వచ్చాడు. పాక్‌తో సిరీస్‌లో ఐదు వికెట్లతో చెలరేగిన ఆతడు టాప్5లో ప్రవేశించాడు. దీనితో ఐపిఎల్ 2023కి ముందు మంచి బూస్టప్ లభించిందంటూ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈసీజన్‌లో ఫారూకీ ఎస్సార్‌హెచ్‌కు ఆడుతున్నాడు. మిస్టరీ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రెహ్మాన్‌ఎనిమిదోర్యాంకుకు వచ్చాడు. పాక్ టి20 సిరీస్‌ను 2:1తో ఆఫ్ఘన్ బృందం రషీద్ టీమ్ గెలిచి రికార్డునమోదుచేసింది. ఇక టి20 ఐసిసి ర్యాంకింగ్స్ బౌలింగ్‌లో ఆఫ్ఘన్ రషీద్‌ఖాన్ 170 పాయింట్లు, శ్రీలంక వనిందు హసరంగ 695 పాయింట్లు, ఫజల్‌హక్ ఫారూకీ ఆఫ్ఘన్ జట్టునుంచి 692 పాయింట్లతోను, ఆస్ట్రేలియాకు చెందిన జోష్ హేజిల్‌వుడ్ 690 పాయింట్లు, ఇంగ్లండ్‌జట్టులోని ఆదిల్‌రషీద్ 684 పాయింట్లతో మొదటి ఐదుస్థానాల్లో నిలిచారు.

# ఐపిఎల్ ఆరంభ వేడుకల్లో తమన్నా తళుకులు

**అహ్మదాబాద్:** స్వదేశంలోనే అన్ని స్టేడియంలలో అట్టహాసరంగా ప్రారంభం అవుతున్న ఐపిఎల్ 2023ప్రారంభ వేడుకలు కూడా రెట్టింపుస్థాయం




లో ఘనంగా నిర్వహించాలని బిసిసిఐ నిర్వహించింది. పదిజట్లు రెండున్నరనెలలపాటు టైటిల్‌కోసం పోటీపడతాయి. మెగా టోర్నీ ప్రారంభ వేడుకలు కూడా అట్టహాసంగా ఉంటాయి. ఈక్రమంలో టాలివుడ్‌నటి తమన్నా భాటియా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మార్చి 31 సాయంత్రం ఆరుగంటలకు ప్రారంభం అయ్యే ఐపిఎల్ వేడుకల్లో తమన్నా ప్రదర్శన ఇస్తుంది. ఈమేరకు ఐపిఎల్ నిర్వాహకులు ట్విట్టర్ వేదికగా స్పష్టంచేసారు. మరి కొందరు టాలివుడ్, బాలివుడ్‌నటులు కూడావస్తారని అంచనా. మోతేరాస్టేడియంలో రామ్‌చరణ్, జూ. ఎన్టీఆర్‌లు నాటునాటు పాటకు డ్యాన్స్‌చేస్తారన్న ప్రచారం కూడా జరుగుతోంది. అయితే అధికారికంగా మాత్రం సమాచారం వెల్లడికాలేదు.

# పంత్‌స్థానంలో కీపర్‌గా అభిషేక్‌పోరెల్!




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 ముంగిట రిషబ్‌పంత్ స్థానంలోయంగ్ వికెట్‌కీపర్‌ను ఢిల్లీకేపిటల్స్ రాబడుతోంది. గత ఏడాదిచివరిలో పంత్‌కి ప్రమాదం కావడంతోప్రస్తుతం సర్జరీచేయించుకుని చికిత్సల్లో ఉన్న పంత్ స్థానంలో అభిషేక్‌పోరెల్‌ను తీసుకున్నారు. బెంగాల్‌కి చెందిన యంగ్ వికెట్‌కీపర్ అభిషేక్‌పోరెల్‌ని ఢిల్లీ కేపిటల్స్ తీసుకోవాలని నిర్ణయించింది. దేశవాళీ క్రికెట్‌లో పోరెల్ కొంతకాలంగా వికెట్‌కీపర్‌కమ్ బ్యాటర్‌గా చెలరేగుతున్నాడు. ఇటీవల ముగిసిన రంజీట్రోఫీలో బెంగాల్ తరపున ఆడిన అభిషేక్ హర్యానాపై 49పరుగులు, మధ్యప్రదేశ్‌పై 51పరుగులు ఫైనల్‌లో సౌరాష్ట్రపై50 పరుగులుచేసాడు. వికెట్‌కాపాడుకుంటూ భాగస్వామ్యాలు తీసుకురావడంతో సిద్ధహస్తుడైన అభిషేక్ ఇప్పటివరకూ 16 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి 695 పరుగులచేసాడు. వీటిలో ఆరు అర్ధశతకాలున్నాయి. వికెట్‌కీపర్‌గా కూడా అభిషేక్ వికెట్ల వెనక చాలా ఉత్సాహంగా ఉంటాడు. 58 క్యాచ్‌లుపట్టిన ఈ యంగ్ కీపర్ ఎనిమిది స్టంపింగ్స్‌కూడా వేసాడు. దాంతో తొలుత స్పెషలిస్టు బ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్‌ని తీసుకోవాలనిభావించిన ఢిల్లీ కేపిటల్స్ ఈ అభిషేక్‌పై కన్నేసింది. తన మొదటి మ్యాచ్‌ని లక్నోసూపర్‌జెయింట్స్‌తో ఏప్రిల్ ఒకటవ తేదీ ఆడుతుంది. రిషబ్‌పంత్‌స్థానంలో ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ కెప్టెన్‌గా ఢిల్లీ జట్టును నడిపిస్తున్నాడు.

# వాణిజ్యం

# ముక్కలవుతున్న అలీబాబా సామ్రాజ్యం

**చైనా, మార్చి 29:** చైనాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబా గ్రూప్ చాలా పెద్దది. జాక్‌మా సృష్టించిన ఈ వ్యాపార సామ్రాజ్యం విలువ దాదాపు 220 బిలియన్ డాలర్లు, చైనా ప్రభుత్వంపై కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాత ఈ సంస్థకు బ్యాడ్‌టైం మొదలైంది. కంపెనీకి సంబంధించిన యాంట్ కార్పొరేషన్ ఐపిఓను కూడా అర్ధాంతరంగా నిలిచిపోయింది. అలా జాక్‌మా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ప్రపంచ మార్కెట్‌లో అలీబాబాకు చెందిన ఇ-కామర్స్ సంస్థ అతిపెద్ద మార్కెట్ కలిగి ఉంది. దీనికి 200 దేశాల నుంచి కోటి మంది యాక్టివ్ కస్టమర్లు కూడా ఉన్నారు. అలీబాబా మొత్తం వ్యాపారాల్లో ఈ రంగం విలువ దాదాపు 102 బిలియన్ డాలర్లుగా ఉంది. మార్చి 31, 2022తో ముగిసిన సంవత్సరంలో అలీబాబా డాట్‌కామ్ ద్వారా 190కిపైగా దేశాల నుంచి 4 కోట్లకుపైగా కొనుగోలుదారులు వ్యాపార అవకాశాలను లేదా లావాదేవీలను పూర్తి చేశారని కంపెనీ తెలిపింది. ఇదే క్రమంలో కంపెనీ కామర్స్, క్లౌడ్ కైని యావో లాజిస్టిక్స్,




కన్స్యూమర్ సర్వీసెస్, డిజిటల్ మీడియా, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో వ్యాపారాలను కలిగి ఉంది. అయితే ఇప్పటి వరకు ఇవన్నీ ఒకటే గొడుగు కింద కలిసి ఉన్నాయి. ఈ క్రమంలో అలీబాబా సంస్థ తన మొత్తం వ్యాపారాలను 6 విభాగాలుగా విభజించి ముక్కలుగా చేయాలని నిర్ణయించింది. వీటిని ఎంటిటీలుగా మార్చడం ద్వారా వాల్యూ అన్ లాకింగ్ జరుగుతుందని కంపెనీ భావిస్తోంది. చైనా ఆన్‌లైన్ కామర్స్ లీడర్ తన 220 బిలియన్ డాలర్ల వ్యాపార సామ్రాజ్యాన్ని ఆరు యూనిట్లుగా విభజించే ప్రణాళికలను ప్రకటించి మార్కెట్లను ఆశ్చర్యపరిచింది. కొత్తగా ఏర్పడనున్న కంపెనీలు ఐపిఓలుగా మార్కెట్లోకి వచ్చి తమ అవసరాలకు నిధులను సమీకరించుకోనున్నాయని గ్రూప్ వెల్లడించింది. ఈప్రకటనతో ఇన్వెస్టర్లు సంతోషంలో ఉన్నారు. దీంతో అలీబాబా షేర్లు హాంగ్‌కాంగ్‌లో ఏకంగా 16 శాతానికిపైగా పెరిగాయి. ఈ నిర్ణయం తో కంపెనీ మార్కెట్ విలువ దాదాపు30 బిలియన్ డాలర్ల మేర పెరిగింది.

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశంలో ప్రజలు ఇప్పటి వరకు యుపిఐ సేవలను ఉచితంగా వినియోగించుకున్నారు. యుపిఐ చెల్లింపులపై అదనపు ఛార్జీలు ఉంటాయంటూ గతంలో కూడా పలుమార్లు తెలియవచ్చింది. అయితే అవన్నీ అవాస్తవమని, తమకు అలాంటి ఉద్దేశం లేదంటూ కేంద్రం క్లారిటీ ఇచ్చింది. అయితే ఇప్పుడు మాత్రం నిజంగానే ఛార్జీల మోత మొదలుకానుంది. ఈ ఛార్జీలు

## రూ.2వేలకు పైబడిన యుపిఐ లావాదేవీలపై ఇక ఛార్జీలు షురూ

ఎవరి నుంచి వసూలు చేస్తారు? ఎంత వసూలు చేస్తారు? ఇప్పుడు తెలుసుకుందాం. ఏప్రిల్ 1 యుపిఐ వ్యాపార లావాదేవీలపై ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాల (పిపిఐ) రుసుము వర్తించబడుతుందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)తెలిపింది. రూ.2వేల కంటే ఎక్కువ మర్చంట్ లావాదేవీలపై కొత్తగా ఛార్జీల భారం ఉండనుంది. అయితే రూ.2వేల




కంటే పెద్ద మొత్తం లావాదేవీల విలువలో 1.1 శాతాన్ని రుసుముగా వసూలు చేయనున్నట్లు ఇటీవలి సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. ఇంటర్‌చేంజ్ ధర ఏప్రిల్ 1, 2023న ప్రవేశపెట్టబడుతున్నప్పటికీ, దీనిని మళ్లీ సెప్టెంబరు 30, 2023 నాటికి సమీక్షించనున్నారు. ఇంటర్‌చేంజ్ ఫీజులను ప్రవేశపెట్టడం దేశంలోని డిజిటల్ చెల్లింపులను అందిస్తున్న బ్యాంకులు, చెల్లింపు సర్వీస్ ప్రొవైడర్‌లకు ఆదాయాన్ని పెంచ లక్ష్యంతో తీసుకురాబడిందని తెలుస్తోంది. ఇంటర్‌చేంజ్ రుసుము కార్డ్ చెల్లింపులతో అనుబంధించబడుతుంది. లావాదేవీలను ఆమోదించడం, ప్రాసెస్ చేయడం, ఆథరైజ్ చేయడం వంటి ఖర్చులను కవర్ చేయడానికి విధించబడుతోంది. దేశంలోని ప్రముఖ డిజిటల్ అగ్రిగేటర్లైన భారత్‌పే, గూగుల్ పే, రాజర్‌పే, పేటిఎం, పేయు, ఫైన్ ల్యాబ్స్ వంటి సంస్థలు యుపిఐ ద్వారా క్రెడిట్ కార్డు చెల్లింపుల లావాదేవీలను అందించేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో జతకట్టాయి. రూపే క్రెడిట్ కార్డులను యుపిఐకి లింక్ చేయడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల చర్యలు చేపట్టింది.

## రూ.1,338 కోట్లు గూగుల్ చెల్లించాల్సిందే: ఎన్సీఎల్‌ఏటి

**వాషింగ్టన్, మార్చి 29:** మార్కెట్లో గూగుల్ ఆండ్రాయిడ్ ఆధిపత్యం విషయంలో కాంపిటీషన్ కమిషన్ రూ.1,338 కోట్ల జరిమానా విధించింది. అయితే దీనిని నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ పాక్షికంగా సమర్థించింది. దీంతో గూగుల్‌కు మళ్లీ ఎదురుదెబ్బ తగిలింది. ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులను 11 అప్లికేషన్‌ల మొత్తం గూగుల్ సూట్‌ను ముందే ఇన్‌స్టాల్ చేయమని గూగుల్ కోరడం అన్యాయమైన షరతుని ఎన్‌సిఎల్‌ఎటి పేర్కొంది. ఆండ్రాయిడ్ ఫోర్క్‌లను అభివృద్ధి చేయడం, పంపిణీ చేయడం నుంచి ఓఇఎంలను నిషేధించే యాంటీ ఫ్రాగ్మెంటేషన్ అగ్రిమెంట్ షరతులను గూగుల్ విధించడాన్ని తప్పుపట్టింది. ఇది స్వంత ఆండ్రాయిడ్ సంస్కరణను అభివృద్ధి చేయడానికి ఓఇఎంల ప్రోత్సాహాన్ని తగ్గించిందని ఎన్‌సిఎల్‌ఎటి పేర్కొంది. సిసిఐ ద్వారా గూగుల్‌కి జారీ చేయబడిన నాలుగు కీలక ఆదేశాలను ఎన్సీఎల్‌ఎటి పక్కన పెట్టింది. వినియోగదారులు వెబ్‌సైట్ నుంచి లేదా తెలియని మూలం నుంచి నేరుగా అప్లికేషన్‌లను డౌన్‌లోడ్ చేసినప్పుడు వారికి హెచ్చరికలు పంపడంలో గూగుల్ న్యాంగా ఉంది. గూగుల్ తన ఎపిఐని థర్డ్ పార్టీలతో పంచుకోవాల్సిన అవసరం లేదు. మాల్‌వేర్‌ను నివారించ చడానికి గూగుల్ తన ప్లే స్టోర్‌లలో థర్డ్‌పార్టీ




అప్లికేషన్ స్టోర్‌లను అనుమతించక పోవడం సరైనదే. ఆండ్రాయిడ్ ఫోన్‌లలో గూగుల్ సూట్ యాప్‌ల అన్‌ఇన్‌స్టాలేషన్‌ను గూగుల్ పరిమితం చేయగలదని గూగుల్‌కి అనుకూలంగా డైరెక్షన్స్ వచ్చాయి. ఈ క్రమం లో పెనాల్టీ మొత్తాన్ని చెల్లించేందుకు ట్రిబ్యునల్ గూగుల్ సంస్థకు 30 రోజుల పాటు గడువును అందించింది. అయితే ఈ తీర్పును వ్యతిరేకిస్తూ ఇప్పుడు అమెరికా టెక్ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని తెలుస్తోంది. మార్చి 31లోగా కేసును పరిష్కరించాలని సుప్రీం కోర్టు ఆదేశించిన తర్వాత ఫిబ్రవరి 15న ధర్మాసనం విచారణను ప్రారంభించింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు చివరి అరగంట వరకు పరిమిత శ్రేణిలోనే కదలాడాయి. ఆఖర్లో వచ్చిన కొనుగోళ్ల మద్దతతో భారీగా లాభపడి ఇంట్రాడే గరిష్టాల వద్ద ట్రేడింగ్‌ను ముగించాయి. సెన్సెక్స్ 346.37 పాయింట్లు పుంజుకొని 57,960.09 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 129 పాయింట్లు లాభపడి 17,080.70 వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ 2.72శాతం, హిందుస్థాన్ యూనిలీవర్ 1.98శాతం, ఇండస్ ఇండ్ బ్యాంకు 1.93శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.93శాతం, టాటా మోటార్స్ 1.85శాతం చొప్పున లాభపడ్డాయి. భారతీఎయిర్‌టెల్ 0.63శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.56శాతం, ఏసియన్ పెయింట్స్ 0.53శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 0.49శాతం చొప్పున నష్టాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్‌టెల్ షేరు గత రెండు రోజుల్లో 3శాతం నష్టపోయి దాదాపు ఆరు నెలల కనిష్టానికి చేరువైంది. రిలయన్స్ జియోకు పోటీగా ఇటీవల ఎయిర్‌టెల్ తక్కువ ధరకే అపరిమిత 5జి డేటా ప్లాన్లను తీసుకొచ్చిన విషయం విదితమే. దీంతో కంపెనీ లాభదాయకతపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేశారు. చివరికి 0.46 శాతం నష్టంతో 745 రూపాయల వద్ద ముగిసింది. ఎస్‌ఎంఎల్ ఇసుజు లిమిటెడ్ తమ వాహన ధరల్ని ఏప్రిల్ ఒకటి నుంచి పెంచనున్నట్లు ప్రకటించింది. దీంతో కంపెనీ షేరు బుధవారం 2.38 శాతం పెరిగి 705.50 రూపాయల వద్ద నిలిచింది.

## పెరగనున్న ఔషధ ధరలు

**న్యూఢిల్లీ, మార్చి 29:** సామాన్యులకు బిగ్ షాక్ తగిలింది. ఇప్పటికే నిత్యావసర ధరలు పెరిగి సామాన్యులకు చుక్కలు కనిపిస్తుంటే, అనారోగ్యంతో మెడికల్ షాపుకు వెళ్లి ట్యాబ్లెట్ తెచ్చుకోవాలంటే భయపడే పరిస్థితి దాపురించింది. ఎందుకంటే మెడిసిన్ ధరలు కూడా పెరగనున్నాయని, ఏకంగా 800ల రకాల మెడిసన్స్‌పై 12.12 శాతం ధరలు పెరగనున్నట్లు ఎన్‌పిపిఎ తెలిపింది. ఈ పెరిగిన ధరలు ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి రానున్నాయి.
దీంతో నిత్యావసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో మందుల ధరలు కూడా పెరుగుతాయి అన్న వార్త సామాన్యుడి కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. ఏప్రిల్ 1 నుంచి ఫీవర్, బిపి, డయాబెటీస్, గుండె జబ్బులు, చర్మ వ్యాధులు, ఇన్ఫెక్షన్లు, అనీమియా తదితర చికిత్సలకు వినియోగించే మందులతో పాటు పెయిన్



కిల్లర్, యాంటీ ఇన్ఫెక్టివ్స్, యాంటీ బయాటిక్స్‌తో పాటు కార్డియాక్ మందుల ధరలు కూడా పెరగనున్నాయి. అయితే మందుల ధరలు పెరగడం ఇది వరుసగా రెండోసారి అంటున్నారు. కరోనా సమయంలో 10 శాతం మందుల ధరలు పెరగ్గా, ప్రస్తుతం మందుల్లో వినియోగించే ముడి పదార్థాలు, ఎపిఐ ధరలు పెరగడం, ప్యాకింగ్, రవాణా ధరల పెరుగుదలతో ఔషధాల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

## జీ-సోనీ డీల్‌కి లైన్ క్లియర్..

**ముంబై, మార్చి 29:** ఇండస్ ఇండ్ బ్యాంకుతో ఉన్న సమస్య ను జీ ఎంటర్‌టైన్‌మెంట్ పరిష్కరించుకున్నట్లు నేషనల్ లా ట్రిబ్యునల్‌కు వెల్లడించింది. ఇప్పటికే ఒప్పందం ప్రకా రం కొంత మొత్తాన్ని చెల్లించినట్లు తెలుస్తోంది. రెండ విడతను జూన్ 30 నాటికి తిరిగి చెల్లింపు చేయనున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని జీ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైజెస్, ఇండస్ ఇండ్ బ్యాంకు అధికారికంగా వెల్లడించాయి. దీంతో కొంతకాలంగా కొనసాగుతున్న సమస్యను పరిష్కరించుకునేందుకు ఇద్దరూ ముందుకొచ్చాయి. దీంతో ఇండస్ ఇండ్ ఇప్పుడు సోనీతో జీ విలీన పథకంపై తన అభ్యంతరాలను ఉపసంహరించుకుంటుంది. దీంతో ఇన్వెస్టర్లు సంతోషంగా ఉన్నారు. ఇకపై జీ స్టాక్ మార్కె ట్లో దూకుడుగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు భావి స్తున్నారు. ఎస్సెల్ గ్రూప్‌కు చెందిన సిటి నెట్‌వర్క్స్‌కు ఇండస్ ఇండ్ బ్యాంకు ఇచ్చిన రూ.150 కోట్ల రుణానికి జీ సంస్థ గ్యారెంటర్ గా ఉంది. అయితే డెట్ సర్వీస్ రిజర్వ్ అకౌంట్ గ్యారంటీ అగ్రిమెంట్‌ను గౌరవించడంలో విఫల మైంది. సిటి నెట్‌వర్క్స్ తీసుకున్న టర్మ్ లోన్ చెల్లింపులు చేయకపోవడంతో ఆ బాధ్యత జీ సంస్థపై పడింది.

## అదానీ కంపెనీలకు ఫిట్చ్ రేటింగ్స్ వార్నింగ్..

**ముంబై, మార్చి 29:** ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిట్చ్ తాజాగా అదానీ గ్రూప్ కు చెందిన రెండు కంపెనీలపై ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ పోర్ట్స్ కంపెనీలు అంటువ్యాధి ప్రమాదాలకు అత్యధికంగా గురవుతాయని హెచ్చరించింది. అయితే వాటిని సరిగ్గా పరిష్కరించకపోతే ఆర్థిక సౌలభ్యం ప్రభావితం కావచ్చని నివేదికలో హెచ్చరించింది. ఫిచ్ దిగువ గవర్నెన్స్ అంచనా ప్రకారం కంపెనీల రేటింగ్‌లను 'బిబిబి' వద్ద పరిమితం చేస్తున్నట్లు నివేదికలో వెల్లడించింది. గవర్నెన్స్ బలహీనత స్పాన్సర్ స్థాయిలో ఉందని రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. ఇది గ్రూప్ స్థిరమైన నగదు ఉత్పాదకత అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ పోర్ట్స్ కంపెనీలను ఆర్థిక అంటువ్యాధి ప్రమాదాలకు గురిచేస్తుందని పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.